
కలువరేకుల్లాంటి తీరైన కళ్ళ కోసం
కొత్త
శింగార్
డీలక్స్-కాటుక
శింగార్ కళ్ళ సౌందర్యసాధనాన్ని ఎక్కువ అనుకూలమైన, పొదుపైన, మినిప్యాక్‌లో ప్యాక్ చేస్తున్నది. మిలమిలలాడే పెద్ద కళ్ళ కోసం చిన్న సులువైన మార్గం.
మిని
రెగ్యులర్
DELUXE KAJAL
శింగార్
డీలక్స్-కాజల్ (కాటుక) అత్యుత్తమ పదార్థాలతో తయారైంది.
అంతేకాక దీని ప్యాకింగ్ కూడా ఆరోగ్యకరమైన పద్ధతులతో చేయబడుతుంది.

ముఖ చిత్రం

మా అభిమాన అందాల నటి జయసుధ ముఖ చిత్రముతో వెలువడిన 13—11—81 నాటి సంచిక మమ్ముల్ని ఆనందపరిచింది. జీవితవనంలో కొత్తగాలి సీరియల్ రమణీయంగా ఉన్నది. ఇక్కడ తెలుగు సినిమాలు లేనందున ఆంధ్ర సచిత్ర వార పత్రిక మమ్ములను తృప్తిపరుస్తున్నది.

వై. పాపారాయుడు, ఎస్. కలీల్ భాషా [కువైట్]

* * *

13—11—81న ప్రముఖ నటి జయసుధ ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముగ్ధ మనోహరముగా ఉన్నది.

బి. శ్రీనివాస్ నాయక్ [హైదరాబాద్]

* *


13—11—81వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ముఖ చిత్రం చూస్తుంటే జయసుధ అపర సత్యభామవలెనున్నది.

వ్యాయపతి రామదాసు [ఖుర్దారోడ్]

సీ రి య ల్

13—11—81వ తేదీ జయసుధ ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. "కోరిక తీరేవేళ" సీరియల్ చాలా బావుంద.

మేకా తారక రాజశేఖర్ [నరసాపురం]



13—11—81 ముఖ చిత్రం మా అభిమాన నటి శ్రీమతి జయసుధ ఒక కొత్త వెలుగును తెచ్చింది. "కోరిక తీరేవేళ" సీరియల్ ప్రారంభంలోనే చాలా ఇంటరెస్ట్‌గా ఉన్నది.

మంతిని రామారావు [రాయగడ]

* * *

13—11—81 నాటి సంచికలో "జీవిత వనంలో కొత్తగాలి" సీరియల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నది.

కుమారి పి. నవనీత (కర్నూల్).

* * *

13—11—81నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రికలో కథలన్నీ బాగున్నాయి. సీరియల్స్ రెండును చాలా ఇంట్రెస్టింగ్‌గా పరుగెడుతూ, పాఠకుల్ని తర్వాత సంచికకొరకు ఎదురు చూచేలా చేస్తున్నాయి.

మొహమ్మద్ లతీఫుద్దీన్ (రాజమండ్రి)

13—11—81 నాటి జయసుధ ముఖ చిత్రముతో వెలువడిన (వార) పత్రిక వెరైటీగా ఉంది. "జీవిత వనంలో కొత్తగాలి" చాలా బాగుంది.

పి. విజయ, ఆంజనేయస్వామి (కంచికచర్ల)

* * *

13—11—81 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖ చిత్రం మాకెంతో నచ్చింది. "జీవిత వనంలో కొత్తగాలి" "కోరిక తీరే వేళ" సీరియల్స్ రెండూ ఇంటరెస్టింగ్‌గా సాగుచున్నవి.

ఎస్. రాణి, విజయ (పట్నం)

వి జ్ఞ ప్తి

ఆంధ్ర సంస్కృతి వికాసానికి జీవితమంతా శ్రమించిన సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు మల్లంపల్లి సోమశేఖరశర్మగారి జీవిత విశేషాలను, బహుముఖ ప్రజ్ఞాపాటవాలను తెలిపే సమగ్ర జీవిత చరిత్ర రచించాలని సంకల్పించాను. వారి హితులు, సన్నిహితులు వారి దగ్గరున్న లేఖలను, ఫోటోలను ముద్రితాముద్రిత రచనలను, జ్ఞాపకాలను నాకు పంపించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు చేరిన పత్రాలకు ప్రతులు తీసుకొని తిరిగి భద్రంగా అందజేయగలనని మనవి.

కె. రామమోహనరాయ్, కల్యాణి రోడ్, చంద్రమౌళినగర్, గుంటూరు— 522007.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938 - 1972]

శుక్రవారం : 11-12-'81

దుర్మతినామ సం. మార్గశిర శు. పూర్ణిమ

సంపుటము 75 : సంచిక 14

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 67-60

ఆరు మాసాల చందా రు. 33-80

విడిప్రతి వెల రు. 1-25 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

ముఖచిత్రం :

పాటి సీమ

(ఫోటో : ఎస్. ఆర్. డి. మూర్తి)

లోకంపోకడ * డాకిమెన్



సైన్స్ డైరీ

వినాయకుని లీల !

సెప్టెంబరు 13 వ తేదీన ఉదయం పూనాకు చెందిన సింగిడ్ అనే ఆయన కూతురు నిద్రలేచి చూసేసరికి పక్కమీద కుంకుమ పడి వున్నదట. ఆమె తలిదండ్రులిదేమని చూసేసరికి గోడనున్న వినాయకుని క్యాలెండరులో వినాయకుని వేలినుంచి రాలుతోందట. తుడిచితుడిచి చూస్తే ఇంకా ఇంకా రాలిందట. అంతేగాక వినాయకుని కుడి చేతినుంచి నూని కారనారంభించిందట ఈవిడ్డూరం చూడ్డానికి ఆవూరు అన్నిజాతుల, మతాల వారు, పొరుగూళ్లవారూ వచ్చి.... ఆయనిల్లు చిన్న తీర్థంగా మారిపోయిందట.

మానభంగాల హోమం !

దక్షిణ ఆఫ్రికాలో మహిళలలో ముందంజ వేసేజాతి మహిళలు కొంతమందో సంఘంగా చేరి [illegible] స్త్రీలమీద జరిగే అత్యాచారాలను, అలాంటి అత్యాచారాలలో ముఖ్యమైన మానభంగాల వివరాలను సేకరించి, నిశ్చేష్టులై "మానభంగం" దక్షిణ ఆఫ్రికాలో వో [illegible] జరిగిపోతూ జరుగుతోందనీ, రోజుకు కనీసం వో నాలుగొందమంది స్త్రీలయినా మానభంగం చేయబడుతున్నారనీ ప్రకటించారట.


మెదడులో స్క్రూడ్రైవర్ !

త్రివేండ్రంకు చెందిన వో 64 ఏళ్ల క్రిస్టియన్ ప్రీస్ట్‌కు వున్నట్టుండి మాటపడిపోయిందట. దాంతో అయన ఆసుపత్రిలో చేరితే శ్రీ చిత్ర తిరునాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌కు చెందిన డాక్టర్లు ఆయన మెదడుకు యక్స్‌రే తీసి నిశ్చేష్టులయ్యారట. మెదడులో అయిదంగుళాల పొడవున్న వో వస్తువు కనిపించిందట. దాంతో వారు మెదడులోని ఆ వస్తువును శస్త్ర చికిత్స ద్వారా తీసి, దాన్ని చూసి మరోసారి నిశ్చేష్టులయ్యారట. ఇంతకీ అది వో శస్త్ర చికిత్స పనిముట్టట. స్క్రూడ్రైవరువంటి పరికరమట. ఆవస్తువు తన మెదడులోకి ఎలా ప్రవేశించిందో తనకు తెలియదని ఆయన డాక్టర్లకు చెప్పారట. అయితే తాను కొన్నేళ్ళ క్రితం వో మోటారు సైకిల్ ప్రమాదంలో దెబ్బతిని చికిత్స చేయించుకున్నట్టు చెప్పారట.

పిల్లలకి హానికరమైన డబ్బాల్లో ఆహారం !

డబ్బాలో వచ్చే ఆహార పదార్థాలలో సీసము కలుస్తోందనీ, ఇది అనివార్యమనీ, ఆ పదార్థాలు తినడం ఆరోగ్యానికి హానికరమనీ విజ్ఞానులు అభిప్రాయపడుతున్నారట. డబ్బాలలో ఉన్న తినుబండారాలలోనూ, ఆహార పదార్థాలలోనూ జరిగే రసాయన చర్యకు డబ్బా తోడ్పడుతుందనీ ఆ రసాయన చర్యలో డబ్బాలోని పదార్థానికి, సీసం చేరుతుందనీ, కనుక యీ డబ్బా పదార్థాలు పిల్లల ఆరోగ్యానికి చాలా హానికరాలనీ చెప్తూ, పెద్దవారికి రోగనిరోధక శక్తి అధికంగా ఉండటంవల్ల యీ సీసం (లెడ్) వారినంతబాధించదని అన్నారట.

నవంబరు 20 న రష్యాలోని అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగింపబడిన భారత రెండవ భూపరిశీలక ఉపగ్రహం 'భాస్కర – 2'. 95 నిమిషాలకోసారి భూప్రదక్షిణ చేసే ఈ ఉపగ్రహం భారత్‌లోని అడవులు, నదులు, సరస్సులు, నేల, వాతావరణం గురించిన సమాచారాన్ని సేకరించడానికి వివరాలని అందజేస్తుంది.



హత్యకి దారితీసిన ఆవేశం !

కొల్హాపూరుకు చెందిన బుధర్‌ఘడ్ అనే వూరిలో బాబూరావ్ భవు కాప్సేతే అనే వో సిపాయి ఒక అస్సామీ పిల్ల పీకపిసికి చంపేశాడట. ఆ పిల్ల తన భార్య అనీ, ఆమెకూ తనకూ ఇటీవల చాలా మనస్తాపాలు కలుగుతూ వచ్చాయనీ, ఆవేశంతో తానంతపని చేశాననీ ఆతడు తన యూనిట్ కమాండరు ముందు ఒప్పుకున్నారట.

పుష్కరంగా నిలవనీడలేని స్కూలు !

మధ్యప్రదేశ్‌కు చెందిన చింద్వారా జిల్లాలోని చబద గ్రామవాసులు స్కూలు కావాలోచ్ అనీ, ఆ స్కూలుకు వో స్థలం, ఆ స్థలంలో కట్టడం కావాలోయ్ అనీ గత పన్నెండేళ్లుగా గోలపెడుతూనే వున్నారట. స్కూలు భవనం (?) లేనందువల్ల ఉపాధ్యాయులు గత పన్నెండేళ్లుగా స్కూలును వంతులవారీగా తమ తమ ఇళ్లలోనే నడుపుతూ యధాశక్తి విద్యాదానం చేస్తున్నారట. ఇంతకి ఆ ఉపాధ్యాయులకు జీతపురాళ్లు వున్నట్టా, లేనట్టా?

ఎడమచేతివాటం పిల్లలు !

మధ్య వయస్సు స్త్రీలకు పుట్టిన పిల్లలు ఎడమచేతి వాటంకలవారై ఉంటారనీ శిరస్సుగాక, కాళ్ళు ముందు వస్తూ పుట్టిన మగపిల్లవాడు ఎడమచేతివాటం కలవాడై ఉంటాడని బ్రిటిష్ విజ్ఞానులు అభిప్రాయ పడ్డారట. మాంచస్టరు విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ కాన్స్టస్ జాఫరీ తన పటాలంతో సుమారు వెయ్యిమంది పసిపిల్లలను, వారి పుట్టుకల వివరాలనూ పరిశీలించి, విషయం తేల్చాడట.

ఐస్‌క్రీం కథ!

ఐస్‌క్రీమును 13 వ శతాబ్దంలో మొట్టమొదటిసారిగా చైనా దేశం కనిపెట్టిందట. ఈ ఐస్‌క్రీము రాజప్రాసాదంలో తప్ప వేరే ఎక్కడా చేయరాదని అలనాడు రాజశాసనం వుండేదట. దీన్ని చేసే విధానాన్ని, అధికారాన్ని మార్కోపోలోకు ఇవ్వడం జరిగిందనీ, అది తత్ఫలితంగా యూరప్‌కు వచ్చిందనీ, కుబ్లైఖాను యీ అధికారం మార్కోపోలోకిచ్చాడనీ వో పత్రిక ప్రకటించిందట. మొట్టమొదటసారిగా 1777 లో వో న్యూయార్క్ పత్రిక యీ ఐస్‌క్రీమ్ చేయు విధానాన్ని ప్రకటించిందట. అంతకు ముందిది పరమ రహస్యమట !

కేక్ ప్రమాదం !

సౌదీ అరేబియాకు చెందిన వో షేకుగారి వివాహ మహోత్సవానికి నైలునది ఒడ్డును ఎన్నుకుని, ఆ పెళ్ళికి బృహత్ పెళ్ళి కేకు తయారు చేశారట. ఆ కేకు చేయడానికి అయిదువేల కోడిగుడ్లు, 150 కిలోల పిండి, 150 కిలోల వెన్న 130 కిలోల పంచదార, 40 కిలోల కోకో ఖర్చయిందట. ఈ కేకు నాలుగు మీటర్ల ఎత్తున తయారయిందట. దీనికి పైపై మెరుగులు దిద్దుతున్న కేక్ కారుడు కాలుజారి నిచ్చెనమీంచిపడి, ఆసుపత్రి పాలయ్యాడట.

(గత సంచిక తరువాయి)

"లేదు. నాకు సంస్కృతం రాదుగా" అన్నాడు అర్జునరావ్.

"అక్కరలేదు. ఎవడైనా నాలాటివాడి సదుగు చెబుతాడు. ఆ మంత్రాలన్నింటిలోనూ వుండేది ఒక్కటే. నువ్వంతటివాడివి. సింహం వంటి పదునైన నడుముగలవాడివి, ఫలానా రాక్షస పిల్లని చితగ్గొట్టినవాడివి, ఫలానా హీరోయిన్‌ని రక్షించినవాడివి, సత్యం కోసం నిలబడ్డవాడివి, ఒకే పెళ్ళాం కలవాడివి నీలమేఘంలాంటి శరీరం కలవాడివి, నల్లటి జుట్టు కలవాడివి... ఇలాగే వుంటుంది. అనుమానంగా వుంటే మీ యింటికి పోగానే మీ బామ్మ పూజా మందిరంలో వున్న పుస్తకాలు చూడు. నీ ముక్కు యిలా వుంటుంది కాబట్టి మాచిపత్రం సమర్పయామి. నువ్విలాటివాడివి కాబట్టి చామంతులు సమర్పయామి. నువ్వు దశరథుడికి పుట్టావు గాబట్టి [మరి పరమాన్నం?] హారతి కర్పూరం సమర్పయామి!"

అర్జునరావ్ భయం భయంగా అన్నాడు— "బావా! శుభమా అంటూ నేను ఉద్యోగంలో చేరబోతుంటే నువ్వు దైవ దూషణ చేసి నన్నూ, నా భవిష్యత్తునూ..."

కృష్ణ పెద్దగా నవ్వాడు "అర్జునా! నా వుద్దేశ్యం దైవ దూషణ కాదు. ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. అంతే! మన పవిత్రమైన మంత్రాలలో వున్న అర్థం విడమరచి చెబుతున్నాను పొగడ్తలు ఎంత పనినయినా ఎంత దేవాధి దేవుడి చేతనయినా, ఎంత సులభంగా చేయించగలవో, నీకు సోదాహరణంగా చూపిద్దామని ఇలా మాట్లాడవలసి వచ్చింది. సరే నువ్వు ఆ టాపిక్ ఎత్తితే భయపడుతున్నావ్ కనుక: ఈ రోజుల్లో భజన ఎలా వుందో చెప్పుకుందాం విను. నేను టెక్నికల్ అసిస్టెంట్‌గా చేసిన కొత్తల్లో ఒక ఆఫీసరుగారు వుండేవారు. ఆయన పేరు వెంకటరమణ. ఎవరో ఎప్పుడో అన్నారుట్ట, మీరు చాలా హాస్యంగా మాట్లాడతారని. అప్పటినించీ ఆయన తను మామూలు వెంకటరమణ కాదనీ, ముళ్ళపూడి వెంకటరమణ ననీ అనుకునేవాడు. అనుకుని వూరుకుంటే బాగుండేది కానీ, కుళ్ళు జోకులు దాదాపు రెండేసి నిముషాల కొకటి వేసేవాడు. మొదట్లో మొహమాటానికి నవ్వినా, మొహమాటానికి పోతే ఏదో అయిందనే సామెత గుర్తుకు తెచ్చుకుని, అందరూ గంభీరంగా ముఖం పెట్టుకునేవారు. దాంతో ఆయన చిన్నబుచ్చుకునేవాడు. అలాంటి పరిస్థితుల్లో ఆయన క్రింద పనిలో చేరాను నేను. చేరిన రెండేళ్ళలో, నాకు మెరిట్. ప్రమోషన్ వచ్చింది. ఎందుకో తెలుసా?"

"తెలుసు. ఆయన కుళ్ళు జోకులకి నువ్వు నవ్వేవాడివి. అబ్బ ఏం జోకేశారు అనేవాడివి"

"మామూలుగా కాదు అర్జునా పడీ పడీ నవ్వేవాడిని. ముళ్ళపూడి వెంకటరమణని మీ దగ్గిర జోకులు నేర్చుకోడానికి రమ్మనమని వ్రాయనా సార్? అని అడిగేవాడిని. దాంతో ఆయన 'సోల' అయేవాడు. ఆయన జోకులకు నవ్వీనవ్వీ ఇంటికి వచ్చేసరికి దవడలు నొప్పి పుట్టేవి. మీ అమ్మే వీలున్నప్పుడల్లా అమృతాంజనం వ్రాసేది. అయినా, అచంచల దీక్షతో నేనసుకున్న మెరిట్ ప్రమోషన్ అందరికన్నా ముందుగా సాధించేను! అలా మొదలయిన నా వైకుంఠపాళీ యాత్రలో, నిచ్చెనలు గబగబా ఎక్కాను. నా స్వంత అభిప్రాయాలు, వ్యక్తిత్వం ముఖ్యంగా నా బేక్‌బోన్ అంటే వెన్నెముకని ఏం చేశానో తెలుసా? నీ వెనకాల



వుంది చూడు. గో(దెజ్ కంపెనీవారి ఆరడు గుల అల్మైరా. దాన్లోపల భ(దం గా పెట్టి తాళంవేశాను. తాళంచెవి పెన్షన్ ఆఫీసులో ఇచ్చాను; ఆ అల్మైరా ఇప్పుడప్పుడే తెరవ దలచుకోలేదు — ఈ (పభుత్వోద్యోగంనించి రిటైరయాక, అప్పుడే మళ్లీ వాటి అవసరం వచ్చేది. అలా చేయబట్టే, నా భజనయా(త నిరాఘాటంగా సాగింది. మా బాస్ లకు సినిమాలకు టిక్కెట్టుకొని లోపలకూర్చో బెట్టి, ఇంటర్వెల్‌లో గోల్డ్‌స్పాట్‌లు కూడా కొట్టించాను. ఆయన దోసకాయ పచ్చడి బాగుండదు అంటే బాగుండదు అనటం — బాగుంటుంది అంటే బాగుంటుంది అనటం —మారిలెన్ మన్రో (కికెట్ బాగా ఆడతాడు కదూ అంటే, ఎస్సార్ ఆరుసార్లు సెంచరీలు కూడా కొట్టాడు అనటం — (బూస్‌లీపాటలు బాగా పాడుతుందికదూ అంటే, అవున్సార్ బాగా పాడుతుంది అనటం— ఆయన ఏమన్నా సరే, ఎస్సార్, ఎస్సార్, ఎస్సార్ ఎస్సార్, ఎస్సార్, ఎస్సార్, ఎస్సార్, ఎస్సార్—దట్సాల్ —నీ యా(త విజయయా(త. ఢోకా లేదు. ఎక్కడా ఆగేపనిలేదు. భూగోళంచుట్టూ శాటిలైటు తిరిగినట్టూ, బాస్ చుట్టూ తిరగడమే. చివరి ఆర్బిట్‌నించి, లోపలి ఆర్బిట్‌కి, యింకాలోపలి ఆర్బిట్‌కి అలా పోతూనే వుంటావు. నీ భజనకు మెచ్చి, నీ మీద 'ఆకర్షణ' పెరిగి, తన న్యూక్లియస్ లోకి తక్కున లాగేసుకుంటాడు బాస్. తర్వాత నీ జీవితం, జీతం, వెండితెరమీద (అంటే సిల్వర్ స్క్రీన్‌మీద) చూసుకోవలసిందే! అన్నట్టు నీకు కుక్కకీ, పిల్లికీ తేడా తెలుసా?'' సడన్‌గా అడిగాడు కృష్ణ.

''ఇదేమిటి బావా! మధ్యలో ఈ జంతువుల పిట్టకథలెందుకు''విసుక్కున్నాడుఅర్జునరావ్.

''అవసరంవుందిరా అర్జునా! అందుకే అడిగాను. కుక్కకీ, పిల్లికీ ఒక ముఖ్యమైన తేడా వుంది. నువ్వు ఒక కుక్కను పెంచుకుంటున్నావనుకో — అది నీ చుట్టూరా తిరుగుతుంది. నువ్వు ఒకరోజున, దానికి తెలీకుండా ఇల్లుమారి యింకోచోటుకి వెళ్ళావనుకో— అది వాసన పసిగట్టి ఎలాగోలా నీ యింటికి చేరుతుంది. కానీ పిల్లి ఏంచేస్తుందో తెలుసా? నువ్వు ఆ ఇల్లు మారి వెళ్ళావనుకో, అది నీతో రాదు. అది ఆ ఇంట్లోనే వుంటుంది. ఆ ఇంట్లోకి వచ్చిన కొత్త వాళ్ళకి అది దగ్గరవుతుంది. దాన్ని తీసుకెళ్ళి అవతలసందులో వదిలిపెట్టినా, అది మళ్లీ ఆ ఇంటికే వస్తుంది. అంటే ఏమిటన్న మాట—కుక్క ఎప్పుడూ తన మాష్టర్‌నే అంటిపెట్టుకుని వుంటుంది. అతను ఎక్కడికి వెడితే అక్కడకు వెడుతుంది. కానీ

అతీతం

లక్ష పేజీలు రాసిన
రచయిత అయినా
ఒక అక్షరాన్ని
వర్ణించి,
విలువకట్టేటప్పుడు
ఓడిపోతాడు.
ఔనని ఒప్పుకుంటాడు —
— సంతోషంగా!
ఆ అక్షరమే
''స్త్రీ''

జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

పిలి, ఒక ప్రదేశాన్ని నమ్ముకుంటుంది. అక్కడికి ఎవరువస్తే వాళ్ళకు దగ్గరవుతుంది. ఈ రెండు జంతువులూ, మనకి రెండు రకాల నీతులు భోధిస్తున్నాయి!"

"నా కంతా అర్థం అయిందిలే బావా — కానీ మరీ అలా మనుషుల్ని, కుక్కల్తో పోల్చకు..."

"ఒరే అర్జునా — చెంపలేసుకో ముందు. అలా అనకూడదు. కుక్క చాల విశ్వాసం గల జంతువు. సమయం వచ్చింది కాబట్టి ఇవన్నీ చెబుతున్నాను. ఇంకో విషయం— మా ఆఫీసులో నాదస్వామి అనే ఒక అరవ్వాడు వుండేవాడు. పరభజన అతని జీవిత పరమార్థం. మామూలుగా పెళ్ళాం పిల్లల్తో మాట్లాడే దగ్గరనుంచి, అతనిలో పరభజన కనిపిస్తుంటుంది. అంటే పరభజనని అతను వే అఫ్ లైఫ్‌గా తీసుకున్నాడన్నమాట. ఉదాహరణ కూడా చెబుతాను. నా రూమ్‌లోకి వస్తాడు. గుడ్‌మార్నింగ్‌సార్ — బాగున్నారా అని ప్రారంభిస్తాడు. అమ్మగారు కులాసాగా వున్నారా, మీరు ఆ యింట్లోనే వుంటున్నారా, ఇంటాయన ఆరోగ్యం బాగుందా, మీ తమ్ముడుగారు అదేస్కూలుకి వెడుతున్నారా — ఇలా బాగోగులుఅన్నీ అడిగి, అప్పుడు అడుగుతాడు—ఒక గుండుసూది యివ్వండి సార్ అనో, ఒక జెమ్ క్లిప్ కావాలి అనో. చిన్న పామునయినా పెద్ద కర్రతో కొట్టాలి అనే సిద్ధాంతం ఆయనది. దాన్నే నమ్ముకుని, పరభజనతో, పైకి వస్తున్నాడు. స్వామి పరభజనకి నిర్వచనం... కాదు ట్రెడ్‌మార్క్ ఏమిటో చెప్పనా"

"చెప్పు!"

"అక్కడ 'భజన చేయండీ భక్తులార' అనేపాట రికార్డు వుంది — అందుకో!" అన్నాడు కృష్ణ.

"దానిమీద బొమ్మ చూడు — ఆ కుక్క ఎలా బుద్ధిగా కూర్చుందో — హిస్‌మాస్టర్స్ వాయిస్ అని దానర్థం — అదే పరభజనకి పరమార్థం" అపాడు కృష్ణ.

సాలోచనగా తల వూపాడు అర్జునరావ్.

"వంటింట్లోకివెళ్ళి, మా అమ్మ రెండు కప్పుల కాఫీ యిస్తుంది తీసుకురా!" అన్నాడు సిగిరెట్ పెట్టె దిండు క్రింద దాచిపెడుతూ కృష్ణ.

అర్జున్ రెండు చేతుల్తో కాఫీ తీసుకు వస్తుండగా, నాలుగువారాల క్రితంనాటి

గీతోపదేశం

వారపత్రికలో వారఫలాలు చదువుతున్న సుబ్బారావ్ మామయ్య అడిగాడు "ఏమిట్రా గదిలో చర్చలు చేస్తున్నారు" అని.

"ఏంలేదు. వచ్చేవారం శని ఏ గదిలో వుంటాడో చెబుతున్నాడు బావ."

"సరే వీడు అది కూడా మొదలు పెట్టాడూ!" సణుగుతున్నాడు ఆయన.

కాఫీ బల్లమీద పెట్టి, తలుపు దగ్గరగా వేసి, దిండుక్రింద నించీ సిగరెట్టు పెట్టె తీసి కృష్ణముందు పడేశాడు అర్జున్.

"థేంక్యూ! ఇందాకటినించీ పరభజన గురించి కదూ నీకు చెప్పాను. దీనితర్వాత మనం తెలుసుకోవలసినది స్వంత భజన గురించి" కాఫీ త్రాగుతూ అన్నాడు కృష్ణ.

"స్వంత భజన అంటే మనమే..."

"ఆఁ అదేనోయ్ చవలాయ్! స్వంతడబ్బా కొట్టుకోవటం అన్నమాట. టాటాలు, బిర్లాలూ మంచి సబ్బులూ, పౌడర్లూ తయారు చేస్తున్నారు. అలా అని చేతులు ముడుచుకుని కూర్చుంటున్నారా? పేపర్లల్లో, రేడియోలలో, సినిమాలలో పబ్లిసిటీ దంచేయటంలేదూ. ఎందుకంటావ్? అడ్వర్టయిజ్‌మెంట్ అవసరం కనుక. వాళ్ళసంగతి, వాళ్ళే చెప్పకోకపోతే, అందరికీ ఎలా తెలుస్తుంది? అందుకని బాకా వాయించేస్తారు. ఎంత బాగా బాకా వాయించేస్తారంటే, వాళ్ళ కుక్క సబ్బులుచేసి అమ్మినాసరే, ఫలానా సినిమాతార ఆ సబ్బు వాడతానని చెబుతుంది. కనుక, ప్రజలు వెర్రివాళ్ళలాగా అదే కొంటారు. అంటే ఏమిటి? ఎంతడబ్బా కొట్టుకుంటే అంత అభివృద్ధి అన్నమాట. దీన్నే నేను స్వంత భజన అన్నది. పరభజన ఎన్ని ఫలితాలను ఇస్తుందో, ఇది కూడా అలాగే గ్యారంటీగా ఫలితాలను యిస్తుంది. అదిసరే కానీ మీ నాన్న నీకు పెళ్ళి చేస్తానంటున్నాడా?" సిగరెట్టు వెలిగిస్తూ అడిగాడు కృష్ణ.


సిగ్గుపడ్డాడు అర్జున్ "ఇప్పుడెందుకు బావా అలాటివన్నీ. ముందు ఉద్యోగంలో కొంచెం పైకి రానీ..."

"అదేమిటి బావా? అలా సిగ్గుపడిపోతున్నావ్. ప్రమోషన్లు రాకుండా ఎలా వుంటాయి... అసలు నేనీ విషయం ఎందుకు చెబుతున్నానంటే... రేపు... రేపంటే రేపే కాదనుకో... ఎల్లుండి నీకు పెళ్ళవుతుంది. నువ్వూ మీ ఆవిడా రూమ్మని హానిమూన్ కొట్టేస్తారు. హానిమూన్ నించి వచ్చేటప్పుడు మీతోపాటు ఒక బేబిని కూడా తెచ్చేస్తారు."

"బేబినా... ఎవరి బేబిని..." కంగారుగా అడిగాడు అర్జున్.

పెద్దగా నవ్వాడు కృష్ణ. "అంత గాభరా పడతావేమోయ్ అర్జునా! మీ బేబినే...హానీమూన్ వెళ్ళినప్పుడు మరి వూరికే కూర్చోవు కదా... అలాటప్పుడు..."

మళ్ళీ సిగ్గుపడి "ఛీ! పో" అన్నాడు అర్జునరావ్.



గీతోపదేశం

"ఓరినీ... నీ సిగ్గు బంగారం గానూ... మీ బేబి ఉయ్యాల్లో పడుకునుంటుంది దానికి ఆకలివేస్తుంది. పాలు కావాలి మరి. అప్పుడు మీకు ఆ బేబీ అవసరం ఎలా తెలుస్తుంది?" అడిగాడు కృష్ణ.

"అసలు ఎలా తెలుస్తుంది!" ఆలోచిస్తూ అన్నాడు అర్జునరావ్.

"వట్టి సన్యాసివిరా బావా నువ్వు. బొత్తిగా అనుభవం లేదు" నవ్వుతూనే విసుక్కున్నాడు కృష్ణ.

"పెళ్లి కానివాడిని. నాకలాటి అనుభవం ఎలా వుంటుందిరా బావా" అమాయకంగా అన్నాడు అర్జున్.

పెద్దగా నవ్వి అన్నాడు కృష్ణ "చుట్టూ సరిగ్గా పరిశీలిస్తే అదే వస్తుంది అనుభవం. ఆకలివేసిన ఆ పాప ఏం చేస్తుందో తెలుసా? ఏడుస్తుంది ఏ భాషా రాకపోయినా 'కేర్' మని ఏడుస్తుంది అంటే అర్థం ఏమిటో తెలుసా? నన్ను కేర్ చేయండి అని- నన్ను కనిపెట్టి వుండండి నన్ను గుర్తించండి అని. నాకు పాలు కావాలి అని – నాకు ప్రమోషన్ కావాలి అని - నాకు పదవులు కావాలి అని – 'క్రైయింగ్ బేబీ ఓన్లీ గెట్స్ మిల్క్' అని ఇంగ్లీష్‌లో ఒక సామెత కూడా వుంది – దాన్ని తెలుగులో తర్జుమా చేస్తే నీ ఏడుపేదో నువ్వే ఏడవాలి అని అర్థం. ఏడిస్తేగాని పిల్ల తల్లికే తెలీదు, ఆ పిల్లకేదో కావాలని– ఇక ఆఫీసర్ గాడికేం తెలుస్తుంది మనకేం కావాలో అందుకని మనం మన ఏడుపేదో గట్టిగా ఏడుస్తేనే కాని మనని ఎవరూ గుర్తించరు. పిల్లల విషయంలో ఏడుపు అంటాం, పెద్దల విషయంలో 'స్వంతభజన' అంటాం. స్వంతభజన అన్నదాన్ని సమయానికి చేయకపోతే మిగిలేది ఆ ఏడుపే" ఇంకో సిగరెట్ వెలిగించాడు కృష్ణ.

అర్జున్ ముఖంమీద గుప్పుమని పొగవదిలి చెప్పటం సాగించాడు కృష్ణ. "ఈ స్వంత భజనకూడా రెండు రకాలు. ఒక్కొక్కప్పుడు మన గురించి మనమే వాయించేసుకుంటాం. అప్పుడప్పుడూ సందర్భాన్నిబట్టి ఇంకెవరితో నయినా స్వంతభజన చేయించుకుంటాం. నేను ఈ రెండు టెక్నిక్స్ బాగానే వాడాను. ఇంకొకళ్ల చేత స్వంతభజన ఎలా చేయించుకోవటమా? అని కన్ఫ్యూజ్ అవకు – ఒక

గీతోపదేశం

ఉదాహరణ యిస్తాను. ఎన్నికలలో నాయకుడు ఏంచేస్తాడు? తన గురించి చెప్పదలచుకున్న దంతా ఊకదంపుడుగా డబ్బా వాయించేస్తాడు. అదట మొదటిరకం స్వంతభజన. తర్వాత ప్రఖ్యాత సినిమా తారలూ, ఆ వూళ్ళోని కిరాణా నాయకులు, తతిమ్మా కిరాయి పెద్దలూ వచ్చి ఆ నాయకుడి గుణగణాలను ఏకధాటిగా చెబుతారు. అంటె నాయకుడు అలా వాళ్ళకి ఏదో - తాయిలం - ఆశ చూపి వాళ్ళద్వారా స్వంతభజన చేయించుకుంటాడు. దాంతో వెర్రి ప్రజలు డంగయిపోతారు. సో-ఈ రెండు టెక్నిక్స్ సమయోచితంగా వాడటం నేర్చుకుంటే ఊహించలేనంత తొందరగా ఎదుగుతావు! నేను చెప్పినవన్నీ అర్థం అవుతున్నాయా!'' అడిగాడు కృష్ణ.

''అర్థం కాకపోవటమేమిటి బావా - నేనేమన్నా వాజమ్మననుకున్నావా - నాకు తెలివితేటలు వున్నాయి - చదువుకున్నాను. ఏం చెప్పినా యిట్టే పట్టేయగలను...''

''అర్జునా - నీ స్వంతభజన ఆపు - నే చెప్పింది నీ కర్థం అయిందని నా కర్థం అయింది. వంటింట్లోనించి పకోడీల వాసన వస్తున్నది - ఒక ప్లేటునిండా తేకూడదూ - తింటూ మాట్లాడుకుందాం!''

అర్జునరావ్ లేచివెళ్లాడు.

పెద్ద ప్లేటునిండా పకోడీలతో వస్తున్న అర్జునరావ్ని చూసి అన్నాడు సుబ్బారావ్ మామయ్య - ''ఏమిటా - ఎండ విరగకాస్తుంటే చినుకులుపడుతున్నాయి అంటాడు రేడియోలో వాతావరణం చెప్పేవాడు!''

''అవును మామయ్యా - ఇందాక కూడా రేడియోలో చెప్పాడు - పగలు వెలుతురుగానూ, రాత్రి చీకటిగానూ వుంటుందని...''

ఆయన సణుగుడు వినపడకుండా తలుపు వేసి, పకోడీల ప్లేటు మంచంమీద పెట్టాడు అర్జునరావ్.

''సెభాష్ - అర్జునా - నువ్వు కూడా కానీయి ...'' పకోడీలు నములుతూ ఏదో ఆలోచించాడు కృష్ణ.

తల ఎత్తి అన్నాడు ''నీకు ఈ భజన కథలలో రెండురకాల భజనలగురించి చెప్పాను. మూడోదీ, చాల ముఖ్యమైనదీ యింకోటి వుంది - అది చాల జాగ్రత్తగా చేయవలసిన

కన్నీరు

స్వచ్ఛతకు సంకేతం
స్పందనకు సంకేతం
కరుణకు సంకేతం
ఆర్ద్రతకు సంకేతం
అనురాగానికి సంకేతం
మంచికి సంకేతం
మానవతకు సంకేతం

— తిరునగరి

భజన - ఏ మాత్రం అజాగ్రత్తగా వున్నా బెడిసికొడుతుంది - దాని పేరు పరస్పర భజన!''


పకోడీని నోట్లో వేసుకోబోతున్న అర్జునరావ్ నోరు తెరచి, అలాగే ఆగిపోయాడు.

''ఆ పకోడీని నోట్లో వేసేసుకో - అలా నోరు తెరిస్తే నాకు బాగుండదు - మా ఆఫీసులో ఇద్దరు వుండేవారు మూర్తిగారూ, రావుగారూ అని; ఇద్దరూ ఇంజనీర్లే. ఆయన గురించి ఈయనా ఈయన గురంచి ఆయనా డబ్బా వాయించేస్తువుంటారు. ఇద్దరూ జంటగా పైకివచ్చేవారు. కేటూ, డూప్లికేటూ అంటారే. అలా. దీంట్లో ఒక తిరకాసువుంది. నీ పార్ట్నర్ నిన్ను ఏదో ఒక స్టేజీలో మింగేసే అవకాశం వుంది. నువ్వేమో వాడి గురించి గొప్పలు చెబుతూ వుంటావు యిడియట్ లాగా. ఈలోగా వాడేమో నీ కోసం ఒక గొయ్యి తవ్వేసి, తడిగుడ్డ రెడీగా వుంచుకుంటాడు. దాంతో గొంతు కోసేయటానికి. అందుకే ముందుగా చెప్పాను. ఇది చాలా జాగ్రత్తగా చేయవలసిన భజన అని. 'నీకు నేను డబ్బా వాయిస్తాను - నాకు నువ్వు డబ్బా వాయించు' అనే ఒప్పందంమీద నడిచే పద్ధతి అన్నమాట ఇది. ఒక దేవుడయ్యగారో, దేవుడమ్మగారో వుంటారు. ఆయన/ఆవిడ మహత్యాలు చాటవలసినవారు భక్తుల రూపంలో వుండే ఏజంట్లు. ఆ భక్తుల నిస్వార్థ సేవనీ, భక్తినీ చాటిచెప్పే దేవుడయ్య(మ్మ)గారు. ఫలితం ఏమిటంటే వెలసింది లో భక్తుల సంఖ్య పెరగటం - వ్యాపారాభివృద్ధి - లాభాలూ - కావలసినంత డబ్బు. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. నీ దగ్గరకు

రైలు మార్గాలలో భద్రత పట్ల ఎస్కార్ట్స్ శ్రద్ధాసక్తులు

ESCORTS

రైల్వేలను ఆధునికం చేసే కృషిలో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేందుకు అధునాతనమైన రైల్వే అనుబంధ యంత్ర సామగ్రిని అన్వేషించి అభివృద్ధి పరిచే పనిని ఎస్కార్ట్స్ నిర్వహిస్తోంది.




ఈ నాడు భారతీయ రైల్వేలు బృహత్తరమైన ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టినందుకు సమర్థవంతంగా ఉన్నాయి. ప్రపంచంలోని రైల్వే వ్యవస్థలలో రెండవ స్థానంలో ఉన్న భారతీయ రైల్వేలకు ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యమైనది!

అన్ని రైళ్ళ వేగాన్ని, బోగీల సంఖ్యను, గూడ్సు వేగాల సంఖ్యను పెంచటం మూలంగా ప్రయాణీకులను, సరుకులను పెద్ద ఎత్తున రవాణా చేయగల సామర్థ్యాన్ని పెంపొందించటం ఈ ఆధునీకరణ కార్యక్రమంలో ఇమిడి ఉంది.

ఇప్పటివున్న గూడ్స్ రైళ్ళ కన్నా పొడవైన, బరువైన వేగాలు లాగే లోకోమోటివ్‌ల కోసం ప్రత్యేకంగా అత్యంత అధునాతనమైన గ్రాడ్యుయేటెడ్ రిలీజ్ ఎయిర్-బ్రేక్ సిస్టమును ప్రవేశపెట్టేందుకు పశ్చిమ జర్మనీకి చెందిన మెసర్స్ క్నార్-బ్రెమ్స్ సాంకేతిక సహకారంతో భారతీయ రైల్వేలతో సన్నిహితంగా కృషి చేస్తోంది.

ఈ బ్రేకింగ్ సిస్టమ్ వల్ల ప్రయాణీకుల రైళ్ళు కూడా ఎంతో వేగం, చాలా తక్కువ దూరంలో బ్రేక్ వేయటాల వల్ల మొత్తం రైలును మరింత పటిష్టంగా అదుపు ఆపుచేయటంలో ఉండేటంత గల సమర్థతా, భద్రతా సమకూరుతాయి.

ప్రపంచంలో అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మామూలుగా స్వీకరించటంతో ఎస్కార్ట్స్ సరిపెట్టుకోదు. ఎస్కార్ట్స్ తన విస్తృత పరిశోధనా-అభివృద్ధి కార్యక్రమాలతో మనదేశపు ప్రత్యేక నిర్వహణా అవసరాలకు దీటుగా వాటిని రూపొందిస్తుంది. దాంతో ఈ అధునాతన వ్యవస్థలో అతిలోనే 80 % దేశవాళీ పరికరాలతో తయారు చేయటం సాధ్యపడింది. ఫలితం, రైళ్ళు భద్రత కాపుదల పెరుగుదల, మరింత ఎక్కువ స్థిరత, ఎలాటి సాంకేతిక ప్రయత్నం అదా



రైల్వే వివిధ యంత్రాల ఉత్పత్తిలో ఎస్కార్ట్స్ చేపట్టిన వాటిలో సెంటర్ బఫర్ కప్లర్స్, షాక్ అబ్జార్బర్స్, ఎంక్లో సమాటిక్ వాక్యూమ్ బ్రేకింగ్ సిస్టమ్స్,

భారత దేశపు కీలకావసరాలకు సరిపడే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరిస్తోంది.

HTD-ESC-6972 J

ఎస్కార్ట్స్ లిమిటెడ్

(11 సింధియా హౌస్, కన్నాట్ సర్కస్, న్యూఢిల్లీ-110001)

రైల్వే ఎన్సిలరీస్ • ఆటోమోటివ్ ఎన్సిలరీస్ • ట్రాక్టర్లు-వ్యవసాయ యంత్ర సామగ్రి • మోటార్ సైకిళ్ళు • ఇండస్ట్రియల్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ • హీటింగ్ ఎలిమెంట్స్

గీతోపదేశం

ఎవరయినా వచ్చి భజన మొదలు పెట్టా డనుకో. ఆలోచించు, వాడు నీకు ఉపయోగ పడతాడా అని. ఉపయోగపడేట్లయితే ప్రారంభించు పరస్పర భజన. వాడికి నువ్వు ఉపయోగపడు. వాడిని ఉపయోగించుకో. వాడు నీకు ఉపయోగ పడడనుకో, అప్పుడేం చేస్తావ్!''

అర్జునరావ్ పకోడీ నోట్లో వేసుకుని నమలకుండా మింగేశాడు.

''దట్సాల్ అలాగే మింగేశెయ్ ! మళ్ళీ యింకోడెవడూ నిన్ను ఉపయోగించుకుందామని ఆలోచించడు.''

ప్రక్కనున్న కూజాలో నీళ్ళు, గ్లాసులో ఒంపుకుని గటగటా త్రాగేశాడు అర్జునరావ్.

''బావా! ప్రస్తుతానికి ఈ టిప్స్ చాలనుకుంటాను. నే చెప్పినవన్నీ గుర్తుంచుకుని శ్రద్ధగా పాటించు, పైకివస్తావ్. ఆఫీసుల్లో రాజకీయాల గురించీ, లంచాలు తినటంలో మెళుకువలు గురించీ నెమ్మదిగా తెలుసుకొందువుగానిలే. ఈలోగా ఈ భజనమాత్రలు వాడు ఎంతటివాడి రోగమయినా సరే ఇట్టే కుదురుతుంది. రోగం కుదరకుండా ముదిరితే ఎంత రాత్రయినా సరే నా దగ్గరకు రామందిస్తాను...'' సాయం సంధ్య వేళ ఆవలిస్తూ అన్నాడు కృష్ణ.

అర్జునరావ్ కృష్ణ చేయి పట్టుకుని ప్రేమగా నొక్కాడు.

''పోయిరా అర్జునా? చీకటి పడేలోగా కొంపకు చేరు!'' పడుకుని మళ్ళీ ఆవలించాడు కృష్ణ.

అర్జునరావ్ కృష్ణను భక్తితో చూసి బయటకు వచ్చాడు

సుబ్బారావ్ మామయ్య ఆంజనేయ దండకం చదువుతున్నాడు—'శ్రీఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం...'' అంటూ.

సాయంత్రం పూట రోజూ ఆయన అలవాటుగా ఆంజనేయ దండకం చదువుతాడు. రాత్రిళ్ళు వాళ్ళింటికి దయ్యాలు రాకుండా కాపాడమని, శ్రీ ఆంజనేయస్వామి వారికి ఆయన చేసే 'భజన' అది.

(అయిపోయింది)


వనితలకు మనవి

కొత్తరకం వంటలు

క్లుప్తంగా వ్రాసి పంపితే

త్వరగా పరిశీలించవీలు —సం.

పిల్లల్లో ఆరోగ్యం ఉబికే ఉత్సాహం పొంగులు వారుతూంటే సరి



వాళ్ళు చేసే అల్లరికూడా యిక ముచ్చటగానే ఉంటుంది మరి.

మాల్టోవా తాగే పిల్లల్లో అసలు ఎంత చురుకూ, ఉత్సాహం ఉంటుందంటే, దూరం నుంచే చూసి చూడంగానే టక్కున గుర్తు పట్టెయ్యొచ్చు, వాళ్ళు 'మాల్టోవా పిల్ల'లని. వాళ్ళు జీవితంలోని ఏ రంగంలోనైనాసరే అందరికన్న ఒక మెట్టు పైనే ఉంటారిక.

మరి మాల్టోవా ఎంతో రుచికరమైనది కూడాను. రుచిగా ఉండటమేగాకుండా అత్యంత పుష్టికరమైనది కూడాను. ప్రోటీన్, వైటమిన్లూ, ఖనిజ పదార్థాలతో సమృద్ధి అయినది యిది. దాంతో మీ పిల్లల శరీరం సరియైన తీరులో పెరుగుతుంది. వాళ్ళని ఆరోగ్యంగా ఉంచుతుంది. మాల్టోవాతో పిల్లల జీవితంలో ఎంత ఉత్సాహం పొంగులు వారుతుందంటే, వాళ్ళని అలా చూస్తూనే మీరిక సగర్వంగా సంతోషిస్తారు.



అత్యంత వైటమినులతో

మాల్టోవా

ఆరోగ్యం, బలం మరియు శక్తి కోసం.



JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP/JIL/2315-81 Tel R

సీరియల్

జీవిత వనంలో కొత్తగాలి

కుందుర్తి ఇందిరాదేవి

(గత సంచిక తరువాయి)

నేను తలెత్తి ఏదో అనబోయాను. హఠాత్తుగా బయట ప్రమీల గొంతు వినబడింది. నేను చప్పున నా చేతులు లాగేసుకున్నాను. అతను తల వంచాడు. అతని పెదవులు నా నుదుటిని స్పృశించి వదిలేశాయి. 'ఛ! సిగరెట్టు కంపు'. అతను వెళ్ళి కుర్చీలో కూర్చోనేలేదు. ప్రమీల తలుపు తోసుకుంటూ –

"హాయ్ సంధ్యా! ఎంతసేపయింది వచ్చి. సారీ చాలా లేటయింది. బజారులో ఎవరో కనబడ్డారు" అంటూ వచ్చిందల్లా కిరణ్‌ని చూడగానే ఠక్కున ఆగిపోయింది. ఆ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయినాయి. ఒక్క నిముషం మావైపు తను నెట్టుకుని వచ్చిన తలుపుల వైపు మార్చి మార్చి చూసింది.

"ఏమిటే ప్రమీ! అలా శల్యపరీక్ష చేస్తున్నావు" అన్నాడు కిరణ్ నవ్వుతూ.

"ఏంలేదు" అన్నదే కానీ ప్రమీల మొహంలో ఇంకా విస్మయం తొలగిపోలేదు.

"సంధ్యవచ్చి ఎంతసేపయిందో తెలుసా? కాలక్షేపానికి నేను కంపెనీ ఇచ్చాను ఇప్పటివరకు" కిరణ్ నావైపు చూస్తూ అన్నాడు.

నేను చప్పున తలదించుకున్నాను. ప్రమీలకి నా వైఖరేమిటో అర్థంకాలేదులా ఉంది. వచ్చి నా ప్రక్కన కూర్చుని –

"అదేమిటే అలా ఉన్నావేం" అంది.

"ఏ ... ఏం లేదు" తడబడ్డాను. నా కళ్ళు భయంగా కిరణ్ వైపు చూశాయి. అతను భయపడ వద్దన్నట్టు కళ్ళతో సూచించాడు.

ఇంతలో రాధమ్మగారు వచ్చింది.

"అయ్యో! నా మతిమండా – నీ సంగతే మర్చిపోయాను సంధ్యా. నువ్వెప్పుడొచ్చావురా కిరణ్" అంటూ పలకరించింది.

"ఇప్పుడే" అతను చిరునవ్వుతో అన్నాడు.

అతనిలో ఏ మాత్రం తొణుకూ బెణుకూలేదు. మరి నాకెందుకు ఇంత భయం?

"సిన్నీ! నాకో కప్పు మంచికాఫీ కావాలి" అంటూ వాళ్ళ సిన్నివెనకే బయటకి వెళ్ళిపోయాడు.

నేను మౌనంగా కూర్చుండిపోయాను.

"సంధ్యా! అలా ఉన్నావేం" ప్రమీల రహస్యంగా అడిగింది.

"ఏం లేదు."

"ఎందుకే అంత దిగులు. శశి పిచ్చివేషాలు వేసే రకం కాదు. నువ్వసలు జాగ్రత్తగా మందలించావా?"

హమ్మయ్య. ప్రమీల నేను శశికోసం బెంగపడుతున్నాననుకుంటోంది. అదీ కొంతవరకూ నయమే.

"జాగ్రత్తగా ఒళ్ళు దగ్గరపెట్టుకుని చదువుకోమని వార్నింగ్ ఇచ్చాను."

"అబ్బబ్బా! చదువు సంగతికాదు. ఆ విషయం."

"ఎలా చెప్పాలో తోచలేదే ప్రమీ! శశి తొందరపడదు. నాకానమ్మకముంది" దృఢంగా అన్నాను.

"నువ్వో వెర్రిమాలోకానివి" ప్రమీల విసుక్కుంది.

ఇంతలో రాధమ్మగారు పిలవటంతో ప్రమీల లేచి వెళ్ళింది. నేను ఎంత అణుచుకుందామన్నా ఆగని నిట్టూర్పు బయటికి వచ్చింది. టేబిల్‌మీద ఉన్న కిరణ్ ఫొటో నన్ను కవ్విస్తోంది. అది ఇందాకటికన్నా అందంగా, అయస్కాంతంలా తన వైపు లాగుతోంది. కిరణ్! నా కిరణ్! నా మదిలో ఆ మూడక్షరాలు హోరెత్తిస్తున్నాయి. మైగాడ్! ఏమిటి! ఏమిటీ పిచ్చి నాకు. ఛీ! ఛీ! తల తిప్పుకుని చప్పున లేచిబయటకు రాబోతూ ఎదురుగా వస్తున్న కిరణ్‌ని ఢీ కొట్టేశాను. 'అబ్బా' చప్పున గుమ్మం పట్టుకుని నిలబడ్డాను. అప్పటికే కిరణ్ చేతులు నన్ను పట్టుకుని ఆపాయి.

"సారీ! సారీ" అస్పష్టంగా అన్నాను.

"దెబ్బ తగిలిందా" అతను ఆదుర్దాగా అన్నాడు. నేను లేదన్నట్టు తల ఊపి చప్పున వంటగదిలోకి పారిపోయాను.

"ఏమిటే సంధ్యా! నీకు కొత్తగా చెముడు కానీ వచ్చిందేమిటే తల్లీ గొంతు చించుకుని కేకలు పెట్టినా ఆ...అనవు. ఊ అనవు" ప్రమీల నవ్వుతూ అంది.

"ఆ! నీ దయవల్ల ఇంకారాలేదు" అంటూ వెళ్ళి అక్కడున్న కుర్చీలో కూర్చున్నాను. ప్రమీల తమాషాగా తలెగరేస్తూ –

"నువ్వేమైన ఊహాలోకాలో తేలుతూ నిద్రపోతున్నావేమోనని అన్నయ్యని పంపించాను" అంది.

"ఛీ! ఛీ! ఈ మధ్య నీకు వాగుడు ఎక్కువయింది" అని కసిరాను.

కుర్చీలో కూర్చుని మా ఇద్దర్నీ కిరణ్ ఆసక్తిగా చూస్తున్నాడు. రాధమ్మగారు పెట్టిన టిఫిన్, కాఫీ పూర్తిచేసి –

"ప్రమీ! ఎందుకే ఫోన్ చేశావు" అన్నాను.

"ఆ విషయం గురించే."

"ఏ విషయం?"

"నీ మొహంలా ఉంది నీ ప్రశ్న! ఇంకెవరి విషయం, శశి గురించి."

"ఓ ఔను కదూ!" నా మతిమరుపుకి నన్ను నేనే తిట్టుకున్నాను.

సాయంత్రందాకా ప్రమీల నన్ను వదిలిపెట్టలేదు. పైగా సినిమాకి వెళదామని ప్రాణం తీసింది. కానీ నేను ఛస్తే ఒప్పుకోలేదు. ఇంతలో ఎవరో బంధువులు రావటంతో నాకక్కడ ఉండాలనిపించలేదు. కొత్తవాళ్ళ మధ్య నాకు ఊపిరి ఆడనట్టు ఉంటుంది. కిరణ్ వాళ్ళతో మాట్లాడుతూ కూర్చున్నాడు. నేను ప్రమీలతో చెప్పి బయటకి వచ్చాను. ప్రమీల నాతోపాటు గేటువరకూ వచ్చింది.

"హల్లో సంధ్యా!" అని ఎదురుగా వస్తున్నావిడ పలకరించటంతో తలెత్తి చూశాను. ఆవిడ పేరు భారతీదేవి. మా ఉష చదువుకునే కాలేజీలో లెక్చరర్‌గా చేస్తోంది. ప్రమీలా వాళ్ళింటి పక్కనే ఉండటం మూలాన నాకూ పరిచయమేర్పడింది. ఆవిడతో పది నిముషాలు మాట్లాడి బస్‌స్టాప్‌వైపు బయల్దేరాను. సందులో వస్తూంటే "సంధ్యా" అన్న పిలుపు వినబడింది.

నేను వెనక్కి తిరిగి చూశాను. కిరణ్ నా ప్రక్కనే స్కూటర్ ఆపి –

"ఊ! బుద్ధిమంతురాలివేనే. కనీసం వెడుతున్నాను అనికూడా చెప్పకుండా పరుగుతీస్తున్నావు" నిష్ఠూరంగా అన్నాడు.

జరిగిన కథ - 6 : పోతూ పోతూ ఆ కుటుంబ భారంతోపాటు చేసిన అప్పు కూడ పెద్దకూతురైన సంధ్యపై వేసి కన్నుమూస్తాడు ఆమె తండ్రి. ఓ చిన్న ఉద్యోగం చేస్తూ తల్లితో పాటుగా తమ్ముణ్ణి, ముగ్గురు చెల్లెళ్ళను పోషిస్తూ వాళ్ళకి చదువు సంధ్యలు చెప్పిస్తుంటుంది. ఎప్పుడైనా డబ్బు అవసరమైతే తన స్నేహితురాలు ప్రమీల దగ్గర తెచ్చుకుని మళ్ళీ ఇచ్చేస్తుంటుంది. ప్రమీల అన్న కిరణ్‌తో సంధ్య స్నేహం చిగుళ్ళు తొడుగుతూంటుంది. ప్రమీల పుట్టినరోజు పార్టీకి సంధ్యా, కిరణ్‌లు వెళతారు, ఆమె ఆహ్వానించగా పార్టీ పూర్తయిన తర్వాత తన స్కూటర్‌పై సంధ్యను వాళ్ళింటి దగ్గర దించి వెళతాడు కిరణ్. సంధ్యకు దగ్గర కావాలనే ఉద్దేశ్యంతో కిరణ్ చేసే పనులు ఆమెకు ఆశ్చర్యాన్ని కల్గిస్తాయ్! శశి ఎవరో అబ్బాయితో తిరుగుతుండగా చూసిన ప్రమీల చెప్తేగాని తన కర్తవ్యం ఏమిటో గుర్తుకు రాలేదు సంధ్యకి. శశి ఎవరితోనో తిరగడం తన కళ్ళారా చూసిన సంధ్య నిశ్చేష్టురాలవుతుంది. ఒకరోజు "సంధ్యా ఐ లైక్ యూ! ఐ లౌ యూ" అని కిరణ్ చెప్పగా ఆమె ఉక్కిరిబిక్కిరవుతుంది.

''మీరు వాళ్ళతో మాట్లాడుతున్నారు. అందుకని ... '' మెల్లగా అన్నాను.

"ఊ ! సరే ! సరే ! నీ నడక ... బాప్‌రే ఎంత స్పీడు. నేను స్కూటర్ స్టార్టుచేసి వచ్చేలోగానే ఎంతదూరం వచ్చావో చూడు."

నేను పెదవి బిగించుకుని చూసి ఒకడుగు వెళ్ళిపోవటానికన్నట్టు ముందుకు వేశాను.

"వెనక నిన్నేవో భూతాలు తరుముకొస్తున్నట్లు అలా పరిగెత్తుతావెందుకు'' అతను చిరాగ్గా అన్నాడు.

నేను చురుగ్గా చూశాను.

"ఏమిటి ! నీకు భూతాలంటే భయమా !''

నేను అవునన్నట్టు తలూపి —

"అందులో మీలాటి భూతాలను చూస్తే ఇంకా భయం'' అన్నాను.

అతను క్షణం తెల్లబోయినట్టు చూసి పకపకా నవ్వేస్తూ —

''దోవలో పోట్లాడుదువుగాని. ముందు స్కూటరెక్కు'' అన్నాడు.

నేను ఎక్కికూర్చున్నాను. అతను స్కూటర్ స్టార్టుచేసి —

''వెరీగుడ్ ! ఇప్పుడు మొదలుపెట్టు నీ యుద్ధం'' అన్నాడు.

''ఇప్పుడు నిజంగా నా మనస్సు యుద్ధరంగం లాగానే ఉంది కిరణ్'' అస్పష్టంగా అన్నాను. అతను క్షణం మాట్లాడలేదు. తర్వాత మృదువుగా అన్నాడు —

''సంధ్యా ! మనిషి జీవితం అనేది ఎంత చిత్రమైంది? ఒకమనిషిని చూడంగానే ఇంకో మనిషి స్నేహం వాంఛిస్తాడు. అలాగే ఒక్కో సందర్భం ఎటువంటిదోగానీ సంధ్యా ! మానవుడు తను చూసింది కావాలని, సొంతం చేసుకోవాలని కోరుకుంటాడు. సరిగ్గా నా విషయంలో అలాగే జరిగింది. నిన్ను చూసిన క్షణం ఎటువంటిదో గానీ నా మనసు, ఆలోచనలు నీ చుట్టూ తిరుగుతూనే ఉన్నాయి. ఆ ఆకర్షణ తప్పించుకోవటం చాలా కష్టం సంధ్యా. ఎవరిమనస్సైనా ఎటువంటి ప్రలోభాలకీ, ఎటువంటి సంఘటనలకీ చలించ లేదంటే వాళ్ళమనస్సు బండరాయి కంటే కఠినం. వాళ్ళు ఐహిక సుఖాలకి అతీతులు. కానీ సంధ్యా నేను వీటికి అతీతుడినికాను. అందుకే నాకు తెలియ కుండానే నా మనస్సు పారేసుకున్నాను. నేను చెప్పేది నీకు అర్థమవుతోందా !''

జనసమ్మర్దం గల రోడ్డుమీద స్కూటర్ నడుపుతూ కిరణ్ చెప్తున్న మాటలు నాకు మృదువుగా వినబడ్తూనే ఉన్నాయి. ఎటువంటి వాళ్ళనైనా అయస్కాంతంలా ఆకర్షించగల నేర్పు ఉంది ఆ గొంతులో.

''సంధ్యా! నువ్విప్పుడు యుద్ధరంగం అన్నావే... ప్రతిమనిషి జీవితం యుద్ధరంగంలాంటిది. జీవితంలో కష్టసుఖాలతో అనుక్షణం యుద్ధం జరుగుతూనే ఉంటుంది. ఓర్పు, నేర్పు, ఆలోచనాజ్ఞానం, సామర్థ్యం ఉన్న వ్యక్తి ఆ యుద్ధరంగంలో విజయం పొందుతూనే ఉంటాడు. నీ మనస్సేమిటో నాకు తెలుసు. నీకున్న బాధ్యతలూ తెలుసు. ఆ మాత్రం అర్థం చేసుకోలేని మూర్ఖుడిని అనుకున్నావా ?''

అతను అన్న చివరిమాటలు కసురుతున్నట్లుగా ఉన్నాయి. నేను నిశ్శబ్దంగా ఉండిపోయాను. ఈ బాధ్యతలనే సంకెళ్ళు ఓపట్టాన వదిలేవికావు అని అతనికి ఎలా తెలుస్తుంది? నేను మూగదానిలా మౌనంగా ఉండిపోయాను. మాటలు చెప్పేవంత తేలికకాదు. ఏదైనా క్రియా రూపంలో చూపించే సామర్థ్యం ఉండాలి. నేనంత సమర్థురాలిని కాదు అన్న విషయం నాకు ఒక్కదానికే తెలుసు.

ఇల్లు రాగానే నేను దిగాను. అతను నా చేతిని పట్టుకుని "సంధ్యా రేపు పబ్లిక్ గార్డెన్స్‌కి రాగలవా'' అన్నాడు.

"పబ్లిక్ గార్డెన్సా'' నేను విస్మయంగా అన్నాను.

''పోనీలే... నీకు బస్ అందకపోవచ్చు. నేను మీ ఆఫీసు దగ్గరకొస్తాను ''

"ఆఫీసు దగ్గరకా ? ఊహూ ! వద్దు ! వద్దు'' ఖంగారుగా అన్నాను.

''మరి ఎలా కలుస్తావు. పోనీలే నా తిప్పలు నేను పడతాను'' అన్నాడు.

నేను ఒక్క మాటకూడా మాట్లాడలేక పోయాను.


"ఏమిటి నీ ఆలోచన ?''


"ఏం ... ఏంలేదు.''

''చూడు. నువ్వు రేపు పబ్లిక్ గార్డెన్స్‌కి నాతో వొచ్చావా సరేసరి. లేకపోతే నీకు నేనంటే ఇష్టంలేదన్నమాటే. నువ్వు బాగా ఆలోచించుకునే ఒక నిర్ణయానికి రా సంధ్యా'' అతను నా చేతిని సున్నితంగా పెదవులతో తాకి వెళ్ళిపోయాడు ఎప్పటిలా నాకు గుడ్‌నైట్ చెప్పనేలేదు.

నేను కలలో నడుస్తున్నదానిలా ఇంట్లోకి







వచ్చాను. చదువుకుంటున్న శశి కళ్ళెత్తి నావైపు చూసింది. నేను కొరడాదెబ్బ తిన్నదానిలా అయ్యాను. నేనూ శశిలాగానే ఆ ప్రలోభంలో పడిపోయాను. శశిని మందలించలేక కుటుంబము, పరువుప్రతిష్ఠలు అంటూ ఏవేవో వాగాను. ఇప్పుడు అవే నా మెడకు ఉరితాళ్ళలా బిగుసుకుంటున్నాయి. ఇంకోపక్క కిరణ్ మాటలు నన్ను వెచ్చటి కౌగిలిలా హాయినిస్తున్నాయి. ఏంచెయ్యాలి, నేనేంచెయ్యాలి? భగవాన్!

ప్రక్కింటి ప్లీడర్‌గారి గోడగడియారం రెండు గంటలు కొట్టింది. గూర్ఖా కేకలు దూరంగా వినిపిస్తున్నాయి. నేను లేచి కిటికీ తలుపు వేసి పడుకున్నాను. బ్లాంకెట్ నడుంవరకూ లాక్కున్నాను. జీవితంలో అదృష్టం అనేది ఒకేసారి తలుపు తడుతుంది. కిరణ్ కేంతక్కువ. చక్కని ఉద్యోగం చేస్తున్నాడు. మంచి వ్యక్తిత్వం ఉంది. అంతకుమించి పువ్వులాంటి మనసుంది. కిరణ్ కోరుకోవాలేకానీ ఎంతమంది ఆడపిల్లలు లేరు. ఎటువంటి ఆకర్షణాలేని నేను అతన్ని ఎలా ఆకర్షించాను. ఏమో! పుర్రెకోబుద్ధి, జిహ్వకోరుచి అన్నారు. ఆయాచితంగా, అనుకోకుండా వచ్చిన ఈ ఆహ్వానం అంగీకరించాలో, తిరస్కరించాలోకూడా తెలియటంలేదు. నాన్నగారే బ్రతికుంటే నేనింతగా ఆలోచించేదాన్ని కాదు. కాని నాకున్న బాధ్యతలు, నన్ను చుట్టుకున్న బంధాలనుండి నేను బయట పడలేను. కానీ అతన్ని కాదని నేను బ్రతగ్గలనా! నా ఎడతెరిపిలేని ఆలోచనలకి సమాధానం దొరికింది. అసంభవం. నాకు కిరణ్ కావాలి. మరి! మరి! నా కుటుంబాన్ని ఎవరు లాక్కొస్తారు?

నా కణతలు బద్దలయిపోతున్నాయి. కిరణ్ ఆకర్షణ నుండి నేను తప్పుకోలేను. ఈ సమస్యకు పరిష్కారం చెప్పాలి. కావాలని ఆ పెద్దమనిషి నన్నీ ప్రేమ వలలోకి లాగినందుకు, అతనే ఏదైనా పరిష్కారం చెప్పాలి. తప్పదు. భగ్గుమంటున్న కళ్ళను గట్టిగా మూసుకుని బ్లాంకెట్ మొహం మీదికి లాక్కున్నాను.

12

మర్నాడు --

సాయంకాలం వేళ —

నేను ఆఫీసు అయిపోగానే రోడ్డుమీదికి వచ్చాను.

జీవితవనంలో కొత్తగాలి

కిరణ్‌ని కలుసుకోడానికి మనసు ఉవిళ్ళూరుతోంది. అతన్ని ఒదులుకోవటానికి నేను సిద్ధంగాలేను. పబ్లిక్ గార్డెన్స్‌వైపు నడక సాగించాను. ఏదైనా బస్‌లో వెళ్ళిపోదామని చూస్తే ఒక్క బస్సు ఆగటంలేదు.

బుర్రుమని నా ప్రక్కనే స్కూటర్ ఆగటంతో ఉలిక్కిపడ్డాను.

"లిఫ్ట్ కావాలా మేడమ్" కిరణ్ నవ్వుతూ అడిగాడు.

అవును. నిజంగా లిఫ్టే. అతను నాకు అవకాశం ఇచ్చాడు. కాదంటే అది చెయ్యి జారి పోతుంది. నేను ఒణుకుతున్న కాళ్ళతో స్కూటర్ ఎక్కాను.

"థాంక్యూ" అతను అస్పష్టంగా అన్నాడు. పబ్లిక్ గార్డెన్స్ చేరుకున్నాము.

ఇద్దరం నడవసాగాము. ఎంత ప్రయత్నించినా నాలో ఒణుకు మాత్రం తగ్గలేదు. తడబడుతున్న అడుగులు నా పిరికితనాన్ని నాకు చాటి చెప్తున్నాయి. అతను నా చెయ్యి పట్టుకుని నడుస్తూ హుషారుగా ఈలవేస్తున్నాడు. హుషారుగాఉన్న ఆ ఈల నాచెవులకు ఇంపుగా ఉంది. ఇద్దరం వెళ్ళి ఒక చెట్టుక్రింద కూర్చున్నాము. నేను కూర్చుని గడ్డిపరకలు లాగసాగాను. తలెత్తి అతనివైపు చూడాలంటే ధైర్యం చాలటంలేదు. అతను చెట్టునానుకుని కూర్చుని నన్ను చూస్తున్నాడు. చివరికి అతనే అన్నాడు—

"ఏం! మాట్లాడవేం సంధ్యా."

నేను కొద్దిగా కళ్ళెత్తిచూశాను. అతని కళ్ళు అనుకున్నది సాధించాను అన్న గర్వంతో మిలమిల్లాడు తున్నాయి.

"ఏం మాట్లాడను?" అస్పష్టంగా అన్నాను.

"మనం మాట్లాడుకోవలసింది ఏమీలేదా?"

"మీరే రమ్మన్నారు."

"అయితే ముందుగా నేనే మాట్లాడాలా?"

"ఊ..."

"ఏం మాట్లాడేది."

"మీకు తోచింది."

"నాకు తోచిందేదో మాట్లాడితే బోరు కొట్టదూ!"

"ఊహూ"

"నేను నమ్మను. బోర్ కొట్టగానే నువ్వు పారిపోతావు. అసలే నిన్నిక్కడికి రప్పించటానికే నేను ఎన్నో పాట్లుపడ్డాను." అతను ఎంతో చిలిపిగా అంటుంటే నేను చురుగ్గా చూశాను.

"నేను రాకూడదనే అనుకున్నాను."

అతను ఫక్కున నవ్వాడు.

"కానీ నువ్వు తప్పకుండా వస్తావని నాకు తెలుసు సంధ్యా"

నా చెంపల్లోకి వేడిరక్తం వచ్చింది. చప్పున తల వాల్చుకుని అక్కడున్న గడ్డిపరకలు లాగి నోట్లో పెట్టుకుని కొరుకుతున్నాను.

"ఏమిటి ఆకలి వేస్తున్నదా? గడ్డి తింటు న్నావు" అన్నాడు.

నేను చప్పున అవి తీసి అవతల పారేశాను. అతను నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ—

"సంధ్యా! ఇప్పుడు నా మనసు ఎలా ఉందో తెలుసా?" అన్నాడు.

నేను తలెత్తిచూశాను. అతని మొహం అపూర్వకాంతితో కొత్తగా ఉంది. నీరెండ అతని మొహంమీదపడి వింతగా ప్రకాశిస్తోంది.

"సంధ్యా! ప్రతిమనిషీ జీవితంలో తప్పకుండా ఎప్పుడో ఒకసారి పెళ్ళి అనే బంధానికి ముడిపడటం సామాన్యంగా జరుగుతూనే ఉంటుంది. మా అమ్మ పోరు నేను భరించలేకుండా ఉన్నాను. కానీ చిత్రంగా ఇంతలోనే నువ్వు నా జీవితంలో ప్రవేశించావు. నీకీ విషయం చెప్పాలని నేను ఎన్ని ప్రయత్నాలు చేశానో నీకు తెలీదు. ఎలా చెప్పాలా అని ఎన్ని రాత్రులు నిద్రలేకుండా సిగరెట్లుతాగుతూ గడిపానో చెప్పలేను" అతను ఆవేశంగా నన్ను దగ్గరికి లాక్కున్నాడు. నా భుజాల చుట్టూ అతని చెయ్యి! అతని మెడ వంపులో ఒదిగిపోయిన నా తల.

"సంధ్యా! నా సంధ్యా! నువ్వు కాదనకు. నీకు దూరంగా ఉండి బ్రతికే శక్తి నాకు ఇకలేదు. అందుకే నీకు చెప్పేశాను. నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. సంధ్యా! నా జీవితంలో సంధ్యారాగం నువ్వు ఆలపించాలి. రాత్రి చాలా భయపడ్డాను తెలుసా, నువ్వు ఇష్టపడతావో లేదో అని. తెల్లవార్లూ నిద్రలేకుండా గడిపాను. ఒకవైపు నువ్వు తప్పకుండా


సున్నితమైన రతి చర్మసౌందర్యాన్ని మరింత
సున్నితంగా తీర్చిదిద్దేది లక్స్
ఉవ్విళ్ళూరింపజేసే రతి అందానికి కారణం ఆమె మెచ్చే, ఆమెకు నచ్చే లక్స్.
లక్స్ ఆమె చర్మ సౌందర్యాన్ని అందంగా, అపురూపంగా తీర్చిదిద్దుతుంది,
“నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, మనోహరంగా
రూపొందించుకునేందుకు నేను వాడేది లక్స్”
అంటుంది రతి.
Rati Agnihotri
LUX
PINK
శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన
HTB-HLL-5760

వస్తావనే నమ్మకం. ఆశా, నిరాశల మధ్య ఊగిపోయాను సంధ్యా !''

అతను ఎంతో ఆవేశంగా చెబుతున్న వాడల్లా ఠక్కున ఆపేశాడు. ''సంధ్యా! సంధ్యా. ఏడుస్తున్నావా ! ఎందుకు, ఏమయింది'' ఆదుర్దాగా అన్నాడు.

''నేను ... ఏం చెయ్యాలి కిరణ్. నేను ... నేను ఇంటికి పెద్దదాన్ని. నేను ... నేను పెళ్ళి చేసుకుంటే నా చెల్లెళ్ళు, తమ్ముడు, అమ్మ ఏమయిపోతారు ? నాకు ... నాకు ఏం చెయ్యాలో దిక్కు తోచటంలేదు. నువ్వు ... నువ్వు ... నన్ను బలవంతంగా ఈ ప్రేమలోకి లాగావు. నేనేం చెయ్యాలి. మైగాడ్'' ఒక్కసారిగా ఏడ్చేస్తూ అన్నాను.

అతను కాసేపు ఏమీ మాట్లాడలేదు. నా తల నిమురుతూ ఉండిపోయాడు. తర్వాత మెల్లిగా —

''సంధ్యా ! ఇటుచూడు ! నిన్నే'' అంటూ బలవంతాన నా మొహం తనవైపుకి తిప్పుకున్నాడు.

''మా ప్రేమీ చెప్తే నమ్మలేదు. నువ్వింత పిరికిదానివా'' నవ్వుతూ అన్నాడు.

జీవితవనంలో కొత్తగాలి

''కిరణ్ ... '' నేమబేలగా చూశాను.

''నేను ఆవేశంలో ఏమేమో అనేశాను. సారీ... సారీ సంధ్యా ! నువ్వు ఎప్పుడు 'ఊ' అంటే అప్పుడే మన పెళ్ళి. అప్పటివరకు నేను వేచి ఉండగలను. నాకా ఓర్పు ఉంది'' మృదువుగా, గంభీరంగా ఉన్న అతని మాటలు నా చెవుల్లో అమృతం పోసినట్టుగా ఉంది.

ఒక్కసారిగా కళ్ళల్లోకి నీళ్ళు తన్నుకు వచ్చేసినాయి.

''ఛట్ ! యూ సిల్లీ గర్ల్'' అతను కర్చీఫ్‌తో నా కళ్ళు తుడిచాడు.

''కానీ కిరణ్ ! నా ఈ బాధ్యతలు ఇప్పుడు వదిలేవికావు'' డగ్గుత్తికతో అన్నాను. అతను సాలోచనగా చూస్తూ అన్నాడు—

''మీ తమ్ముడు ఎన్నో సంవత్సరం చదువుతున్నాడు.''

''థర్డు ఇయర్.''

''మీ చెల్లి.''

''బి. ఎస్. సి. ఫైనలియర్.''

''అయితే ఈ సంవత్సరం మీ చెల్లి చదువయిపోతుందిగా ?''

''అయిపోతుంది.''

''నెక్స్టు ... ఉద్యోగం చేస్తుందా ?''

''చేస్తుంది.''

''అయితే మన పెళ్ళికి అడ్డం ఏముంది సంధ్యా ?''

నేను తెల్లబోయాను. అతను అన్నది పాకా అర్థంకాలేదు.

''ఏమిటి అర్థంకాలేదా ? మీ చెల్లి చదువు అయిపోతుందన్నావుగా. ఎక్కడోచోట ఉద్యోగం రాగానే పెళ్ళి చేసుకుందాం'' అన్నాడు.

''మరి ఫల్గుణ, ఉష, మీనా'' నేను అర్థోక్తిలో ఆగిపోయాను.

''మీ చెల్లి ఉద్యోగం చేస్తుందిగదా ! మనం కూడా వాళ్ళ చదువులు అయ్యేవరకూ డబ్బు ఇద్దాము.''

నాకీ అయిడియా అసలు రాలేదు. నిజంకూడా



మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్
తిలకం నారీమణుల ముఖ విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని
ప్రస్ఫుటం చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుతున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియూ కలుగజేయదు
EYETEX
EYETEX
ఐటెక్స్
39 సంవత్సరములుగ
మీ నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబొరేటరీస్
మద్రాసు 600033

అంతే. శశి ఎలాగు ఉద్యోగం చేస్తుంది. నేను నా జీతంకూడా ఇంట్లోనే ఖర్చుపెట్టచ్చు.

"కిరణ్" నేను విప్పారిన నేత్రాలతో అతని వైపు చూశాను.

అతను నా ముక్కుపట్టి ఊపుతూ —

"నేను చెప్పలా నీది ఒట్టి మట్టిబుఱ్ఱ అని" అన్నాడు.

నాకు ఆనందంతో మతిపోతున్నట్లుంది. శశి ఎదిగివచ్చింది. ఇక నేనెందుకు భయపడాలి. దానికి కుటుంబ బాధ్యత ఉంటుంది. నిజమే! నా కసలు ఈ విషయమే తట్టలేదు. శశి కూడా ఉద్యోగం చేస్తే కొన్నిబాధ్యతలు తగ్గుతాయి. ఇంతకాలం ఈ సంసారాన్ని నేనొక్కదాన్నే ఈదుకురావాలని బెంగపడుతున్నాను. ఇప్పుడు ఆ బాధలన్నీ, ఆ భయాలన్నీ దూదిపింజల్లా, నీలిమబ్బుల్లా తేలిపోతు న్నట్లున్నాయి.

మళ్ళీ ఏదో అనుమానం వచ్చింది.

"మరి నా జీతం అంతా అమ్మకే ఇచ్చేస్తాను. నీకు అంగీకారమేనా" అన్నాను సూటిగా.

"ఓయస్. ప్రతిఫస్టు తారీఖు నీ జీతం అంతా వాళ్ళకే ఇచ్చేసెయ్యి. నేను నా జీతం అంతా నీకిస్తాను."

"కోపం రాదుగా" సంశయంగా అన్నాను. ఈ మొగవాళ్ళు ముందు ఎన్నిమాటలయినా చెప్తారు. తర్వాత కానీ అసలు స్వరూపాలు బయటపడవు. అతను ఛర్రుమన్నట్టు చూసి —

"ఏమిటి నీ యక్షప్రశ్నలు. నాకు వచ్చే జీతం మనిద్దరికీ నిక్షేపంలా సరిపోతుంది. హాయిగా పస్తులు పడుకోకుండా రెండు పూటలా భోజనం చేయచ్చు. సినిమాలు, పికార్లు చేయచ్చు. ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నాయా ? నీ ఇంటర్‌వ్యూ త్వరగా కానివ్వు" అన్నాడు.

"అచ్ఛా" నేను చాలారోజుల తర్వాత పకపకా నవ్వాను. అతను ముగ్ధుడైనవాడిలా చూశాడు. నేను తక్కున ఆపేశాను.

"ఏదీ ఇంకోసారి నవ్వు. నీ నవ్వు ఎంత బాగుంటుంది. ఆ నవ్వుతోటే నన్ను కట్టిపడేశావు" అతను చిరునవ్వుతో అన్నాడు.

"అయితే నేనసలు నవ్వను."

ఇద్దరం నవ్వుకున్నాము. అతను వెనక్కువాలి నా ఒళ్ళో తలపెట్టుకుని పడుకున్నాడు. నా ఎడం చెయ్యి అతని తలమీద ఉంది. నా కుడిచెయ్యి అతని గుండెలమీద అతని చేతిలో చిక్కుపడి ఉంది. అతను నెమ్మదిగా అన్నాడు —

"సంధ్యా! నాకిదంతా కలలా ఉంది. అసలు నమ్మబుద్ధి కావటంలేదు."

"నాక్కూడా" అస్పష్టంగా గొణిగాను.

"సంధ్యా! నువ్వీ పెళ్ళికి ఇంత తొందరగ ఒప్పుకుంటావనుకోలేదు. ముందు ప్రమీలచేత అడిగిద్దామనుకున్నాను. కానీ ఏదైనా నేను స్వయంగా నీ నోటినుండి వినాలనే ఆశతో నేనే ధైర్యం చేశాను. సంధ్యా! నాకిప్పుడు ఎంత హాయిగా ఉందో తెలుసా ? నా జీవితంలో వెన్నెల కురిసినట్లు చల్లగా, హాయిగా, ఆనందంగా ఉంది."

జీవితవనంలో కొత్తగాలి

నేను సర్వం మరిచినదానిలా అతను చెప్పేది వింటున్నాను.

"మరి! నీకేమనిపిస్తోంది, చెప్పవా సంధ్యా?"

నేను ఉలికిపాటుగా చూసి — "నేనా! ఏంచెప్పేది" అన్నాను.

"నీకేమనిపిస్తోందో ఈ క్షణంలో చెప్పు."

నా మొహంలో సిగ్గుదొంతరలు దొర్లాయి.

"ఊహూ"

"చెప్పవా ?"

నేను చెప్పక తప్పదా అన్నట్టు చూశాను తప్పదు అన్నట్లు చూశాడతను.

"నిజంగా నాకీ సమయంలో ఏమనిపిస్తోందో తెలుసా కిరణ్ ? నా మనసును ఆవరించుకునివున్న దిగుళ్ళు, భయాలు అదిగో ఆ నీలాకాశంలో మబ్బుల్లా తేలిపోతున్నట్లున్నాయి. నా మనసు రెక్కలు వచ్చిన పక్షిలా ఆ ఆకాశంలోకి ఎగిరిపోతు న్నట్లుంది. నేనీ ప్రపంచంలో చేతకానిదాన్నికాదు అన్న భావన కలుగుతోంది. ఈ పార్కులోని ప్రతి మొక్కా, ప్రతి చెట్టూ, ప్రతి పిట్టా 'సంధ్యా! సంధ్యా' అని ఎలుగెత్తి ఆనందంగా పలకరిస్తున్నట్లే ఉంది. నేను ఏనాడూ కనీవినీ ఎరుగని స్వప్నాలు నా కళ్ళముందు కదలాడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రపంచంలో, ఈ సమయంలో, ఈ క్షణంలో నా అంత అదృష్టవంతురాలయిన అమ్మాయి ఇంకెవ్వరూ ఉండరనిపిస్తోంది."

నేను చప్పున చెప్పటం ఆపేసి సిగ్గుపడి పోయాను.

అతను నావైపు రెప్పవాల్చకుండా విస్మయంతో చూస్తున్నాడు. తర్వాత నా ముక్కుపట్టి ఊపుతూ,

"సంధ్యా! నువ్వు నిజంగా, ఏ రచయిత్రివో, ఏ కవయిత్రివో కావాల్సినదానివి. నిజంగా నీ మనసు పుస్తకంలా నా ముందు పరిచేశావు తెలుసా ?" అన్నాడు

"అచ్ఛా" నేను చిరుకోపంగా అన్నాను.

అతను ఫక్కున నవ్వాడు. అతను ఎంత చక్కగా నవ్వుతాడు.

అతను ఏదో చెబుతున్నాడు. నేను వింటున్నాను. చీకటి పడిపోయింది. వెన్నెల చెట్ల సందుల్లోనుండి అతని మొహంమీద పడుతోంది.

"ఇక వెళదాం" అన్నాను.

"అవును. చీకటి పడిపోయింది కదూ" అన్నాడు.

"తమరు లేవండి సర్" వినయంగా అన్నాను. "జీ హుజూర్" అన్నాడు. అంటూనే అతను రెండుచేతులు నా మెడచుట్టూవేసి నా తలవంచి నా నుదుటిని సున్నితంగా తాకి ఒదిలేశాడు.

"ఏయ్ తప్పు! తప్పు" అని నేనంటున్నా అతను వినలేదు.

ఇద్దరం లేచి నిలబడ్డాము. అతని చేతిలో నా చెయ్యి వెచ్చగా ఉంది. అది వింత హాయిని కలిగిస్తోంది నాకు అతను స్కూటర్ స్టార్ట్‌చేశాడు. నేను వెనక కూర్చున్నాను. జన సమ్మర్దంగల రోడ్డుమీద నెమ్మదిగా పోతోంది స్కూటర్ ఎప్పటిలా పరుగులు తీయటంలేదు.

"ఏయ్! స్పీడుగా పోనివ్వు. నత్తనడక అసలు బాగాలేదు" గోముగా అన్నాను. "ఊహూ! నీకు స్పీడు అంటే భయంగా!"

"నాకేం భయం! నువ్వు తోడున్నావుగా!"

"ఊహూ! స్పీడు పెంచితే త్వరగా ఇల్లు వచ్చేస్తుంది."

నేను ఫక్కున నవ్వి కిరణ్ భుజంమీద చిన్నగ మునిపంటితో కొరికాను.

"ఏయ్ అమ్మాయ్! రేపు పెళ్ళయింతర్వాత నువ్వు నన్నే కొరుక్కుతినేటట్టున్నావు" అతని మాటల్లో చిలిపితనం చిందులు వేసింది.

"ఊ" నేను నవ్వేశాను.

అతను ఎంత చిన్నగా పోనిచ్చినా ఇల్లువచ్చేసింది. నేను దిగాను. అతను చెయ్యిచాచి నా నడుం చుట్టూవేసి — "సంధ్యా! నిన్ను విడిచి వెళ్ళాలంటే దుర్భరంగ ఉందోయ్" అన్నాడు గారంగా.

"అచ్ఛా!" నేను జాలిపడుతున్నట్లుగా అన్నాను

"గుడ్‌నైట్" అన్నాడు కిరణ్ స్కూటర్ తిప్పుకుంటూ.

"స్వీట్ డ్రీమ్స్" నేను నవ్వుతూ చెయ్యూపాను.

(ఇంకా వుంది)

దృష్టి

కళ్లనిండా కలలే ఉంటాయి.
చిరుగరిక మీద దొర్లుతూ
గాల్లో డైకొడుతూ రాజాగా కదులుతూ
తూనీగలే అన్నీ —
లేత చేతుల్నిండా పూలే —
కళ్లనిండా కలలే —
కళ్లనిండా కన్నీళ్లే ఉంటాయి.
ఎవరో రాయిలా తగిలి
చేతిలోని గ్లాసుపగిలి
అడుగులన్నిటా నెత్తురే —
మనుషులందరూ ముళ్లే —
కళ్లనిండా కన్నీళ్లే —
కళ్లనిండా కలతలే ఉంటాయి.
గుండెమీద కూచుని
బెండు వొలుస్తూ అరుస్తూ
వడ్లపిట్టలే అన్నీ —
గడిగడికీ విరిగిపడే మేఘాలే —
కళ్లనిండా కలతలే —
కళ్లనిండా కత్తులే మొలుస్తాయి.
వానిన పొలాల్నిండా
వాగళ్లు రాసే నినాదాలే అన్నీ —
చెట్లమీద రెపరెపలాడిన పకులే
పల్లెలంతటా —
మండుతూనే చూపులన్నీ మాటలన్నీ చర్యలన్నీ ..

— నందివి సిద్ధారెడ్డి



నా ప్రపంచం వికసించింది
...దాన్ని పెంచి పోషిస్తోంది జై కిసాన్

జైకిసాన్ మీ పంటలను పెంచి పోషిస్తుంది, మీ కలల్ని నిజమని నిరూపిస్తుంది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గల జైకిసాన్ శక్తివంతమైన ఎరువులు భూమిలో వెంటనే కరిగి మీ పంటలకు అపారమైన శక్తినీ, తక్షణమైన పెరుగుదలనూ చేకూరుస్తాయి. మీ పైర్లతోపాటే మీ భాగ్యంకూడా వికసిస్తుంది ...మీకు హెచ్చు దిగుబడినీ, దాంతోపాటు హెచ్చు సంపదనూ ఇస్తుంది జైకిసాన్. గుర్తుంచుకోండి, ప్రతి పంటకు, ప్రతి భూమికి అవసరానికి తగిన పాళ్లలో వేయడానికి జైకిసాన్ ఎరువు ఉంది. జైకిసాన్ ఎరువుల విస్తృతమైన శ్రేణిలోంచి మీరు మీకు కావలసినదాన్ని ఎంచుకోవచ్చు.

జై కిసాన్ యూరియా 46.4% నత్రజని అతి తెల్లటిది, అతి స్వచ్ఛమైనది, అతి శక్తివంతమైనది. దీనిలో బైయూరేట్ పాలు అతి తక్కువ (0.5% కంటే తక్కువ). అంచేత ఆకుల మీద పిచికారి చేయడానికి సురక్షితమైనది. అన్ని పంటలకూ భూమిమీద పై చల్లుగా అనువైన ఎరువు.

జై కిసాన్ యూరంఫాస్ 28:28:0 అత్యధికంగా నత్రజనీ, ఫాస్ఫేటూ సమానమైన పాళ్లలో గల శక్తివంతమైన ఎరువు. దాదాపు పూర్తిగా నీటిలో కరుగుతుంది. దీనిలోని రెండు పోషక పదార్థాలూ కూడా ఒకే సమయంలో భూమిలో కరిగి పెరుగుతున్న పంటకు అందుబాటులో ఉంటాయి.

జై కిసాన్ సంపూర్ణ 19:19:19 అతి చిక్కనైన కాంప్లెక్స్ ఎరువు. దీనిలో నత్రజని, ఫాస్ఫేటు, పొటాష్‌లు సమానమైన పాళ్లలో ఉన్నాయి. దాదాపు పూర్తిగా నీటిలో కరిగే ఈ ఎరువులో 57% పోషక పదార్థాలున్నాయి. అవన్నీ ఒకే సమయంలో భూమిలో కరిగి పంట వాటిని సులభంగా గ్రహించడానికి వీలు పడుతుంది. పొటాష్ లోపం గల భూములకు జైకిసాన్ సంపూర్ణ ప్రత్యేకించి లాభదాయకమైనది.

జైకిసాన్ యూరంఫాస్, సంపూర్ణ ముఖ్యంగా అధిక దిగుబడి రకపు వరి, చెరకు, కాయగూరలు, పత్తి, జొన్న, గోధుమ మొదలైన పంటలకు బాగా అనువైనవి. అంతేకాదు, కాఫీ, తేయాకు లాంటి తోట పంటలకూ, మామిడి, కమలా, నారింజ, అరటి మొదలైన పండ్ల తోటలకూ కూడా ఎంతో అనువైనవి.

జై కిసాన్ సౌభాగ్య 14:35:14 నత్రజని, పొటాష్‌లు దీనిలో సమానమైన (ఒక్కొక్కటి 14%) పాళ్లలో ఉన్నాయి. పైగా 35% ఫాస్ఫేటు కూడా ఉంది—అంటే మొత్తం 63% పోషక పదార్థాలు ఉన్నాయన్నమాట. ఫాస్ఫేటు హెచ్చుగా ఉండటం వల్ల జైకిసాన్ సౌభాగ్య ముఖ్యంగా వేరుశనగ, ఇతర నూనె గింజల పంటలకూ, పప్పు దినుసుల పంటలకూ బాగా అనువైనది. దుంపజాతి పంటలైన బంగాళాదుంప (ఆలుగడ్డ), పసుపు, కందమూలం, ఉల్లి మొదలైనవాటికి కూడా ఎంతో మంచిది. చెరకు, పత్తి పంటలకూ, ఏలకులు మొదలైన తోట పంటలకూ కూడా ఉపయోగకరమైనది.

జై కిసాన్ డయంఫాస్ 18:46:0 డయంఫాస్ 18:46:0 లో 18% నత్రజని, 46% ఫాస్ఫేటు ఉన్నాయి. అత్యధికంగా పాళ్లు కలిగిన కాంప్లెక్స్ ఎరువు అయినందువల్ల తక్కువ పరిమాణంలో వేస్తే చాలు. అంచేత ఖర్చుకూడా చాలా తక్కువ. ఈ ఎరువు ప్రత్యేకించి, హెచ్చుగా ఫాస్ఫేట్ కావలసిన పంటలకు అంటే వేరుశనగ, పప్పు దినుసులు, నూనె గింజలు మొదలైన వాటికి, పసుపులాంటి దుంపజాతి పంటలకూ అనువైనది. చెరకు, పత్తి పంటలకు కూడా మంచిది.

జై కిసాన్ ఎరువులు-అత్యంత శక్తికీ, సత్వర పెరుగుదలకూ




జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: కర్నూలు, సికింద్రాబాద్, బెంగుళూరు, హుబ్లి, కొంకణ్, నాగపూర్, పూనా.
మీ జైకిసాన్ ఎరువుల్ని జువారి వారి పసుపు పచ్చ దుకాణాల్లో కొనుక్కోండి.





లింటాస్-ZUA.90-203B TL



సినిమా


— జి.వి.జి.

దాసరి – ఎ. ఎన్. ఆర్. ల తాజా చిత్రాలు

కొడాలి బోసుబాబు నిర్మించే వీరరాణి ఎంటర్‌ప్రైసెస్ "ప్రేమకు మాంగల్యం" చిత్రం చివరి షెడ్యూల్ నవంబర్ 16 నుంచి 22 వరకు అన్నపూర్ణా స్టూడియోస్‌లో జరిగింది. ఎ. ఎన్. ఆర్., లక్ష్మి, జయసుధ, రంగనాథ్ గుమ్మడి, రావు గోపాలరావు పాల్గొన్నారు. జనవరిలో విడుదలవుతుంది.

తారకప్రభు ఫిలిమ్స్ "మేఘసందేశం" చివరి షెడ్యూల్ నవంబర్ 24 నుంచి 30 వరకు హంపీలో జరుగుతుందని; ఎ. ఎన్. ఆర్., జయసుధ జయప్రదలపై పాటలు చిత్రీకరింపబడతాయని దాసరి తెలిపారు.

'బంగారు భూమి'లో సారథి, రావుగోపాలరావు, కృష్ణ ↔ 'అనురాగ దేవత'లో రామారావు, జయసుధ



చిత్రాల పేర్లు

ఎ.ఎన్.ఆర్. హీరోగా దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో కొడాలి బోసుబాబు నిర్మించే పిరదాణి ఎంటర్‌ప్రైసెస్ చిత్రం "ప్రేమకు మాంగల్యం".

కృష్ణ హీరోగా వి. మధుసూదనరావు దర్శకత్వంలో చరిత చిత్ర సమర్పించే "జగన్నాధ రథచక్రాలు" చిత్రాన్ని వి. ఎం. డి. ప్రొడక్షన్స్ పతాకంలో విష్ణుప్రసాద్ శర్మ నిర్మిస్తున్నారు.

జంధ్యాల రచన, దర్శకత్వ బాధ్యతలు వహించే కాంతి ఫిలిమ్స్ చిత్రం "మగాడా! మొగుడివికాకు". ఈ చిత్రంలో వేటూరి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం కూడా నటిస్తున్నారు.

శోభన్‌బాబు హీరోగా ఎస్. రవీంద్రరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో నవంబర్ 2వ సెట్స్‌కు వెళ్లిన అభినయ ఆర్ట్ క్రియేషన్స్ చిత్రం "వంశ గౌరవం".

వేజెళ్ళ సత్యనారాయణ దర్శకత్వంలో ఎస్. కృష్ణంరాజు నిర్మించే రూబీ మూవీస్ చిత్రానికి "మరో మలుపు" అని పేరు పెట్టారు.

బయస్కోప్!


★ 1931 లో తొలి వాక్చిత్రం "ఆలమ్ ఆరా"ను దక్షిణ భారతంలో ప్రదర్శించిన మొట్టమొదటి ఆపరేటర్ టి. ఎస్. మహదేవ్. ఈయన 'సెలెక్ట్ టూరింగ్ టాకీస్' పేరున ఒక ప్రొజెక్టర్, ఆంప్లిఫయర్, స్పీకర్ తీసుకొని ట్రెయిన్‌లో బయలుదేరేవాడు. రైల్వేవారు ఈయన లగ్గేజీని ఉచితంగా అనుమతించడమేకాక అప్పటి ఇంటర్ క్లాస్ టిక్కెట్‌తో సెకెండ్ క్లాస్‌లో ప్రయాణం చేసే సదుపాయాలు కలిగించారు. ఇక, ఈయన ఏ స్టేషన్‌లో దిగినా అక్కడి ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చేవారు. "టాకీ మనిషి వచ్చారు! టాకీ మనిషి వచ్చారు!" అంటూ జనం ఈయన చుట్టూ మూగి, బ్రహ్మరథం పట్టేవారు.

నెల్లూరు వినాయక సినిమాలో ఆ చిత్రాన్ని ప్రదర్శిస్తున్నప్పుడు ఒక పెద్దమనిషి "సౌండ్ ఎక్కడ్నుంచి వస్తోంది? ఎలా వస్తోంది?" అని కుతూహలంతో అడిగాడు. ఫిలిమ్ పక్కనున్న గీతలు చూపించి, "ఇవి రికార్డయిన ధ్వనులు. ఫిలిమ్ ప్రొజెక్టర్‌లో తిరుగుతున్నప్పుడు..." అంటూ మహదేవ్ పూర్తిగా వివరించేలోగా ఆ పెద్దమనిషి "ఇది ఎంతైనా మెచ్చుకోవలసిన విషయం. కాని, హిందీ భాషకు బదులు తెలుగులో వినిపించేలా మానవ మేధ ఎప్పుడు పెరుగుతుంది?" అని అమాయకంగా అడిగాడట.

★ తొలి కన్నడ చిత్రం "సతీసులోచన" (1934) స్వర్గీయ వై. వి. రావు దర్శకత్వం వహించడమేకాక లక్ష్మణుని పాత్ర కూడా ధరించారు.

★ తొలి మలయాళ చిత్రం "బాలన్". మోడరన్ థియేటర్స్ టి. ఆర్. సుందరం 1938 లో నిర్మించారు.

'బంగారు కానుక'లో శ్రీదేవి, నాగేశ్వరరావు



శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర

"వచ్చే మే 28 న నా షష్ట్యబ్ది సంవత్సర సందర్భంలో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు ఎన్. టి. ఆర్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతోపాటు ప్రధాన పాత్ర నిర్వహించే రామకృష్ణ సినీ స్టూడియోస్‌వారి పై భారీ చారిత్రాత్మక చిత్రానికి అక్టోబర్ 24 నుంచి 29 వరకు 'వేమన' పాత్రపై ఒక పాటను చిత్రీకరించడంతో 6వ షెడ్యూల్ ముగిసింది. బ్రహ్మేంద్రస్వామి కులమత వర్గ రాహిత్య దృష్టి, సమతావాదం తమ చిత్రంలో ప్రధానంగా ప్రస్ఫుటీకరించడం జరిగిందన్నారు ఎన్.టి.ఆర్. బ్రహ్మేంద్రస్వామి మానవతావాది. సంఘ సంస్కర్త. శంకరాచార్యులు, రామానుజాచార్యులు, గౌతమబుద్ధుడు, వేమన కోవలోకి చెందిన మహామనీషి గనుక ఆయన జీవితం తెలుసుకునేముందు పై నలుగురి జీవిత లక్ష్యాలైన ఆధ్యాత్మిక చింతన, విశిష్టాద్వైతం, అహింసా సిద్ధాంతం, కులమతవర్గ రాహిత్యం రెండున్నర రీళ్ళలో వివరించడం జరిగిందన్నారు. తను సేకరించిన 1400 వేమన పద్యాలలోంచి కులమత దైవ గురుభక్తి నిర్వచనాత్మకమైన అయిదు పద్యాలను చిత్రీకరించామన్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఇంకా బాలకృష్ణ, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, ముక్కామల, రాళ్ళపల్లి, కాశీనాథ్ తాతా, చలపతిరావు, రతి, కాంచన, ప్రభ, కవిత, దేవిక, రాజ్యలక్ష్మి, జానకి, అన్నపూర్ణ, బుష్యేంద్రమణి పాత్రధారులు. కొండవీటి వెంకటకవి సంభాషణాకర్త.



'బొబ్బిలి పులి'లో శ్రీదేవి, అంబిక

పి. నారాయణరెడ్డి, కొసరాజు గీతాలకు సుసర్ల దక్షిణామూర్తి బాణీలు కూర్చారు. మోహన్‌కృష్ణ ఛాయాగ్రాహకుడు. నందమూరి హరికృష్ణ నిర్మాత.

తల్లీ కొడుకుల అనుబంధంలో జయ కృష్ణల అనురాగం

పార్కు ... ఒకచోట కొందరు యువతులు ఆడుకుంటున్నారు. కాస్త దూరంలో జయ (జయప్రద) ఏదో నవల చదువుతూ కూర్చొనుంది. ఇంతలో కృష్ణ (కృష్ణంరాజు) "హలో!" అంటూ వచ్చాడు. జయ ముఖం వికసించింది.

"రోడ్డుమీద మీ బస్సు కనిపించింది. మీరు మీ స్నేహితురాళ్ళ నుంచి దూరంగా — ఒంటరిగా కనిపిస్తారని ఊహించాను. నా ఊహ నిజమైంది చూశారా ?" అంటూ కృష్ణ కూర్చొని, "బై ది బై ... ఏం చదువుతున్నారు ?" అన్నాడు.

"బి. యె పూర్తి చేశాను ... మీరు ?" అంది జయ.

"ఎం.ఎ పాసయి, ఘోరమైన తప్పుచేశాను, జయగారూ ! చిన్నప్పుడు 'డిగ్రీలు ఎందుకురా — నాలుక గీసుకోటానికా ?' అనేవారు. ఇప్పుడు నాలుక గీసుకోటానికి కూడా పనికిరావు ఆ పచ్చని కాగితాలు."

"ఎన్నాళ్ళనుండిలా పాడుతున్నారు మీరు ?"

"ఇహ నాకు ఉద్యోగం రాదని తెలుసుకున్న రోజునుండి. చిన్నప్పుడు సరదాకోసం పాడేవాడ్ని. ఇప్పుడు సంపాదన కోసం పాడుతున్నాను."

ఇద్దరూ నవ్వుకున్నారు.

దూరంగా ఆట పూర్తవడంతో జయ స్నేహితురాండ్రు రాసాగారు. అది గమనించిన కృష్ణ "మీ ఫ్రెండ్స్ వచ్చేస్తున్నారు. ఏమిటో — మిమ్మల్ని చూస్తుంటే చాలా కాలంగా పరిచయం ఉన్నట్లనిపిస్తోంది. ఈఫ్ యు డోన్ట్ మైన్డ్ రేపు మీరుండే చోటికొచ్చి మిమ్మల్ని కలుస్తాను. ఎక్కడ దిగుతారు మీరు ?" అన్నాడు.

"హోటల్ బృందావన్," అంది జయ.

భారంగా అంగలేస్తూ కృష్ణ బయలుదేరాడు. అతని వంకే చూస్తుండిపోయింది జయ.


కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో పింజల నాగేశ్వరరావు సమర్పించే "తల్లీ కొడుకుల అనుబంధం" చిత్రంలో కె.ఆర్. విజయ, జగ్గయ్య, సత్యనారాయణ, ప్రసాద్‌బాబు, రాజ్యలక్ష్మి, మమత, సూర్యకాంతం ఇతర పాత్రధారులు. ఆర్. ఎం. సుబ్రమణియన్ నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ మొదటివారంలో విడుదలవుతుంది.



'సుబ్బారావుకి కోపం వచ్చింది'లో నారాయణరావు, మేనక

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

"రెండవ, మూడవ షెడ్యూల్స్ డిసెంబర్, జనవరి నెలల్లో ప్రతి నెలా 11 నుంచి 22 వరకు జరుగుతాయి. చివరి షెడ్యూల్ ఫిబ్రవరి 20 నుండి మార్చి 5 వరకు జరుగుతుంది," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో టి. త్రివిక్రమరావు నిర్మించే చిత్రం తొలి షెడ్యూల్ నవంబర్ 11 నుంచి 20 వరకు జరిగింది. ఎన్. టి. ఆర్., శ్రీదేవి, శ్రీధర్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, నాగేష్, అల్లు రామలింగయ్య, రాజా, శారద, జయంతి, రాజ్యలక్ష్మి, అరుణ పాత్రధారులు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, భాస్కరరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు, సలీం, కోటేశ్వరరావు, శేఖర్, పట్టాభి, ప్రమోద్‌కుమార్, టి. ప్రద్యుమ్నరావు తెరవెనుక కృషి చేస్తున్నారు.


కె.సి. శేఖర్‌బాబు
సమర్పించు
నాగార్జున ప్రొడక్షన్స్
పక్కింటి అమ్మాయి
ఈస్ట్‌మన్ కలర్
ఎ. సారథి * కె. వాసు
చక్రవర్తి • సత్యానంద్ • ఎస్. గోపాలరెడ్డి • నాయని మహేశ్వరరావు
నైజాం: శ్రీ సాయికృష్ణ సీడెడ్: భాస్కర్ పిక్చర్స్
SAI KRISHNA ADS





'పుణ్యభూమి కళ్ళు తెరిచింది'లో దేవదాస్ కనకాల

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

శ్రీదేవి లక్ష్మి క్రియేషన్స్ "సూర్యగ్రహణం", జనశ్రేణి ఫిలిమ్స్ "పోలేరమ్మ, కీర్తి", స్వర్ణాలయా సిల్వర్ స్క్రీన్ "రాగంలేని తాళాలు", అనిల్ ప్రొడక్షన్స్ "అభివందనం", పద్మావతీ ఫిలిమ్స్ "తోడికోడళ్ళ సవాల్", మహేశ్వరీ మూవీస్ "పసిడి రాసులు", రాఘవేంద్ర ఎంటర్‌ప్రైజెస్ "ఆకలి", వంశీకృష్ణా మూవీస్ "అక్షింతలు", వెంకటకృష్ణా ఫిలిమ్స్ "అమ్మకి అపనింద", త్రిశూల్ ఇంటర్నేషనల్ "అర్చన", మెర్సీ ఇంటర్నేషనల్ "బంగారు గని", ప్రజా చిత్ర "చక్రబంధం", వీరరాణి ఎంటర్‌ప్రైజెస్ "చెంగిజ్‌ఖాన్", నళినీ సినీ ఆర్ట్ క్రియేషన్స్ "దైవలీలలు", చిత్ర ఇంటర్నేషనల్ "దొరతనం మాకొద్దు", రవీంద్ర ఆర్ట్ క్రియేషన్స్ "ఇద్దరు కొడుకులు", యూనివర్సల్ ప్రొడక్షన్స్ "కాలయముడు", శ్రీ వినయలక్ష్మి ప్రొడక్షన్స్ "లీడర్", సూర్యోదయా ఆర్ట్ థియేటర్ "మరో పర్ణశాల", శ్రీ విఘ్నేశ్వరా సినీ ఆర్ట్ క్రియేషన్స్ "మొనగాడి మొగుడు – దసరా పండగ", విజయ ఆర్ట్ క్రియేషన్స్ "నిశ్శబ్ద సంగీతం", చిన్నికృష్ణా సినీ ఆర్ట్స్ "నటరత్న", కె. కె. సినీ క్రియేషన్స్ "ప్రేమిస్తే ఏమౌతుంది?", చిత్ర విజేతా ఇంటర్నేషనల్ "రాజీ", విజయ ఆర్ట్ క్రియేషన్స్ "రాగ తరంగాలు", రోహిణీ పిక్చర్స్ "శ్రీకృష్ణ లీల".


కృష్ణశ్రీ క్రియేషన్స్


"జనవరిలో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. ఉగాది నాడు షూటింగ్ మొదలెట్టాం," అన్నారు కె. ఎస్. రామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో జె. మదనగోపాల రావు, బి. శ్రీరాములు, సి. హెచ్. చందు నిర్మించే చిత్రానికి మాదిరెడ్డి సులోచన నవల "అగ్నిపరీక్ష" ఆధారం. డి. వి. నరసరాజు సంభాషణలు రాస్తున్నారు. కృష్ణ, శ్రీదేవి నాయకానాయికలు.

రాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

"వచ్చే సంవత్సరం మేలో పాటల రికార్డింగ్, జూన్ నుంచి షూటింగ్," అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో ఎన్. రామలింగేశ్వరరావు నిర్మించే రాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ తొలి చిత్రంలో కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలు. నందిగం దేవీప్రసాద్ సమర్పిస్తారీ చిత్రాన్ని. ★

'కిరాయి రౌడీలు'లో ఒక దృశ్యం






A DASHING MOVIE WITH A TOUCH OF CLASS
శ్రీ క్రాంతి చిత్ర
కిరాయి రౌడీలు
DARE DEVILS COMING IN DECEMBER
నిర్మాత క్రాంతికుమార్
దర్శకత్వం ఎ.కోదండరామిరెడ్డి
సంగీతం చక్రవర్తి
మాటలు సత్యానంద్
కెమెరా వెంకట్
THARAKAPRABHA ADS.
వియంసి • ఎస్ ఎన్ ఎ పి



ఇంక ఆగక్కర్లేదు
Binaca Top toothpaste
మీరు కోరుకునే
బినాకా టాప్ తిరిగి వచ్చేసింది
గుర్తుంచుకోండి, బినాకా టాప్
లోగల ప్రత్యేకమైన, వంచే
పదార్థం తక్షణం నోటిలోని మూల
మూలకూ పాకి, పిప్పి పళ్ళుగా చేసే
సూక్ష్మ క్రిములను తుదముట్టించి,
నోటిలోని చెడు శ్వాసను నిరోధిస్తూ
మీకు అనుభవంలోకి వచ్చే తాజా
దనాన్ని యిస్తుంది — ఎప్పుడూ.
FRESHNESS YOU CAN FEEL
Binaca Top toothpaste
బినాకా టాప్ టూత్‌పేస్ట్
మీకు సంపూర్ణ నోటి రక్షణనిస్తుంది
ARMS-CBT-3-143-TL




హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది...

అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదలగొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్ని మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్, రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతీ ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదుకు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక ?



ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 220-203 TL



ఎరుపు పువ్వులున్న ఊదారంగు పావడా అంచులు, పసుపు పూసిన లేత పాదాలపై అందంగా చిందులు వేస్తున్నాయి! సన్నని నడుమును కౌగలించుకుని వయసులోని సొగసులను కప్పినట్టే కప్పుతూ మరింత అందాన్ని వెదజల్లుతున్నాది తెల్లని పయట! పసుపు వన్నె శరీరంపైన తన నీడ పరుస్తూ వింత అందాలను సంతరింప జేస్తూన్నది ఎఱ్ఱని జాకెట్టు!



నడుమున బిందె పెట్టుకుని రెండడుగులు వేసి ఒకసారి తలఎత్తి పైకి చూసిందా జవ్వని !

అరుణకిరణుడు చరమాద్రికి ఒరిగిపోతున్నాడు! సంధ్యాదేవి వయ్యారంగా కట్టుకున్న చీరెకుచ్చెళ్ళు అందంగా దిద్దుకుని పయట సవరించుకుంటున్నాది !

ఆ లేత సాయంకాలంలో నిశ్చలంగా ఉన్న ఆ చెఱువు నీటిలో కనిపిస్తూ, ఆహ్లాదాన్ని పంచుతూన్న నీలినీలి మబ్బులను చూస్తూ, పరవశించిందా కన్నె హృదయం !

బిందెతో నీళ్ళు నింపి నడుమున పెట్టుకున్నది! కుడిచేతితో పావడాని కొద్దిగా పైకెత్తి, మెట్లెక్కి పైకి వస్తున్నాది – 'తార !'

అందమైన ఆడపిల్ల కనిపిస్తే కనిపించని దేవతలకు కూడా మోజు కలుగుతుంది కాబోలు ! ఆమె ముంగురులను రేపి వాటితో సరాగాలాడుతున్నాడు వాయుదేవుడు !

కంటి కొసలలో చిక్కుకుని దారి కన్పించకుండా చేస్తున్న ముంగురులను కుడిచేతితో వెనక్కు నెట్టుకుంటూ ముందరకు అడుగులు వేసింది తార !

ఇంటి మెట్లెక్కుతున్నాది.

ప్రక్కగా కట్టివున్న గేదెలముందు గడ్డి దులుపుతూన్న పార్వతమ్మ తారను చూస్తూనే ముసిముసిగా నవ్వుతూ మురిపెంగా అన్నది "ఏమే, పెద్దమ్మడూ ! మీ ఆయనొచ్చాడు చూసావా ?"

నొసలు చిట్లించింది తార. అప్రయత్నంగానే ఆమె నోటినుండి "ఛీ ! పో, పెద్దమ్మా !" అనే మాటలు వెలువడినాయి ! త్వరగా అడుగులువేసి లోపలకు వెళ్ళిపోయింది.

పల్లెటూరి పడుచుల హృదయాల్లోని భావాలు – ఇనప్పెట్టెల్లో ఉన్నంత భద్రంగా దాక్కుని ఉంటాయి !

ఆ భావాలు బయటకురావు ! రాకూడదు కూడాను !

తల్లి, తండ్రీ, తాత, అత్త, ఇరుగూ, పొరుగూ – అందరూ కలిసి 'ఇదిగో ! నీవు ఈ పనిని చేయాలి !' అని అంటే – ఆ పనిని అలాగే చేయాలి.

పని చేయుటమైనా అంతే !

కూర తినటమైనా అంతే !

బట్టలు వేసుకోవటమైనా అంతే !

పెళ్ళి చేసుకోవటమైనా అంతే !

నాగరికత చిలవలు, పలవలుగా పెరిగిపోయి స్త్రీ స్వాతంత్ర్యం అంటూ ప్రతి గొంతుకా చించుకుంటూ ఉన్న ఈ రోజుల్లోకూడా ఇంకా అలాటి వ్యక్తులుండి, అలాటి సంఘటనలు జరుగుతూ ఉంటే – ఇంక నలభై సంవత్సరాల క్రితం సంగతిని గూర్చి ఆలోచించ నవసరమేలేదు !

తార చదువుకోనిది కాదు ! డబ్బు లేనిది కాదు ! అందవికారి అంతకన్నా కాదు ! అన్నీ ఉన్నాకూడా కొండపల్లి బొమ్మలాగా పెద్దల మాటకు తల ఊగించిందంటే... అది – ఆమెకు వ్యక్తిత్వం లేదని అర్థంకాదు !

కేవలం ఆనాటి సమాజపు కట్టుబాట్లు అలా ఉండేవి ! అంతే !

అపుడుకూడా అందరిలోకీ తార కొంచెం ముందు అడుగులోనే ఉంది అన్పించేది ! పదిమందితోనూ 'బంగారు బొమ్మ' అనిపించుకుంటూ, వినయ విధేయతలతో, పెద్దలపట్ల అణకువతో ప్రవర్తించే తార – తండ్రికి ముద్దుబిడ్డ !

'సహజంగా పెద్ద బిడ్డపైన తండ్రికీ, చిన్న బిడ్డపైన తల్లికీ మక్కువ ఎక్కువ!' అంటారు. అది అందరి పట్ల నిజమో, కాదో తెలియదుగానీ రాఘవయ్యగారి విషయంలో మాత్రం అది అక్షరాలా నిజం!

ఆయనకు పెద్దకూతురు తార అంటే ప్రాణంతో సమానం! ప్రతితండ్రికీ ప్రతిబిడ్డా ప్రాణంతో సమానమే అనుకుంటే—మరి రాఘవయ్యగారికి తారపైన ఉండే మమకారాన్ని పోల్చటానికి ఈ భాష చాలదు!

పైగా తార తర్వాత పిల్ల సరళ. ఆమె అతి బద్ధకస్తురాలు. 'సరళ' అనిపేరుపెట్టినందుకుగాను పూర్తి విరుద్ధంగా ప్రవర్తించేది.

తార ఎంత శుభ్రతో — సరళ అంత మడ్డిగా ఉండేది. తారలో ఎంత వినయముందో — సరళది అంత గడుసు స్వభావం.

తార నెమ్మదిగా, సున్నితంగా మాట్లాడితే - సరళ దుడుకుగానూ, కసిరినట్లుగానూ మాట్లాడేది!

ఇలాగ పోలుస్తూంటే — ఎంతో తేడా కనిపిస్తుంది. ఆ తేడా ఎంతటిది అంటే — రాను రానూ రాఘవయ్యగారి మనసులో తార కొండంత స్థానాన్ని ఆక్రమించుకోవటానికీ, సరళను చూసి చిరాకుపడిపోవటానికీ కూడా ఆమె ప్రవర్తనే కారణం.

సరళ తర్వాత రామారావు. రామారావుది అదొక రకమైన స్వభావం. తను, తన పనులూ, తన విషయాలూ తప్ప ఇతరత్రా ఏమీ అతనికి అక్కర్లేదు. అంత చిన్న వయస్సులోనించీ రాకూడని స్వార్థం అతనిలో బాగా జీర్ణించుకుపోయింది.

ఆ తర్వాతవాడు రామ్మోహన్! మోహన్ తర్వాతవాడు చంద్రం! ఇంకా 'ఇదీ వీరి స్వభావం!' అని నిర్ధారణ చేయలేని వయసు! ఆ వయసులో కూడా ప్రతిదానికీ చిరాకుపడుతూ తిట్టే చిన్నక్క కన్నా, ఏం జరిగినా నవ్వుతూ వెన్నుమీద తట్టే పెద్దక్క అంటే చాలా ఇష్టంగా ఉండేవారు!

ఈ పిల్లలందరికూ తల్లి — రాఘవయ్యగారి భార్య — నాగరత్నం! ఆమెది ఒక వింత స్వభావం! ఆమెకు ఎవరిమీద ఎపుడు, ఎందుకు ప్రేమ పుడుతుందో ఎవరకూ తెలిసేది కాదు! మిగిలిన కుటుంబ సభ్యులకూడా తెలుసుకోవటానికి ఎపుడూ ప్రయత్నం చేసేవారుకాదు! ఎందుకంటే వాళ్ళు తెలుసుకొనేలోపునే నాగరత్నమ్మగారి మనసులోంచీ ఆ వ్యక్తి రూపం మాయమయ్యేది! ఎందుకు ఆమెకు కోపమొచ్చిందో, ఎందుకు తిడుతున్నాదో కూడ మళ్ళీ ఎవరకూ తెలిసేదికాదు!

వాన రాకడా, ప్రాణం పోకడా ఎవరికీ తెలియదు అంటారు! అంతేకాదు, మనుషుల మనస్తత్వాలు కూడా అర్థంకావు! అందునా నాగరత్నంలాటివాళ్ళు—చెప్పనవసరంలేదు!

ఇవ్వాళ 'మంచివాడు' అని పొగడబడ్డవాడినే—రేపు 'వాడి అమ్మకడుపు మాడిపోనూ' అంటూ ఆరంభించేది!

అది ఆమె అలవాటు!

అంతే!

ఆమె మనసులో ఏమి అనుకుంటే అదే సరయినది అనుకుంటుంది!

తొలి విన్నపం!

పాఠకులకు నమస్కారం!

ఈ కథాకాలం ఈనాటిది కాదు! ఇందులో ఎక్కువ భాగం 1942 నుండి 1950 వరకూ జరిగిన అంశాలే కనిపిస్తాయి! కాని, నేను పుట్టినది 1947. అందువలన -- ధైర్యంచేసి నేను వ్రాసిన ఈ నవలలో ఏవైనా పొరపాటులు దొర్లి ఉండవచ్చు! కనుక అలాటి తప్పులేవైనా ఉంటే సహృదయతతో నన్ను క్షమించమని వేడుకుంటున్నాను. అంతేకాకుండా మీకు కలిగిన సందేహాలను మీలోనే దాచుకోకుండా దయచేసి నాకు కూడా తెలుపమని కోరుకుంటున్నాను.

ఈ నవలలో అనేక పాత్రలు పరిచయమవుతాయి! అవి ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కాదు! ఇందులో 'వెంకటరత్నం' పాత్ర ఒక్కటే నిజం! మిగిలినవన్నీ సన్నివేశాలకనుగుణంగా, కథకు తగినట్లుగా వ్రాసినవే గానీ మరొకటి కాదు! ఒకవేళ ఎవరి మనసుకైనా కష్టం కలిగిస్తే దయచేసి క్షమించవలసినదిగా కోరుకుంటున్నాను.

నమస్తే

—శ్రీమతి హాజరా

తార

ఆమెకు ఒక తమ్ముడున్నాడు. ఎర్రగా, చురుగ్గా — బాగానే ఉంటాడు. అతనికి పెద్ద కూతురు తార నిచ్చి పెళ్ళిచేసి సంబంధం కలుపుకోవాలని ఆమె ఆశ!

ఆమె కోర్కెను కాదనటానికి రాఘవయ్యగారికి కూడా ఏమీ కారణం కన్పించలేదు.

కుర్రవాడు మంచివాడు! రూపసి! గుణవంతుడు! వెనుక కాస్తోకూస్తో ఆస్తిపాస్తులు కూడా ఉన్నవాడే! పైగా బి. ఏ. చదువుతున్నాడు! తనదగ్గరే ఉండి చదువుతున్నాడు కాబట్టి అతడ్ని గూర్చి ఆయనకు తెలియనిదేమీలేదు! అన్నింటినీ మించి అయినవాడు! అమ్మాయిని బాగా చూసుకుంటాడనే నమ్మకముంది! అందుకనే 'కాదు' అనలేదు రాఘవయ్యగారు.

'పెళ్ళి అంటే పెళ్ళి!'

మొగుడు అంటే మొగుడు!

చిరుచిరు సిగ్గులూ, ముసిముసి నవ్వులూ --

అంతే!

అంతే తెలిసిన తార మదిలో ప్రసాదు అంటే వేరే భావాలేవీ ఉండేవికాదు! కానీ, ప్రసాదు మనసులో తార పట్ల ఒక అభిప్రాయం ఉండేది!

అది — ఒక అందమైన హరివిల్లు!

కాని, ప్రసాద్ కూడా ఒక అతి సాధారణమైన మానవుడు. అందునా ఆవేశపు పొంగులో ఉండే యువక రక్తం! ఆలోచనకన్నా ఆశలవైపుకు మొగ్గే వయసు.

గుడివాడ దగ్గర 'చౌటపల్లి' గ్రామంలోని ఒక సామాన్యమయిన రైతు రాఘవయ్యగారు. బావమరిది ప్రసాద్‌ను తనదగ్గరే ఉంచుకొని చదువు చెప్పిస్తున్నారు. అతడ్ని తీసుకొచ్చేనాడుగానీ, చదువు చెప్పించేనాడుగానీ 'అల్లుడు'గా చేసుకోవాలి అనే ఊహలేదు. కానీ, అతడు పెరిగి పెద్దవాడయ్యాకా, భార్య ఆలోచనలు తెలుసుకున్నాకా, 'తార సుఖపడుతుంది' అని బాగా నిర్ధారించుకున్నాకా మాత్రం ఆయన కూడా ఆ ఆలోచనకు ప్రాణం పోసారు.

ప్రసాద్ — బి.ఏ. బందరులో చదువుతున్నాడు శనివారం వచ్చి ఆదివారం రాత్రికి వెళ్ళిపోయేవాడు. బందరులో ఒక గదిలో ఉండేవాడు. ఆ ఇంటి యజమాని పరశురామయ్యకు నలుగురు ఆడపిల్లలు. డబ్బు, దస్కం అన్నీ ఉన్నాయిగానీ, అందం మాత్రం 'పూర్తి నాస్తి' అనే చెప్పుకోవచ్చు.

అందగాడూ, చాకులాంటి కుర్రాడూ అయిన ప్రసాదు, ఆడపిల్లల తండ్రి అయిన పరశురామయ్య బుర్ర నిండుగా ఉండిపోవటంలో ఆశ్చర్యపడాల్సిన దేమీలేదు.

ఒక శనివారంనాటిరాత్రి—ఎనిమిదిగంటలయ్యుంటుంది. రాఘవయ్యగారు ఇంటికి వచ్చారు.

ఆరుబయట వరుసగా మంచాలువేసి, పక్కలు పరిచారు. చివరగా ఉన్న మంచాలపైన రామ్మోహన్, చంద్రం నిద్రపోతున్నారు. ఆ ప్రక్క ఒక మంచంపైన ప్రసాద్, మరో మంచంపైన రామారావు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆడవాళ్ళు ముగ్గురికీ వరండా పక్కగా పక్కలు వేసారు. అందులో ఒక మంచంపైన ముసుగుపెట్టి నిద్రపోతున్నాది సరళ. వరండా స్థంభాని కానుకుని కూర్చుంది నాగరత్నం. లోపల లాంతరు దగ్గర కూర్చుని తలగడ గలీబుపైన పువ్వులు కుడుతున్నది తార.

"నువ్వెపుడొచ్చావురా?" వరండా చివరగా చెప్పులు ఒదులుతూ కుశలమడిగారు రాఘవయ్యగారు.

"సాయంత్రం వచ్చాను" లేచి సమాధానం చెప్పాడు ప్రసాద్.

"కూర్చో, కూర్చో! బాగా చదువుతున్నావా?"

"ఊఁ - బాగానే చదువుతున్నాను."

"అందరూ భోంచేసారా?" భార్య నుద్దేశించి అడిగారు.

"ఆఁ... అయ్యారు. పెద్దమ్మాయి మాత్రం మీకోసం కాచుక్కూచున్నాది. లోపలకు వెళ్ళండి."

తండ్రికి పీటవేసి, మంచినీళ్ళు పెట్టింది తార.

"నువ్వుకూడా పెట్టేసుకోమ్మా" ఆప్యాయంగా అన్నారు.


"ఇవ్వాళ బజార్లో 'ఘంటసాల' కన్పించాడమ్మా," తండ్రి కంచంలో మరికాస్త కూర వేస్తూన్న తార ఉలిక్కిపడింది.


"ఏమన్నారు నాన్నా?" బెంకుగా అడిగింది.

"ఆయనను మద్రాసునుండి ఏదో సినిమా కంపెనీ పిలిచిందిట. అందువల్ల ఇంకనుండీ చెప్పటానికి వీలుకాదు. ఏమీ అనుకోవద్దు," అన్నాడు.

"హమ్మయ్య!" అనుకుంది తార.

తారకూ, సరళకూ ప్రసిద్ధ సంగీత విద్వాంసులు ఘంటసాల వెంకటేశ్వరరావుగారి దగ్గిర సంగీతం





నేర్పించుతున్నారు రాఘవయ్యగారు. తార ఇట్టే పట్టుకుని అతి సునాయాసంగా ఆలపించేది. తార గొంతులో తను నేర్పిన రాగాలు సుమధురంగా పలుకుతూంటే విని ముగ్ధులయ్యేవారు మాస్టారు.

ఎంత చెప్పినా బుర్ర కెక్కించుకొనేదికాదు సరళ! కోపం వచ్చేది మాస్టారికి. పెన్సిల్ పట్టుకుని వ్రేళ్ళమీద టక్కుటక్కున వేస్తుండేవారు! అలాగే పెన్సిల్‌తో వ్రేళ్ళమీద కొడుతూండగా మూడు రోజుల క్రితం ఒకవాడు చటుక్కున ఆ పెన్సిల్ పట్టుకుంది సరళ.

"మాకు సంగీతం నేర్పమని నీకు జీతమిస్తున్నాడు మా నాన్న. అంతేగానీ ఆడపిల్లల చేతివ్రేళ్ళ మీద కొట్టటానిక్కాదు." భద్రకాళిలాగా అయిపోతున్న సరళను చూసి తెల్లబోయారు మాస్టారు.

నోరు తెరచి ఏదో చెప్పబోయేలోపునే రుసరుసలాడుతూ విసవిసా నడిచి వెళ్ళిపోయింది సరళ.

ఆ సంఘటనకు అటు మాస్టారూ, ఇటు తారా కూడా స్తబ్ధులైపోయారు.

కొంతసేపటికి తేరుకుని చిన్నగా నవ్వారు మాస్టారు. ఆ నవ్వు — ఏడవలేక నవ్వినట్లుగా ఉన్నది! అది గమనించిన తార మనస్సు చివుక్కుమన్నది. సరళపైన చాలా కోపంకూడా వచ్చింది. కానీ, ఏంచేయలేక తల ఒంచుకున్నది.

ఆ సంఘటన జరిగాక ఇంక ఆ మాస్టారు రాలేదు. అసలు — ఆ మరురోజునుంచీ కూడా ఆయన వస్తారో, రారో అనే అనుమానంతోనే ఎదురుచూస్తున్నాది తార.

ఆయన చెప్పిన కారణం నిజమో, కాదోగానీ, ప్రస్తుతం సరళ మూలంగా జరగాల్సిన చిన్న రభస మాత్రం ఆగిపోయింది.

'అది చాలు' అనుకొంటున్నాది తార.

"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు? ఇంక నుండీ సంగీతం ఎవరి దగ్గర నేర్చుకోవాలి — అనా?"

"అబ్బే అదేమీలేదు నాన్నా! ఇంక సంగీతం మానేస్తాలే నాన్నా, ఇంకెవరూ వద్దు! మళ్ళీ అలాంటి మంచి మాస్టారు దొరకటం కూడా చాలా కష్టమే నాన్నా. ఆ మాస్టారు చాలా గొప్పవారవుతారు. ఆయన గొంతులో ఏదో దివ్యశక్తి ఉన్నది."

తార

"అవును! అతనికి మంచి భవిష్యత్తు ఉన్నది!" అన్నారు రాఘవయ్యగారు.

*　　*　　*

ఆదివారం!

ప్రొద్దుట లేస్తూనే చంద్రాన్ని బతిమలాడింది తార — "ఒరేయ్ చంద్రూ! ఇవ్వాళ నాకు కాస్త గోరింటాకు తెచ్చిపెట్టరా" అని అడిగింది.

పళ్ళపొడిని ఎడంచేతి అరచేతిలో వేసుకుంటూ తాపీగా అన్నాడు చంద్రం —

"నాకివ్వాళ 'బొమ్మిడాయిలు' కూరవండి పెడతానంటే గోరింటాకు తెచ్చిపెడతాను."

చంద్రానికి బొమ్మిడాయిల చేపలంటే చాలా ఇష్టం! కానీ, అవి వండటానికి చాలా ఖర్చు అవుతుందని నాగరత్నమ్మ వండదు. రాఘవయ్యగారు అలాంటివి పెద్దగా పట్టించుకోరు. ఆ టైముకు కడుపులోని ఆకలి చల్లారేందుకుగాను ఏదో ఒకటి భార్య పెట్టింది తిని లేవటమేగానీ ... ఇది వండు, అది వండు అని అడగరు.

అప్పుడప్పుడూ ప్రసాద్ ఇంటికి వచ్చినపుడు — తమ్ముడనీ, కాబోయే అల్లుడనీ ఆ రోజు మాత్రం మాంసాహారం వండటానికి ఒప్పుకొంటుంది, నాగరత్నమ్మ. అది కూడా ఖర్చు తక్కువలో అయిపోయే దానికోసం వెతుకుతుంది. అందుకే చంద్రం అంత ఆశగా లంచం అడిగాడు తారను.

సరిగ్గా అదే సమయానికి స్నానం చేయటం కోసం దొడ్లోకి వచ్చారు రాఘవయ్యగారు.

"ఏమిటమ్మా? ఏమిటి, చంద్రం అంటున్నాడు?"

భయం భయంగా చూస్తూ 'ఏం చెప్పొద్దు అన్నట్లుగా సైగ చేశాడు చంద్రం.

మున్పితంగా నవ్వింది తార.

"కాలువదగ్గర బొమ్మిడాయిలు పడుతున్నారట నాన్నా! 'పెద్ద పెద్దవిగా బాగున్నాయక్కా! తీసుకురానా' అని అడుగుతున్నాడు."

"పోనీ, తెప్పించమ్మా! తెప్పించి వండిపెట్టు. ఒరేయ్ చంద్రం — నా జేబులోంచీ ఒక రూపాయ తీసుకునివెళ్ళి మంచివి చూసి కొనుక్కురారా!"

రాఘవయ్యగారు దొడ్లోకి వెళ్ళాక కంఠం తగ్గించి నవ్వుతూ అన్నాడు— "గోరింటాకు తెచ్చి పెడతానులే."

నవ్వుతూ నెత్తిమీద ఒక్కటిచ్చింది తార.

వంట పూర్తిచేసి, భోజనాలకు అన్నీ సిద్ధం చేసింది తార.

స్నానంచేసి వచ్చింది.

నాగరత్నమ్మ చావడిలో కూర్చుని దూదిలో గింజలు తీసి వత్తులు చేస్తున్నాది.

సరళ ప్రక్కింటి పిల్లలతో చింతగింజలు ఆడుతున్నట్లున్నాది.

రామారావు స్నేహితుడి దగ్గరకు వెళ్ళాడు. చంద్రం, రామ్మోహన్ ఇంకా ప్రైవేటునుంచీ రాలేదు.

ప్రసాదు అక్క దగ్గర కూర్చుని ఏవో కబుర్లు చెబుతున్నాడు.

తార జడ వేసుకుని, బొట్టు పెట్టుకుంది తమ్ముడు తెచ్చిన సంచీ క్రిందకువంచీ గోరింటాకులో కాడలు ఏరుతూ కూర్చుంది.

ఇంకా రాఘవయ్యగారు కూడా రాలేదు.

'అమ్మ ఇంట్లోనే ఉందిగా, అందరకూ అన్నాలు అమ్మే పెట్టేస్తుంది. చక్కగా ఇపుడే రుబ్బేసుకుంటే అన్నం తినగానే వేసేసుకోవచ్చు. మళ్ళీ సాయంత్రం పనిటైముకు తీసేయవచ్చు! లేకపోతే రాత్రికి పక్కబట్టలన్నీ ఖరాబైపోతాయి' అనుకొని గబగబా ఆకు కడిగి రోట్లో వేసి రుబ్బుతున్నాది తార.

తారకు గోరింటాకు అంటే చాలా ఇష్టం! లేతచేతులు ఎర్రగా పండి చాలా అందంగా ఉంటాయి! పైగా ఆ వాసనంటే తారకు ఎంతో ఇష్టం! సరళ వేసుకోదు. తార ఒక్కర్తే ఎంతో ఓపిగ్గా రుబ్బుకుని కాళ్ళకూ, ఎడమచేతికీ అందంగా వేసుకుంటుంది. పండిన చేతులనూ, కాళ్ళనూ చూసుకుని చిన్నపిల్లలాగా మురిసిపోతుంది. తండ్రికి చూపించి ఆ చేతులమీద తండ్రితో ముద్దు పెట్టించుకుని తృప్తిపడుతుంది. అంతేకాకుండా అదంతా చూసిన నాగరత్నమ్మ రెండు చీవాట్లు కూడా పెడుతుంది! అప్పటికిగాని ఆ గోరింటాకు మోజు పూర్తికాదు.

సారతీగ ఆకు తుంచి రోట్లోనుండి రుబ్బిన గోరింటాకు తీస్తుండగా రాఘవయ్యగారు వచ్చారు. ఆయన వెనకాలే చంద్రం, రామ్మోహన్‌కూడా వచ్చారు.

గబగబా చేతులు కడుక్కుని, రోట్లో నీళ్ళు పోసి లోపలకు వచ్చింది.

వారికి చాలినంత లభిస్తున్నదని మీరు గట్టిగా చెప్పగలరా?





"మా డాక్టరుగారు హార్లిక్స్‌ను సిఫారసు చేసినప్పటినించి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను.
మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"


చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏవి మంచివో అవి చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు.

అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు.

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్టయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది.

ఎందుచేతనంటే, చిక్కటి పాలు, మాల్టెడ్ బార్లీ, గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి. అవే ప్రధాన పోషకాహారానికి మూలం.

హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది. మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది.



హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

పళ్ళాలు, గ్లాసులు పెట్టింది.

"చంద్రూ !"

"వస్తున్నాం, వస్తున్నాం..." కూర వాసన ఆఘ్రాణిస్తూ, దీర్ఘం తీస్తూ, రాజాగారిలా అడుగులు వేస్తూ వచ్చాడు చంద్రం.

"యువరాజాగారికి నమస్కారాలుగానీ కాస్త మీ డ్యూటీ మీరు చేస్తే బాగుంటుందండీ," నవ్వింది తార.

"చేస్తున్నాం, చేస్తున్నాం" బిందెలోంచి మంచినీళ్ళు ముంచి గ్లాసుల్లోకి పోస్తూ, చేతులు వయ్యారంగా తిప్పుతూ అన్నాడు.

పళ్ళాలలో కూరపెడుతూన్న తార ఫక్కున నవ్వింది.

"ఒరేయ్ చంద్రం — నువ్వు సినిమాల్లో చేరితే బాగుంటావురా ! బాలహీరోవవుతావు."

"ఛా! ఛా! పెద్దక్కా — నేను సినిమాల్లో హీరో వేషాలూ, విలన్ వేషాలూ, రాజు వేషాలూ వేస్తానేమిటి !చచ్చువేషాలు ! అద్దెబట్టలు వేసుకుని, అడ్డమైన గంతులూ వేస్తూ — ఛట్, నేను అలాటి వెధవ్వేషాలు ఏమీ వెయ్యను. ఏం చేస్తానోతెలుసా?"

నవ్వుతూ తమ్ముడి మాటలు వింటూన్న తార కుతూహలంగా తలెత్తింది.

"ఏం చేస్తావురా ?"

"నేను సినిమా తీస్తానక్కా ! ప్రొడ్యూసర్ నవుతా. అందరూ నా మాట వినాలి ! అందరూ నా దగ్గర పనిచేయాలి ! అంతేకానీ ఇంకొకరి దగ్గర నేనేమీ పనిచేయను, తెలుసా ?"

పీటలు వేస్తూన్న రామ్మోహన్ చంద్రాన్ని ఉడికించుతూ అన్నాడు—"చూడక్కా! వీడినిచూస్తే అయ్యరు హోటల్లో పనిచేసే వంటవాడిలాగా ఉన్నాడు. వీడంటా — పెద్ద ప్రొడ్యూసర్ అవుతాడంటా ! వీడి మొహం !"

ఒక చేత్తో బిందెమీది మూతా, మరో చేత్తో నీళ్ళు ముంచే కాడగ్లాసూ పట్టుకుని చేతులూపుతూ, కళ్ళెగరేస్తూ కబుర్లు చెబుతూన్న చంద్రాన్ని చూసి మోహన్ అన్న మాటలకు ఫక్కున నవ్వింది తార.

రామ్మోహన్‌తో యుద్ధానికి దిగేవాడే చంద్రం. అంతలో రాఘవయ్యగారు రావటంతో గమ్మున తండ్రికి చెరోపక్కనా కూర్చుండిపోయారు.

సరళ వచ్చింది.

నూనె రాయకుండా, చిక్కు తీయకుండా ముడివేసి ఉన్న తలను చూస్తూ చిరాకుగా అడిగారు రాఘవయ్యగారు --

"ఇంకా స్నానం చేయలేదా ?"

"చేసాను."

"తల దువ్వుకోలేదే ?"

"..............."

"ఎక్కడికెళ్ళావింతసేపూ ?"

మాట్లాడలేదు సరళ.

"ప్రక్కింట్లోచింతగింజలాడుతోంది నాన్నా!" జవాబు చెప్పిన చంద్రం వైపు ఉరిమి చూసింది సరళ.

"ఊఁ — బొత్తిగా మగరాయుడిలా తయారవుతున్నావు. వెధవ సోమరితనమూ, నువ్వూనూ ! ఆ యిల్లూ ఈ యిల్లూ పట్టుకుని తిరక్కపోతే అక్కడగ్గర కూర్చుని నువ్వు కూడా ఆ అల్లికలూ, కుట్లూ లాంటివి నేర్చుకోరాదూ ! ... ఊఁ ... పో! పోయి తల దువ్వుకొనిరా ... దాన్ని బొత్తిగా అదుపులో ఉంచటంలేదు. కాస్త అజ కనుక్కుని వంటా, వార్పూ నేర్పించరాదూ" భార్యమీద కూడా విసుక్కున్నారు రాఘవయ్యగారు.

* * *

మధ్యాహ్నం మూడుగంటలు దాటుతున్నది.

చెరువుకెళ్ళిన గేదెలు, ఆవులు ఇళ్ళకు వస్తున్నాయి !

పెరట్లో జామచెట్టు క్రింద కూర్చుని పుస్తకం చదువుతున్నాది తార. పాదాలకూ, ఎడం చేతికీ నిండుగా గోరింటాకు వేసుకుని కదలకుండా ఆ చెట్టు నీడనే కూర్చుని ఉన్నాది.

ఇంట్లో అంతా నిద్రపోతున్నారు.

ఉన్నట్లుండి ఇంట్లోంచి వినిపించిన కేకలకు ఉలిక్కిపడింది తార !

ఎందుకో నాగరత్నమ్మ అరుస్తున్నాది. ఆ అరుపులేమిటో తారకు స్పష్టంగా వినిపించటం లేదు.

'అసలు ఎవరిమీద అరుస్తున్నాది ! పాలేరు రంగడు ఇంకా రాలేదు. చంద్రం, రామ్మోహన్ ఇందాకే ఆటలకు వెళ్ళిపోయారు ! రామారావుమీద కేకలు వెయ్యదు ! నాన్నగారు ఇంకా నిద్ర లేచినట్లు లేరు ! ఇంక ఉన్నది — ప్రసాద్ ! ప్రసాదుమీద అసలు ఈగనుకూడా వాలనివ్వదు. ఒకవేళ సరళమీద అరుస్తుంటే సరళ గొంతుకూడా వినిపిస్తుందిగానీ— ఒక్క గొంతుక మాత్రమే పనిచెయ్యదు.

అందువల్ల ఎవరిమీద ఎందుకు అరుస్తున్నాదో అర్థంకాక తెల్లబోయి చూస్తున్నాది ? లేచివెళ్తే కాళ్ళకున్న గోరింటాకు పాడైపోతుంది.

అంత కష్టపడి రుబ్బి, ఓపిగ్గా వేసుకున్న గోరింటాకంతా పాడుచేసుకుని మరీ వెళ్ళి చూడాల్సిన


జుట్టు అసలు ఎందుకు ఊడుతుందని ?
జుట్టుపైన ప్రకృతిలోని చాలావాటి ప్రభావం పడుతుంది. మారే ఋతువులు, మార్పే వాతావరణం, ఎండ, చెమ్మ, అస్వస్థత, ఆందోళన, కుళాయి నీళ్ళల్లో కలిసిన క్లోరిన్. ఇవి సరే. జుట్టు వూడి, రాలి పోవడానికి వీటన్నిటి కన్న ముఖ్యమైన కారణం, దానికి సరియైన ప్రమాణంలో పోషణ అందక పోవడం. మరి ఒచ్చే చిక్కేమిటంటే, మీకు బజార్లో ఎక్కువగా దొరికే కేశ సంరక్షణ కోసం వాడే నూనెలు శుద్ధమైనవి కాకపోవడం. దాంతోటే, ఆధునిక నాగరికత మోజులో పడి ప్రకృతి సహజమైన నూనెలపైన విముఖత పెరగటంతో యిది మరీ చిక్కు సమస్య అయింది.
కొబ్బరి నూనె తర తరాలనుంచీ, అంటే మీ అమ్మగారి, వాళ్ళమ్మగారి, వాళ్ళ అమ్మమ్మ గారి అందమైన తలకట్టు, జుట్టులోని కీలకం.
శతాబ్దాలబట్టీ స్త్రీలు శుద్ధమైన తాజా కొబ్బరి నూనె వాడి ఒత్తయిన జుట్టు పెంచుకుంటూ ఆ జుట్టు ఊడిపోకుండా కాపాడుకుంటూన్నారు.
అసలు కొబ్బరినూనె పరిశుద్ధత, తాజాదనం ఋజువు చేసుకోడానికి 3 ఉపాయాలు :
మీరు వాడే కొబ్బరి నూనెను పారాచూట్ కొబ్బరి నూనెతో పోల్చి చూడటానికి తేలికైన 3 పరీక్షలని చెయ్యండి.
1. చూడండి. ఆ నూనె పారదర్శకమై అటూ యిటూ కనిపించేలా ఉండాలి.
2. వాసన చూడండి. ఇది పాచి వాసన లేకుండా తాజాగా సరియైన వాసనతో ఉండాలి.
3. ఈ నూనె సరిగ్గా, ఆగకుండా, సహజంగా పారగలిగి ఉండాలి.
మరి మీ జుట్టుకు యీ పరీక్షలకి నిలవ గలిగిన శుద్ధమైన, తాజాదనంగల కొబ్బరి నూనెనే రాసుకోండి.
పారాచూట్
కొబ్బరి నూనె—
నూనెల్లో సర్వోత్తమం, ప్రకృతి సహజత్వం, పరిశుద్ధత, తాజాదనం, వీటి సంగమం.
స్వచ్ఛంగా, తాజాగా, సువాసనతో, బలాన్నిచ్చే వాటితో నిండినది.
PARACHUTE
COCONUT
OIL

డాక్టర్ సలహాలు

ఎ. ఎస్. ఎమ్. - హైదరాబాద్

నా మనుమరాలి వయస్సు 2½ సం॥లు. వయస్సుకి తగిన ఒళ్ళు చెయ్యలేదు. సుమారు పదవ మాసమునుండి ఏడ్పులో ఒక్కొక్కప్పుడు గుక్కతిప్పుకోలేక శరీరం వెనుకకు వంచేసి, కాళ్ళు ఆడించేస్తూ, కనుగుడ్లు తేలవేస్తూ ఒక నిముషము వరకూ వూపిరి అందుకోలేకపోతున్నది. మేము చాలా ఆందోళన పడుతున్నాము —

★ దీనిని బ్రెత్ హోల్డింగ్ స్పెల్స్ అని అంటారు. ఎక్కువ గారాబం లేక ఎక్కువ కట్టు దిట్టాలు చేయుటం వలన జరిగే మానసిక ఆందోళన-వ్యథల వల్ల ఈ రోగం ఏర్పడుతుందిదని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. ఈ లక్షణం క్రమేపీ వయస్సుపై బడే కొద్దీ తగ్గిపోతుంది. ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీలేదు.

ఎమ్. ఎస్. ఆర్. గుంటకల్లు

నా వయస్సు 49 సం॥లు. నేను రైల్వే ఇంజను డ్రైవరును. నాకు 10 సం॥ల క్రితం ఎడమప్రక్క నడుమునెప్పి వచ్చినది. నడవలేక, పడకనుండి లేవలేక, పడుకోలేక ప్రాణము పోయినంత నెప్పి వచ్చేది. ఇంజక్షనులు, మాత్రలు తీసుకొనగా 20 రోజులకు నయమయినది. అప్పుడప్పుడూ కష్టమైన పని చెయ్యకుండానే నెప్పి వచ్చేది. మెడనెప్పి గూడా వస్తుంది. అప్పటి నుండి కీళ్ళ నెప్పులు వస్తున్నవి.

★ మీరు ఆక్సీ—ట్రయాక్సిన్ మాత్రలు రోజుకి రెండు వంతున 15 రోజులపాటు వాడండి. రోజు విడిచి రోజు ఒక ఇంజక్షన్ వంతున 10 న్యూరోబియాన్ ఇంజక్షన్లు చేయించుకోవటం, దంపుడు బియ్యం అన్నం తినటం వల్ల మీకున్న రోగ లక్షణాలు తగ్గే అవకాశం ఉంటుంది.

ఎల్. ఎస్. ఎ. — హైదరాబాద్

నాకు పళ్ళు తోమునపుడు పళ్ళనుంచి రక్తము వస్తోంది. దీనికి కారణము ఏమిటి ? ఇలావస్తే పళ్ళు ఎడం అయిపోతాయని అందరూ అంటున్నారు. దీనికి నివారణ ఏమిటి ?

★ పళ్ళు తోముతున్నప్పుడు రక్తం కారితే అది విటమిన్ 'సి' తక్కువ అవటాన్ని సూచిస్తుంది.

విటమిన్ 'సి' 500 మి. గ్రాముల మాత్రలు రోజుకి ఒకటి వంతున వరుసగా రెండు నెలలు వాడండి.

కాల్షియం లాక్టేట్ మాత్రలను రోజుకి మూడు మాత్రల వంతున నెల రోజులపాటు వేసుకోవటం మంచిది.

ఎల్ ఆర్. ఆర్. - గూడూరు

మా చెల్లి వయస్సు 18 సం॥లు. ఆమె 'మెన్‌సెస్' సమయములో చాలా భయపడుతూ వున్నది. ఆమె నిదురించునపుడు ఏదో శక్తి తన మీద కూర్చొని తనను బాధిస్తోంది అన్నట్లు బాధ పడుతూవున్నది. ఆ సమయమప్పుడు ఎవరినైనా పిలవాలంటే నోరు రాదట. ఊపిరి ఆడటంలేదట. చేతులు, కాళ్ళు స్వాధీనంలో వుండవట. మా పెద్ద వాళ్ళకు ఈ విషయం చెబితే అవి దెయ్యం పనులు అని పిచ్చి పిచ్చి మంత్రాలు, తాయెత్తులు కట్టిస్తున్నారు. డాక్టరుకి చూపించమంటే చూపించటంలేదు. అలా ఆమె 10, 15 నిముషములు బాధపడుతుంది. ఇలా ఎందువలన జరుగుతోంది ?

★ కొందరు స్త్రీలకి బహిష్టు సమయంలో ఇటువంటి లక్షణాలు ఏర్పడటం సహజం. మెన్సస్ పట్ల అధిక కుతూహలం చూపటం, మెన్సస్ అయిన సమయాలలో ఎక్కువ కట్టుదిట్టాలు చేయటం, స్నేహితురాళ్ళ అనవసరపు కుతూహలం, సలహాలు, వెలిబుచ్చే సందేహాలు — ఈ లక్షణాలు ఏర్పడటానికి దోహదం చేస్తాయి.

దీనికి తల్లిదండ్రులు వారికి ధైర్యం చెప్పటం, ఆ సమయంలో ఏర్పడే కడుపునెప్పి మొదలయిన వాటికి మందులు ఇవ్వటం చేయాలి.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

అవసరం ఏం ఉంది ఉండదులే! అది ఆమెకు అలవాటయిందికదా ? ఎవరో ఒకరిమీద దేనికోదానికి కేకలువేస్తూనే ఉంటుంది ! తీరాచూస్తే ఏమీ ఉండదు.' అనుకున్న తార మళ్ళీ పుస్తక పఠనంలో మునిగిపోయింది.

మరి కొంతసేపటికి ఇంట్లోనుంచి ఏడుస్తూ, కళ్ళూ ముఖమూ తుడుచుకుంటూ, ముక్కు చీదు కుంటూ బయటకు వస్తూన్న తల్లిని చూసి విస్తుపోయింది తార.

ఆ తర్వాత తారకు తెలిసిన ఉదంతం ఏమిటంటే — ప్రసాదు పరశురామయ్యగారి పెద్ద కుమార్తెను పెండ్లి చేసుకుంటానని చెప్పాడుట. పైగా "అక్కా ! నువ్వేమీ బాధపడకు. మన తారకు నాకన్నా మంచివాడయిన అబ్బాయిని తెచ్చి పెళ్ళి చేద్దాము. ఆ బాధ్యత నాది ?' అంటూ చెప్పాడట !

దానితో ఆమె మరీ రెచ్చిపోయింది. 'నీకన్నా మంచివాడు !... ఒరేయ్ ! అసలు నీలో మంచితన ముందిట్రా ?' అంది.

'మంచితనమున్నవాడివే అయితే తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లుగా ఈ పని ఎందుకు చేస్తావురా' అంది.

'నిన్ను తెచ్చి, పెంచి, పెద్దచేసి చదువుకూడా చెప్పించి నిన్నో మనిషిని చేసినందుకు బాగా కృతజ్ఞత చూపించావురా, బాగా చూపించావు.' అంది.

'రోజూ కాస్త అన్నం పడేస్తే తిని ఉండే కుక్కకున్న విశ్వాసం కూడా నీకు లేదురా ! దానికన్నా హీనం నువ్వు !' అంది.

తార

'పైగా వీడు నా కూతుర్కి పెళ్ళిచేస్తాడుటా— ఆ బాధ్యత వీడిదిటా — వీడు చెయ్యకపోతే ఆగిపోతుంది!? దాని అమ్మా, నాన్నా అంత చేతకాని వాళ్ళనుకున్నావా ? వెధవా ? నీలాంటిదే వెనకటికో అమ్మ తొడగిల్లి జోలపాడిందిట !' అంది.

"నువ్వు తప్పితే దానికి లోకంలో మొగుడే దొరకడనుకున్నావా ?' అంది.

'నువ్వు వెతక్కపోతే దానికి పెళ్ళే చేయలేమను కున్నావా ?' అంది.

'అయినా దాన్ని కాదని ఎంత అందగత్తెను కట్టుకుంటావో చూడనూ' అంది.

'నీకూ, నాకూ ఇంక ఏ సంబంధమూ లేదు. నాకసలు తోడబుట్టినవాడే లేడనుకుంటాను, పొమ్మంది.'

'ఇంకెప్పుడూ 'అక్కా' అంటూ నా గుమ్మం తొక్కబోకు' అని కరాఖండిగా చెప్పేసింది.

★ ★ ★

పై సంఘటన తాలూకూ 'పుండు' ఇంకా పచ్చిపచ్చిగా ఉండగానే 'మునసబు మామయ్య' వచ్చారు.

ఈయన ఒకప్పుడు మునసబుగా పనిచేసారుట. ఇంక అప్పట్నుంచీ ఆయన పేరు 'మునసబు మామయ్య'గానే స్థిరపడిపోయింది. నాగరత్నమ్మకు వేలువిడిచిన పినతండ్రి కొడుకు మునసబు మామయ్య. ఈయనకు పెద్దపిల్ల తార అన్నా, రామ్మోహన్ అన్నా అమితమైన ఇష్టం ! వీళ్ళను చూసి ఎంత ఇష్టపడతాడో సరళను చూసినా, చంద్రాన్ని చూసినా అంత భయపడతాడు. ఏ మాట మాట్లాడినా పుల్లవిరిచినట్లుగా మాట్లాడి తన పెద్దరికం పైన దెబ్బతీసే సరళకూ, ప్రతిసారీ ఏదో ఒక కొంటె పనిచేసి మూడు చెఱువుల నీళ్ళు తాగించే చంద్రానికీ కాస్త దూరంగానే ఉంటా డాయన.

ఆయన రాంగానే నాలుగురోజుల్నుంచీ కడుపులో మెలిపెడుతూ, భరించలేని బాధను సృష్టించి సతమతపెడుతూన్న సమస్యను ఆయన ముందర పెట్టేసింది నాగరత్నమ్మ.

విషయం విన్న మునసబు మామయ్య కొంచెం సేపు ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత ఎదురుగా లేని ప్రసాద్ పైన మండిపడ్డాడు. తర్వాత నాగరత్నమ్మను ఓదార్చాడు. అన్నీ అయ్యాక తన ఎరికలోనే ఒక బంగారంలాంటి సంబంధం ఉన్నదని చెప్పాడు. "అతనికి తండ్రిలేడు, తల్లీ, కొడుకులు ఇద్దరే! ఒక్కడే కొడుకు! పద్నాలుగెకరాలు బంగారం పండే మంచి పొలమున్నది. కుర్రాడు బియ్యే చదివాడు. నువ్వు కావాలంటే ఉద్యోగం చేసు కుంటాడు. లేకుంటే పొలాలు చూసుకుంటూ అక్కడే ఉంటాడు. తార సుఖపడుతుంది" అన్నాడు.

ఆ దంపతులకు మండే హృదయాలమీద పన్నీటిని చిలకరించాయా మాటలు !

"అంతకంటే ఇంకేమి కావాలి! మాకు నీకన్నా అప్తుడయిన వాడూ, పెద్దవాడూ — ఎవరున్నారు ! నీ మాట ఎన్నడూ కాదనను, తప్పకుండా చూడు" అన్నారు.

(ఇంకా వుంది)

నాణ్యత కొండెత్తు...వెల వీసమెత్తు.

అముల్‌వారి న్యూట్రముల్. అదే, శ్రేష్ఠతకు హామీ. పరిపుష్టమైన కోకో. హితకరమైన అముల్ పాలు. ప్రశస్తమైన మాల్టు. అతి ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు. మరి సాటిలేని ఆ శక్తికారక లక్షణాలు. ఇవన్నీ మీకు మిగత వాటికన్న ఇంచుమించు 4 రూపాయలు తక్కువ వెలకు! న్యూట్రముల్ వస్తాదుగా అవండి... ఆ తేడా ఆనందించండి.




మిగతవాటికన్న
ఇంచుమించు
4 రూ. చవక!

ఇటువంటి ఆహార పానీయాల ధరల పోలిక (రూ.)*
నాన్ ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్

	500 గ్రాం.	800 గ్రాం.	1000 గ్రాం.
న్యూట్రముల్ డబ్బా	13.83	–	26.67
మాల్టోవా సీసా	17.58	–	–
బోర్న్‌విటా డబ్బా	17.68	26.97	–
బూస్ట్ సీసా	18.87	–	–

*మార్చ్ '81లో కొనుగోలుదారుల గరిష్ట ధర. స్థానిక పన్నులు అదనం.



మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్. 388 001

daCunha/81/GCM/53/TL

సంచారిణో దీపశిఖ

సోమసుందర్



''నిండా మునిగినవాడికి చలేమిటమ్మా ?''

సరిగ్గా యిదే మాట మా అమ్మమ్మ నోట ఎన్నిసార్లు విన్నానో చెప్పలేను. ఏ సంభాషణనేనా ఆ మాటతోనే ముగిస్తూ వుండేదావిడ. ఇంక ఆ మాట అనబోతోందీ అనగానే వెంటనే నాకు తెలిసిపోయేది. నాకు అంతగా అలవాటయిపోయాయి, ఆవిడ హావభావ విశేషాలు.

వాక్యం చివరిలో 'అయ్యో' అంటూ ఒక రాగాలాపన చేసేది. గెడ్డంమీదికి చూపుడు వేలుపోనిచ్చేది. అంతే! దానితో ఆవిడ సంభాషణకు ఒక ముగింపు తేబోతోందనీ, నిండా మునిగినవాడికి చలేమిటమ్మా అని అనబోతోందనీ నాకిట్టే తెలిసిపోయేది. సంభాషణ ఆ మాటతో త్రుంచడమంటూ జరిగేదేకాని, మళ్ళీ వెంటనే ప్రారంభించదని ఎప్పుడూ అనుకోకూడదు.

నిజానికి నా జీవితంలో మొట్టమొదటిసారిగా ఈ మాట విన్నదీ మా అమ్మమ్మ నోటినుంచే! అప్పటికి నాకు సరిగ్గా ఆరేళ్ళు ఉంటాయి. అంతకు ముందు ఆవిణ్ని నేను చూడనూలేదు, ఆ మాట విననూలేదు. ఆ మాట వినగానే నాకేదో గొప్పవిషయం బోధపడీ బోధపడనట్టుగా అనిపించింది. ఒక మహాచిత్రమేదో కనిపించీ కనిపించనట్లు దృశ్యాదృశ్యంగా లీలగా కదిలిపోయింది. అసలావిడ్ని మొదటిసారి చూడటమే ఒక సుందరానుభూతి!

సన్నగా ఎత్తుగా దాదాపు నా అంత పొట్టిగా వుండేదావిడ. ఆవిడ జుత్తు ఎంత తెల్లగా ఉండేదో చెప్పలేను. అంతకన్నా తెల్లనిబట్ట కట్టేది. ఆవిడ రూపం, నడతా, ఆవిడ వ్యవహారాలన్నీ ఎంతో ఆకర్షణ కలిగించేవి నాకు. ఆవిడ మా యింటికి వచ్చిందంటే చాలు ఆవిడ్ని చూస్తూ కూడా కూడా అంటిపెట్టుకు తిరగడమే నా పని! నాకెంత సంబరంగా ఉండేదో ?

ఆవిడ్నుంచి విడివడి వుండటానికి నాకొక్క నిమిషం తీరిక ఉండేది కాదు. ఆవిడ ప్రతి పని పరిశీలించేవాడిని. ఆవిడ అందమైన ముఖాన్ని రెప్పవాల్చకుండా పరీక్షిస్తూ వుండేవాడిని.

నేనావిడ్ని అమ్మమ్మగారని అంటున్నానంటే — మా అమ్మకేమీ ఆవిడ తల్లి కాదు; ఆ సంగతి మరికొన్నాళ్ళకిగాని తెలియలేదు. అలా అనడం పెద్దదికదా అని పలినే వరసకేనట! ఆ సంగతులన్నీ మా అమ్మ నాకు చెబుతూంటే నాకెంత ఆశ్చర్యం కలిగిందో! ఇంతకీ మా అమ్మకావిడ ఒక స్నేహితురాలు మాత్రమేట! వయసులో బాగా పెద్దది కావటంవల్ల పిన్నీ అని పిలిచేది మా అమ్మ! నన్ను అమ్మమ్మా అని పిలవమనీ ఆవిడే చెప్పింది.

మా అమ్మమ్మగారు తరచుగా మా యింటికి వచ్చేది. అంటే మరీ తరచుగా అని కాదు; ఏడాదికి కనీసం రెండుసార్లయినా తప్పకుండా వచ్చేది. వచ్చినపుడల్లా నెలా రెండు నెల్లూ ఉండి మరీవెళ్ళేది! ముఖ్యంగా శివరాత్రిముందు తప్పకుండా వచ్చేది. మా ఊళ్ళో ఈశ్వరుడికి గొప్ప తీర్థం జరిగేది మరి! అప్పుడావిడ వచ్చిందంటే నాకెంత సంబరంగా ఉండేదో ? జేబునిండా డబ్బులు గలగలలాడేవి మరి!

ఆవిడ రావడమే విచిత్రంగా వచ్చేది. ఒక పాత ట్రంకుపెట్టె — నిలువుగా ఉండి తలవైపుగా రెండుప్రక్కలకీ మూతలు తెరచుకొనే పెట్టె తెచ్చుకొనేది. అలాంటి పెట్టె మళ్ళీ నేనెక్కడా చూడలేదు. అది మళ్ళీ మళ్ళీ పచ్చరంగు పూసినట్లుండేది. దానికి పెద్ద తాళంకప్ప వేసేదా, కాని ఎందుకో చుట్టూ బలమైన తాడు బిగించేది. మూత విడిగా ఉండే తాటాకుబుట్టకూడా తెచ్చుకొనేది. దానినిండా రకరకాల చిల్లరసామాను లుండేవి. దేవుడి పెట్టె, ఆవు నేతిసీసా, అక్షంతల డబ్బా, ఒత్తుల డబ్బా, రుద్రాక్షమాలా — అబ్బ ఎన్ని సామానులుండేవో! విప్రవినోదుడి సంచిలాగ దానినిండా రకరకాల విచిత్ర సామగ్రి! నాకు పనికొచ్చేవేమైనా ఉండేవేమో వెదుకుదామని ప్రయత్నిస్తే దెబ్బలాడింది. ఈ రెండూకాక మరొక చేతిసంచీకూడా ఉండేది. అందులో డబ్బులు వేసుకొనే సిలుకుగుడ్డ సంచీ, ఒక మందుసీసా, ఒక వెండిగ్లాసు, ఒక పాతగుడ్డా తప్పకుండా ఉండేవి.

ఆవిడ ఎప్పుడూ సంచారంలోనే వుంటుందనీ, కావలసిన సామానంతా కూడానే వుంటుందనీ తర్వాత మా అమ్మ చెప్పింది. ఆవిడకొక స్థిరనివాసమంటూ లేదనీ, అక్కడో నెలా, అక్కడో రెండునెలలూ గడిపేస్తుందనీ మా అమ్మ చెప్పింది. బహుశా మా యింటి దగ్గర జరిగినట్లే ఆవిడకు ప్రతిచోటా ఎంతో మర్యాద జరుగుతుంది కాబోలనిపించింది నాకు!

ఆవిడ తెల్లనిజుత్తు కెరటాలుగా దిగజారుతూంటే అప్పుడప్పుడు వేలుముడి వేసుకొనేది. అంతముదిమిలోనూ ఎంతో అందంగా మెరిసేదామె మొగం! కళ్ళకి వెండిఫ్రేము కళ్ళజోడు లుండేవి. అవి చింతపిక్క దళసరిలో ఉండేవి! ఆవిడ గురించి మరో విచిత్రమేమిటంటే — ఆవిడెప్పుడూ అన్నం తినేదికాదు; ఐదే మినప గారెలు స్వయంగా నేతిలో వేయించుకొనేది. తన వెండిగ్లాసుతో గ్లాసుడు కాఫీ తాగేది. రాత్రికదీలేదు, ఒక గ్లాసుడుపాలు త్రాగేదంతే

మందు పుచ్చుకున్నా, మంచినీళ్ళు త్రాగిన ఆ గ్లాసు తప్ప మరోటి ముట్టుకొనేది కాదు. ఆవిడ యినప పెట్టెలో కావలసినంత డబ్బూ తప్పకుండా అట్టడుగున దాచుకునేది !

ఇంతకీ ఆవిడ పేరే చెప్పడం మరిచాను, జానికమ్మగారు !

* * *

బహుశా నాకు కొంచెం తెలిశాక అదే మొదటి సారేమో - ఒక శుక్రవారం సాయంత్రం వచ్చింది. ఎల్లుండే శివరాత్రి ! నాకు బాగా జ్ఞాపకం వుంది. ఆవిడ్ని చూడగానే నాకెంతో ఆనందం కలిగింది. ఎగిరిగంతు వేశానన్నా తప్పలేదు. పెరట్లో పని చేసుకుంటున్న మా అమ్మ దగ్గరకి ఒక్క పరుగులో వెళ్ళి ఈ శుభవార్త అందించాను. మా అమ్మ కూడా చేతులేనా కడుక్కోకుండానే వచ్చేసింది. "అయ్యో జానికమ్మ పిన్నీ ! ఈమాటింత ఆలస్యం చేశావే నమ్మా ? రోజూ నిన్ను గురించే తల్చుకుంటున్నా" అంటూ అమ్మమ్మని లోపలికాహ్వానించింది. వచ్చిన దగ్గర్నుంచీ అమ్మమ్మ — రాజేశ్వరికెంత జబ్బు చేసిందో, ఎన్ని యిబ్బందుల్లో పడిపోయిందో ఎన్నెన్నో సంగతులు చెప్పింది. ఆవిడ కబుర్లు వింటూ అమ్మ ఒకటి రెండుసార్లు కంటతడి కూడా పెట్టుకుంది! ఆ రాజేశ్వరి ఎవరో మరి ?

మా అమ్మమ్మ వచ్చిన రాత్రే గుళ్ళో కల్యాణం. సోమేశ్వరస్వామికీ అమ్మనారికీ కల్యాణం అర్ధరాత్రి ఎప్పుడో జరుగుతుంది. నన్ను తీసుకువెళ్ళకుండా వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. ఉదయంలేచి నా పనులు చూసుకొని, హైస్కూలుకు వెళ్ళిపోయాను. ఆవేళ సాయంత్రం... నేనప్పుడే స్కూలునుంచి వచ్చాను. "ఒరే కుర్రనాగమ్మా... ఇలా రా !" అంది అమ్మమ్మ. నన్ను నాగమ్మా అనడం ఎందుకో ? ఆ మాటకి అర్థం ఏమిటో నాకిప్పటికీ తెలియ లేదు... "తీర్థంలోకి వెళ్ళి ఏమైనా కొనుక్కోవురా!" అంది.

"ఎందుకూ ?" అన్నాను బుంగమూతిపెట్టి. నన్ను లేపి కళ్యాణానికి తీసుకెళ్ళలేదని నాకసలే ఆ రోజంతా కోపంగా వుంది.

"అదేమిట్రా అలాగంటావు ? ఓరి వెర్రి నాగమ్మా !... దేవుడి పెళ్ళి అయింది కదురా మరి !... కుర్రాళ్ళంతా అవీ యివీ కొనుక్కొని సరదాగా ఉండాలి" అంది అమ్మమ్మ.

"నన్ను తీసుకువెళ్ళేరేమిటి మహ ! నేను కళ్యాణం చూశానా ఏమన్నానా ? నేనేం కొనుక్కోను !" అన్నాను కోపం యింకా పోనట్టు...

"ఓరి అదా ? నీ ఒఘాయిత్యం కూలా ! నువ్వింకా కుర్రనాగమ్మవికదురా, నిద్ర లేపితే జబ్బు చేస్తుందని మేమే వెళ్ళాంరా ! అంతే ! కోపగించుకో కూడదు. మేమంటావా పెద్దవాళ్ళం ! నిండా మునిగినవాళ్ళకి చలేమిటని !" అంటూ జానికమ్మ గారు కొకకొంగుకి ముడివేసుకొని రొంటికి దోపుకున్న మూట విప్పింది. ఒక రూపాయి నా చేతిలో పెట్టింది !

"అమ్మబాబోయ్ ! రూపాయెందుకమ్మమ్మా!" అన్నాను పెద్దగా ఆశ్చర్యపోతూ !

"ఏడిశావులేవోయ్ ! తీసుకో ! పెద్దవాడ వవుతున్నావా, పెద్ద క్లాసుల్లోకి వస్తున్నావా ? వెధవ రూపాయికేముందిరా... తీసుకోబాబూ !" అంటూ కుడిచేయి గెడ్డానికి తగిలించింది. మళ్ళీ తనమాట అంటుందేమోనని—చప్పున తీసుకున్నాను.

అమ్మమ్మ మాటలింకా నాకు పూర్తిగా అర్థం కాలేదు. కాని ఆవిడ మాట్లాడే తీరు — చక్కగా పాడుతున్నట్లుండేది. ఆమె గొంతు నా గుండెల్లో గింగిరాలు తిరిగేది. ఏవో రంగురంగుల బొమ్మలు కన్నులముందు కదలిపోతున్నట్లుండేది !

ఆమె ఎప్పుడూ నిర్వికారంగా ధీమాగా గడిపేది; డబ్బూదస్కం అంటే ఏపమెత్తు ఖాతరులేనట్లే ఉండేది ! కాని ఎందుకో ఆ ఊతపదం ఉచ్ఛరిస్తున్నపుడు మాత్రం ఆమె అందమైన కన్నుల వెనుక దిగులు క్రీనీడలేవో తారట్లాడుతున్నట్లే అనిపించేది. పచ్చని నుదురు మీద నల్లని మచ్చుతునక ఏదో కదిలిపోతున్నట్లు కనిపించేది. అవి నిజంగా దిగులు నీడలేననీ, గుండెల్లో ఉండ చుట్టుకుని వున్న దుఃఖాన్ని ఊది పారెయ్యడానికే అమ్మమ్మ అస్తమానూ ఈ ఊత పదాన్ని ఉచ్ఛరిస్తుందనీ పోల్చుకుందుకు మరో ఆరేళ్ళు పట్టిందేమో నాకు !

అమ్మమ్మ అప్పంగా రూపాయి నా చేతిలో పెట్టిందా ! నాకు మాత్రం పూర్తిగా ఖర్చుచేయడం యిష్టమవలేదు. మా ప్రక్కింటి శంకరం, నేనూ తీర్థంలోకి వెళ్ళాం. అంతా తిరిగాం. ఇద్దరికీ చెరో పావలా ఖర్చుపెట్టాను. తీర్థంలో ఏమున్నాయి ? రోజూ మా బజారులో కనిపించే వస్తువులే ! పైగా చదువుతున్నది ఫస్టుఫారమైనా అప్పటికే నామీద పెద్దరికపు మేలిముసుగు కప్పబడుతోంది. ఏ ఆట వస్తువూ కొనుక్కోవాలనిపించలేదు. తిరిగి ఇంటికి వచ్చి మిగిలిన అర్ధరూపాయీ అమ్మమ్మ చేతికివ్వ బోతే — తిరిగి తనకివ్వగూడదంటుందేగాని, ససేమిరా పుచ్చుకోలేదు ! పైగా ...

"ఇదేమిటేవ్ సుశీలమ్మా ? నీ కొడుకు — డబ్బులిస్తే ఖర్చు చేసుకోవడం చేతగాని సెయ్యమ్మ పుట్టాడేమే ! ఇలాగైతే ఎలా బ్రతుకుతాడమ్మా? మగవాడు ! బాగానే తయారుచేస్తున్నావు వాడ్ని..." అంది అమ్మమ్మ దీర్ఘాలుతీస్తూ !

అమ్మ ఒకటే నవ్వు. "అవును పిన్నీ ! వాడేమీ బయటకొనుక్కోడు ... కావలసిందేదో నేనే చేసి పెడతానుగా !" అంది సంబరపడిపోతూ అమ్మ. అమ్మమ్మ మాత్రం — నన్ను పొగుడుతోందో, నిజంగా నా చేతగానితనానికి తిడుతోందో నాకు తెలియనేలేదు. తెల్లబోతూంటే అమ్మమ్మ నన్ను తన దగ్గరగా లాక్కుంది. గడ్డం క్రింద చేయిపెట్టి గట్టిగా నొక్కి ముద్దు పెట్టుకుంది. "ఏం రా అయ్యవార్లూ ?" అంటూ పకాలున నవ్వింది. నవ్వు అంటే అమ్మమ్మదే నవ్వు ! ఎంత బాగుంటుందని ? సముద్రపొద్దున చంద్రోదయంలా మొగమంతా పరచుకొని పరవళ్ళు త్రొక్కుతుంది. చూడటానికి నాకెంత హాయిగా ఉంటుందో ?

* * *

శివరాత్రి సంబరం ముగిసింది. అమ్మమ్మ ప్రయాణమింక దగ్గర పడింది. ఒకనాటి ఉదయమే ఆకస్మాత్తుగా మా అమ్మ అడిగింది — "అవునుగాని పిన్నీ ! ఈ వయసులో ఇలా నువ్వు ప్రయాణాలు చేయకపోతే నా దగ్గరుండి పోకూడదమ్మా నీ చాదస్తం గాని ! అసలే నీకు నీరసం ... అందులోకే ఈ మధ్య సుస్తీ ! ఎందుకు చెప్పు ..." అంది అమ్మ ఎంతో ఆప్యాయంగా ... ఎంతో ఆర్ద్రంగా !

వెంటనే అమ్మమ్మ అందుకొంది—"అదేమిటే... అలా అంటావ్. నువ్వు ఒక్కర్తివే కూతురువా ? ఏమన్నావా ? నీలాంటి పదిమంది కూతుళ్ళు. జమాజెట్టీల్లాంటి నలుగురు కొడుకులు ! మీ అందరికీ నేను కాకపోతే ఎవరున్నారే ? అందరినీ ఒక కంట చూసుకోకపోతే ఎలా చెప్పమ్మా !" అంటూ కన్నుల నిండా కరుణ కురిపించింది.

అచ్చుతప్పు

డా॥ పి. నారాయణరెడ్డి

నదులూ సముద్రాలూ
లోయలూ పర్వతాలూ
తొలకరి చినుకులూ తుఫానులూ
మాఘమాసాలూ మండుటెండలూ
తొలిపొద్దులూ మలిసందెలూ
బుసబుసగాలులూ భూకంపాలూ
రక్తపుపోట్లూ చక్కెరకాట్లూ
పిచ్చినవ్వులూ చచ్చుతలపులూ
అన్నీ కలిస్తే నా దేహం.
సారీ.
అచ్చుతప్పు సవరించుకోండి
'హ'కు బదులుగా 'శ'.

సంచారిణీ దీపశిఖ

అమ్మమ్మ కళ్ళు — మంచుబిందువులానిన గులాబి పువ్వుల్లా మెరిశాయి !

"నిజమేనమకో ! కాని నీకు ఓపికేదమ్మా ?"

"నాకు ఓపికేమిటే, నీ పిచ్చిగాని ! పిచ్చికకున్న ఓపిక పిచిక్కుంటే — ఏనుగుకున్న ఓపిక ఏనుక్కి ఉంటుంది ! ఐనా నాకేమొచ్చిందనీ ?"

"అది కాదు పిన్నీ... నా దగ్గరే విశ్రాంతిగా ఉండి, నా చేత సేవ చేయించుకుంటే పోలేదూ ?" అంది అమ్మ !

"ఏమిటోనే—నా పిల్లలంతా అలాగే అంటారే! కాని ఎవరిని చూడకపోతే ఎలాగడుస్తుంది నాకు ! అయినా నీ ప్రేమగాని — నిండా మునిగినవారికి చలేమిటే ?" అంటూ తుంపేసింది అమ్మమ్మ.

అమ్మమ్మ అస్తమానూ అనే ఆ మాట ఉత్త ఊతపదమే అనుకొనేవాడిని ! దానినిండా బరువూ బాధా ఉందని నాకు తెలియదు. ఆ చివరి మాటతో అమ్మమ్మ అలా తుంపేసరికి — అమ్మ కన్నులొక్కసారిగా జలజల నీరు కురిపించ నారంభించాయి. అప్పుడు కొంత తెలిసింది నాకు !

అమ్మమ్మ కొండంత ధైర్యంగా గొంతు సంబాళించుకుంది. "ఛా ... వెర్రి మొహమా ? అలా కంట తడిపెట్టుకోవచ్చా ? నేనుండగా ! ... ఐనా నాకేమొచ్చిందమ్మా, నీ వెర్రిగాని !" అంటూ అమ్మ చుబుకం మృదువుగా పుణికింది ముద్దు పెట్టుకుంది అమ్మమ్మ.

పెద్దవాళ్ళని పెద్దవాళ్ళే ముద్దు పెట్టుకోవడం అంతకుముందు నేనెప్పుడూ చూడలేదు. వాళ్ళ సంభాషణ నాకు అర్థమైనట్లే వుందిగాని, వివరించుకుంటే ఏమీ బోధపడలేదు. ఎంతో విచిత్రంగా మాత్రం తోచింది నాకు. మళ్ళీ అమ్మమ్మే అందుకుంది —"నా మాట నమ్మే వెర్రి తల్లీ — నాకు చావురాదే ! గాభరాపడతావెందుకే నా తల్లీ ! నేనేమి చెయ్యాలో ఎప్పుడు కనుమయ్యాలో ఆ మహరాజే నిర్ణయించి వెళ్ళిపోయారే!"

"ఏమిటా మాటలు పిన్నీ ? చావు గురించి ఎవరన్నారిప్పుడు ? ... "

సరిగ్గా యీ మాటలు మా అమ్మ అంటున్నపుడే బయటనుంచి —'వాసూ ! వాసూ !' అంటూ కేకలు వినిపించాయి. ఒక్క పరుగులో వీధిలోకి వచ్చాను. ఇంకెవరు శంకరంగాడే ! పెద్ద రాచకార్యం మునిగిపోతున్నట్లు ఎందుకు ? వాడ్ని పంపేసి, ఎంతో ఆదుర్దాతో యింట్లోకి వచ్చాను. మా అమ్మ వంటపని చూసుకుంటోంది. అమ్మమ్మ కుంపటి మీద గారెలు వేసుకుంటోంది.

ఇద్దరూ మౌనంగానే ఉన్నారు. ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటున్నారు. ఫలహారంచేసి కాఫీ తాగింది అమ్మమ్మ. "నేనలా దేవాలయానికి వెళ్ళి కళ్యాణమూర్తిని దర్శనం చేసుకువస్తానే... తొందరగానే వచ్చేస్తానే !" అంది.

అమ్మ ఏమీ మాట్లాడలేదు. నిలువుగుడ్లతో చూసింది. "ఆనక వెదుదుంకాదుటే పిన్నీ !" అంది యథాలాపంగా. అమ్మమ్మ జవాబు చెప్పనేలేదు.

అప్పుడే నేల వదిలి గాలిలోకి ఎగరబోతున్న రాజహంసలా ఠీవిగా కదిలిపోయిందమ్మమ్మ.

*   *   *

నాకేమీ తోచిందికాదు. పుస్తకం పట్టుకున్నానే కాని కన్నులక్షరాలమీద వాలడంలేదు. చేతిలో పుస్తకంమాటే మరిచిపోయాను. అమ్మ దగ్గర కూర్చున్నాను. అమ్మమ్మ జీవితం ఒక రహస్య మందిరంలా తోచింది. అమ్మనడిగి తెలుసుకోవాలని పించింది. తీరా అడిగితే చెబుతుందో! చీకెందు కివన్నీ అంటూ కసురుతుందో! ఏమైనా ఉండబట్ట లేకపోయాను. ఎలా అడగాలో ఆలోచించాను. ఆమె ఏదో ఆలోచనలో కొట్టుకుంటోంది. "అమ్మా!" అన్నాను తటపటాయిస్తూ!

"ఏం బాబూ!" అంది అమ్మ. కంఠంలో చిరాకులేదు. ఏదో బరువు మాత్రం జీరగా పలుకు తోంది.

"అమ్మమ్మకి పదిమంది కూతుళ్ళా అమ్మా?" అన్నాను.

"అబ్బే! అదికాదురా బాబూ! అమ్మమ్మకి అసలు సొంత పిల్లలు లేనేలేరు. అంతా నాకులాగే స్నేహితులే!"

"మన యింటి కెప్పుడూ వాళ్ళు రారేం?... అమ్మమ్మ నికచ్చంగా పిచ్చి కాదా?" అంటూ ఆతుర్దాతో ప్రశ్నమీద ప్రశ్న వేశాను!

''కాదురా బాబూ ! అమ్మమ్మ భర్త తాతయ్యగారు చనిపోయేసరికి అమ్మమ్మకి ఇరవై రెండేళ్ళు ! ఆయన ముప్ఫయ్యో ఏడు రాకుండానే చనిపోయారు. అమ్మమ్మనాయన పువ్వుల్లో పెట్టి చూసుకొనేవారు. అమ్మమ్మకి పదెకరాల మాగాణీభూమీ, తునిలో ఒక యిల్లూ వ్రాసియిచ్చారిట. ఇష్టమైతే ఎవరినేనా దత్తు చేసుకోమన్నారట. తాతగారంటే అమ్మమ్మకెంతో ప్రేమ. ఆయన పోయిననాటినుంచీ అమ్మమ్మ దేవతలా బ్రతుకుతోంది ...'' ఏ కళను ఉందోగాని అమ్మమ్మ కథ సాధ్యమైనంత వివరంగా చెబుతోందమ్మ !

''తాతయ్యగారు పోయిన నాటినుంచీ అమ్మమ్మ ఆయన్నే ధ్యానిస్తూ తనకు వచ్చిన వాళ్ళందరినీ తన పిల్లలుగా ప్రేమిస్తూ ఇంతకాలమూ నిష్కళంక పవిత్ర జీవితం గడుపుతోందమ్మమ్మ ! యిప్పుడమ్మమ్మకి డబ్భై అయిదో యేడు. అయినా తన పిల్లల దగ్గరకు మామూలు సంచారం మానదు. తనకు తాతగారిచ్చిన మాగాణీ పదెకరాలమీదా వచ్చే ఆదాయం తన బిడ్డలందరికీ పుష్కలంగా ఖర్చు చేస్తుంది. కూతుర్ని కని తన పినతల్లి చనిపోతే — లక్ష్మీదేవమ్మను పెంచి పెద్దచేసింది. యుక్త వయస్సురాగానే తగిన వరుడ్ని వెదికి పెళ్లిచేసింది. ఆ లక్ష్మీదేవమ్మను మొదటి కూతురుగానూ, ఆమె భర్త లక్ష్మీపతిగారిని మొదటి కుమారుడుగానూ స్వీకరించింది. లక్ష్మీపతిగారు యోగ్యుడేగాని సంపన్న కుటుంబానికి చెందినవాడు కాదు. ఆయన కోసం కొంత భూమి అమ్మి ధాన్యం మిల్లు పెట్టించింది. అదే తునిలో మొట్టమొదటి మిల్లు. ఆయన వ్యాపారంలో బాగా లాభాలు సంపాదించి — అమ్మమ్మ యింటిని మేడగా మార్చాడు. మేడ పైఅంతస్తు అమ్మమ్మే వాడుకుంటుంది. లక్ష్మీపతిగారు సంపత్తి తామరతంపరగా పొంగింది. ఆయనిప్పుడు మరో మానిమిల్లు కూడా పెట్టారు. తునిలో విపరీతమైన పేరు ప్రతిష్ఠలూ ఆర్జించారాయన. ఇంతచేసినా తన యింటిని తన సొంతంగా ఆయన ఎన్నడూ భావించరు. జానికమ్మగారి ఆజ్ఞ పొందనిదే ఏ పనీచేయడు. వారికి మొదట అమ్మాయి పుట్టింది. జానికమ్మగారిపేరే పెట్టుకొని అల్లారు ముద్దుగా పెంచుతున్నారు.

అమ్మమ్మ మరో కూతురు గునిపూడి భీమారంలో వుంది. ఆమె దూరబంధువు; అంటే తాతయ్యగారి పెదతండ్రి కుమారుడి ఏకైక కుమార్తె. ఆమె పెళ్లినాటికే తండ్రి, సవతి తల్లి చెప్పినట్టల్లాచేసి ఆస్తి పాడుచేశాడు. ఆ కూతురు పెళ్లికూడా జానికమ్మగారే చేసింది. ఇలాగే అమ్మమ్మ కూతుళ్లంతా తలో వూరిలోనూ ఉన్నారు.''

''అమ్మా! మరి నువ్వెలా కూతురివయ్యావు?'' అని ఆశ్చర్యపోతూ అడిగాను.

''ఏముంది ? మా నాన్నగారికీ లక్ష్మీపతిగారికీ ప్రాణస్నేహం ! మా నాన్నగారి సలహా తీసుకోందే లక్ష్మీపతిగారేపనీ చేసేవారుకాదు. మనం భీమవరపు కోట వెళ్లేటప్పుడూ వచ్చేటప్పుడూ తునిలో వారింట మకాం చేసుకొనేవారం. పైగా నేను ఏడాది వయసు పాపగా ఉన్నప్పుడే మా అమ్మ పోయింది. అప్పుడు జానికమ్మగారు మా నాన్నగారి నోదార్చడానికి

సంచారిణీ దీపశిఖ

అక్కడికి వెళ్లారు. 'అప్పారావూ ! మవ్వేం దిగులు పడకు. చక్కగా మళ్లీ పెళ్లి చేసుకో ! చంటిదాని సంగతంటావా ? నువ్వు కన్నావేగాని — ఈ రోజు నుంచీ అది నా కూతురు ! దాని సంగతి నేను చూసుకుంటా ! ?' అందట అమ్మమ్మ ! అమ్మమ్మకి మా నాన్నగారు రెండో కొడుకూ, నేను మూడో కూతుర్నీ !'' అంది అమ్మ ! మరింత ఆశ్చర్యం కలిగింది నాకు. అప్పటి మనుషులూ, వాళ్ల మమకారాలు ఎంత విచిత్రమో !

అమ్మమ్మా మేమూ ఒక శాఖవాళ్లమైనా కామని నాకు మరికొంత కాలానికిగాని తెలియలేదు. ఎప్పుడూ చేతిమొయ్యా డబ్బూ... పదిమందికీ తానే ఖర్చు చేయడమేతప్ప — ఎవరిదగ్గర్నుంచీ ఒక్క నాలుపోగయినా తీసుకుని ఎరగదు అమ్మమ్మ ! మనిషి బక్కపల్చగా పీలగా ఉండేదా - కాని ఆవిడ ప్రేమ మాత్రం ఆకాశమంత విశాలం !

''ఆ మహారాజు నాకింత ఆస్తి యిచ్చి వెళ్లిపోయారా ? ఇంతమంది పిల్లల్ని భగవంతుడివ్వకపోతే ఏంచేసుకుందును ? నాకు లోటేమిటి సుశీలమ్మ తల్లీ ! నాక పధ్నాలుగిళ్ళున్నాయి. ఎవరికీ ఏ లోటూ లేదు. నాకేమిటి దిగులు ?'' అంటూనే అమ్మమ్మ ఆవేళ కన్నీళ్ళు పెట్టుకుంది !

అమ్మమ్మ దేవాలయంనుంచి తిరిగి ఎచ్చేవరకూ మా అమ్మ ఆవిడ కథ చెబుతూనేవుంది. అమ్మో ! అమ్మమ్మకెంత పెద్ద కథ ఉందో ?... అమ్మమ్మ వచ్చేసరికి మా యిద్దరి భోజనాలూ అయిపోయాయి. సామానులు సర్దుకోవడం, ఇల్లు కడుక్కోవడం ముగించిందమ్మ.

వస్తూనే అమ్మమ్మ — ''అదేమే తల్లీ ! ఇంకా నడుం వాల్చలేదుటే ?'' అంది.

''నీకోసమే చూస్తున్నానమ్మా ! ఇదిగో అయిపోయింది !'' అంటూ అమ్మ చేతులు తుడుచుకుంది. మా ముగ్గురికీ హాలులో వరసగా మంచాలు వాల్చి పక్కలు వేసింది. నా మంచంమీద పడుకుని నిద్రపోయినట్లు నటిస్తున్నాను.

కళ్యాణమూర్తుల అలంకరణ గురించి తన్మయత్వంతో వర్ణించిందమ్మమ్మ. దేవుడి కళ్యాణం గురించి చెబుతూంటే — తన పెళ్లినాటి ముచ్చట్లు జ్ఞాపకం వచ్చాయికాబోలు ! చెప్పనారంభించింది. ''నిజమేనమ్మా !... దేవుడి కళ్యాణం చూస్తుంటే నా పెళ్లే జ్ఞాపకం వస్తోంది సుమా ! నా కప్పటికి పన్నెండోయేడు. అమ్మవారి విగ్రహంలా పొట్టిగా ఉండేదాన్ని. 'బంగారు తీగలా మెరిసిపోతోంది' అనేవారంతా ! మీ బాబయ్యకి ఇరవయ్యో యేడు ! పచ్చగా బంగారం కడ్డీలా మెరిసిపోయేవారు నిజంగా ! ఎంత అందంగా ఉండేవారని ! గంగావతరణం బొమ్మ చూశావా ? నడుముకి చేతులు బిగించి సిద్ధంగా నించుని ఉంటాడు ఈశ్వరుడు ! అచ్చంగా అలాగే ఉండేవారే తల్లీ ! పెళ్లినాడు ఆయన్ని చూసినప్పుడే నా పంచప్రాణాలూ తీసి ఆయన పాదాలదగ్గర పెట్టేశానే అమ్మా ! ఆ మహారాజు — ఎందుకో తెలియదు, ప్రాణంకన్నతీపిగా చూసుకునేవారు నన్ను! ఆయనంటే నాకెంత భక్తి తాత్పర్యాలో అంత చనువూను !... ఏదో చెప్పేస్తున్నాను — ఇంతకీ కుర్రనాగమ్మ పడుకున్నాడా ?'' అంది అమ్మమ్మ.

కళ్ళు గట్టిగా మూసుకుని దొంగనిద్ర నటిస్తున్నాను. ఒళ్ళు కదపడంలేదు. నిద్రకీ దొంగనిద్రకీ తేడా ఉంటుందేమో ! అమ్మమ్మకి తెలిసిపోతుందేమోననిపించి నవ్వొచ్చింది. అమ్మో ఎలా నవ్వడం ? అమ్మ నన్నొకసారి పరీక్షగా చూసింది. ''వాడికెప్పుడో నిద్ర పట్టేసిందమ్మా !'' అంది. 'పోనీలే వెర్రినాగమ్మ' అనుకుంటూ తృప్తిపడిందమ్మమ్మ.

''అవునుగాని పిన్నీ! బాబయ్యగారితో దాంపత్య జీవితం సుఖంగా గడిచిందా ?''

''హవ్వ ! అదేమిటే అలా అడుగుతావు ? రామాయణమంతా విని రాముడికి సీత ఏమవుతుంది— అన్నట్లుందే వెర్రితల్లీ ?'' అంటూ అంత జ్ఞాపకాల దుఃఖ భారంలోనూ హాయిగా నవ్వింది అమ్మమ్మ.

క్షణం ఆగి మళ్ళీ చెప్పనారంభించింది; ''ఆ మహారాజు ఆజ్ఞకాలేదు కనక ఇలా బ్రతుకుతున్నాను కాని, లేకపోతే ఆయనతోపాటే చితికెక్కి ఉండేదాన్ని కాదుటే ?... ఏమిటో మనం అనుకుంటాంగాని, మనచేతిలో ఏముందే అమ్మాయ్ ? ఇంతమంది పిల్లల్ని భగవంతుడు నాకు అప్పగించాల్సి ఉండగా తప్పించుకోవడం నా తరమా చెప్పు ?''

అమ్మ ఏమీ చెప్పలేదు. ఏమాలోచించుకొంటోందో — అమ్మమ్మ కూడా మాట్లాడలేదు. కాని మౌనక్షణాలనిండా అమ్మమ్మ తేజస్సు వెలిగిపోతోంది. శూన్యంనిండా అమ్మమ్మ తేజస్సే ప్రసరిస్తోంది.

* * *

అమ్మ ద్వారా విన్న అమ్మమ్మ సంగతులు నాకిప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తూనే ఉంటాయి భూమిమీద వచ్చే కొద్దిపాటి ఆదాయం ఆవిడ ఖర్చులకు చాలలేదు. పదెకరాల మాగాణీ క్రమంగా అమ్ముకుంటూ వచ్చింది. ఇక మూడెకరాలు మిగిలింది. పదిమంది కూతుర్లలోనూ ఎవరింట ఏ పురుడూ పుణ్యం వచ్చినా ఒక కార్డుముక్క రాస్తేచాలు; చేతినిండా డబ్బు తీసుకుని బయల్దేరేదమ్మమ్మ. ఆ పుట్టిన పాపకి, ఆడామగా వివక్షణ లేకుండా వెండి బంగారు నగలుపెట్టేది. ఇంచుమించు పురిటిఖర్చులన్నీ తనే భరించేది. అందుకే యిప్పటికి ఏడుగురు జానికమ్మలు వెలిశారు. ముగ్గురు జానకిరామ్‌లూ పెరుగుతున్నారట ! మొత్తానికి అమ్మమ్మ ఒక పెద్ద కుటుంబానికి మూలవిరాట్‌గా రూపొందింది !

ఆవేళ తెల్లారగట్లే లేపేసిందమ్మమ్మ ! మహాశివరాత్రిమరి. తూరుపు తెలవారకముందే స్నానాలకి బయల్దేరాం. ఐనా అప్పటికే జనం బాగా కమ్మేశారు. నేనూ అమ్మమ్మా నలిగిపోకుండా చూడటమే అమ్మకి బ్రహ్మప్రళయమైంది. స్నానాలు, అభిషేకాలు, పూజలు సజావుగా జరిపి యింటికి వచ్చేసరికి పదిగంటలైంది. ఆవేళ అమ్మా అమ్మమ్మా ఉపవాసం ! అమ్మమ్మ ఆ నాలుగు గారెలూ తినడంకూడా మానేసింది. పాలు మాత్రం తాగింది. అమ్మ పెరుగు అటుకులు తింది. నేనూ ఉపవాసముంటానని పరదాపడితే యిద్దరూ ఖయ్యిమన్నారు. నాకోసం వండిపెట్టింది అమ్మ !

సంచారిణీ దీపశిఖ

పాలు తాగిన అమ్మమ్మ జపంలో కూర్చుంది. లేచేసరికి మూడు గంటలైంది. అస్తమయం వరకూ అమ్మమ్మ శివధ్యానంలోనే వుంది. కీర్తనలూ, శ్లోకాలూ చదువుకుంటూనేవుంది. ఆవేళ సూర్యుడు గొప్ప ప్రకాశవంతంగా వెలిగిపోతున్నాడు. అంతకన్న అమ్మమ్మే ప్రకాశవంతంగా మెరిసిపోతోంది !

నడుములు వాల్చేసరికి రాత్రి పది గంటలైంది. మాటలు సాగడంలేదు. అందరూ మౌనంగా ఉన్నాం. "ఏమే అమ్మాయీ? కునుకుపట్టిందేం?" అంది అమ్మమ్మ

"అబ్బే – లేదమ్మా ! నీ జీవితం గురించే ఆలోచిస్తున్నాను !"

"అదేమిటేవ్ ? నీ వరస బాగుందమ్మా ! నా గురించి ఆలోచనేమిటే వెర్రితల్లీ ? నాకంటె సుఖమూ ఆనందమూ ఎవరికుందే ఈ లోకంలో ! నాకా భగవంతుడి గురించీ – ఆ మహారాజు గురించీ తప్ప చింతేముందే ? ఆయన నాకు పిల్లల్నివ్వక పోతేనేం – భగవంతుడు యింత మంది మంచివాళ్ళని సంతానంగ ప్రసాదించాడా? ఇక నాకు లోటేమిటే?" అంది అమ్మమ్మ దీర్ఘాలు తీస్తూ – కొండంత ధీమాగా !

"నీకు లోటేమిటే పిన్నీ? అదికాదు... నీ జీవితం గురించి తల్చుకుంటూంటే..." అంటూ అమ్మ అర్థోక్తిగానే ఆపేసింది.

అమ్మమ్మ వెంటనే అందుకుంది. అసలలాంటి వాక్యాలు పూర్తికావడం ఆమె కెప్పుడూ ఇష్టం ఉండదేమో !

"బాగుందే – నీ యిల్లు బంగారంగానూ ! నా గురించేముందే ? ఐనా నిండా మునిగినవారికి చలేమిటే, నీ చాదస్తంగాని !" అని గంభీరంగానే అందా ఇంతలో గొంతు జాలిగామారింది. భగవన్నామస్మరణ చేసుకుంటూ నిద్రపోయింది.

ఆమాటు ఎన్నో రోజులుండలేదు. మరో నాలుగు రోజుల్లో బయల్దేరింది.

అమ్మతో తన ప్రయాణం గురించి అమ్మమ్మ ఏవేవో వివరిస్తూంటే అకస్మాత్తుగా నాకు వెక్కి వెక్కి ఏడుపువచ్చింది. 'వెళ్ళిపోకమ్మమ్మా' అంటూ నా ఏడుపు రాగాలలోకి మారింది. ఈ మాటు ఎందుకలా ఏడుపు వచ్చిందో నాకే తెలియదు. అమ్మమ్మ నన్ను దగ్గరకు తీసుకుంది రెండు బుగ్గలూ ముద్దుపెట్టుకుంది. "మళ్ళీ త్వరలో వస్తాను గదురా, చిట్టితండ్రీ ! ఏడవకమ్మా !" అంది. నా ఏడుపు తగ్గలేదు. "ఒసే అమ్మాయీ వీడికి మంచిబట్టలు కుట్టించవే ! ఇంద!" అంటూ పదిరూపాయలు తీసి యిచ్చింది. "ఎందుకమ్మా – నేను కుట్టిస్తాలే!" అంటూనే పుచ్చుకుంది అమ్మ. తీసుకోకపోతే నానా గొడవా చేసేస్తుంది అమ్మమ్మ. అమ్మమ్మ వెళ్ళిపోయింది. కాని నా యేడుపు తగ్గలేదు.

*   *   *

అమ్మమ్మ తరచు వస్తూనేవుంది. ఒక్కోసారి నెలరోజులు వరకూ ఉంటూనూ ఉంది. ఎప్పుడు వచ్చినా తనతోకూడా ఎంతో వెలుగూ సువాసనా తెస్తూనేవుంది. అవును; అమ్మమ్మ హారతి కర్పూరం వంటిది. తనంత తానేహుతమైపోతూ, వెలుతురూ పరిమళమూ ఇతరుల కందిస్తుంది. ఆ అదృష్టం కొద్ది మంది దేవతామూర్తులకు మాత్రమే లభిస్తుంది. అమ్మమ్మ నిస్సందేహంగా దేవత !

ఈమాటు రావడం మాత్రం నా జన్మలో మరచిపోలేను. కార్తీకపౌర్ణమి నాలుగురోజులుందనగా వచ్చింది. వస్తూనే అమ్మతో – "కుర్రనాగమ్మ పుట్టినరోజుకదా అని అర్జంటుగా వచ్చేశానే !" నా పుట్టినరోజు గురించి అమ్మమ్మకెంత జ్ఞాపకమో ! అమ్మ అదే అంటూ హాయిగా నవ్వింది.

మళ్ళీ అమ్మమ్మే అంది – "ముందు బెజవాడ వెళ్ళి సీతాపతిశాస్త్రి దగ్గర నాలుగురోజులు గడుపుదామనుకున్నాను. తర్వాత దారిలో కామేశ్వరినీ, సత్యవతినీ, వర్ధనమ్మనీ చూసి తర్వాతనే నీ దగ్గరకు వద్దామనుకున్నాను ..." అంటూ నన్ను దగ్గరకు పిలిచింది. అప్పుడు చూశాను. ఎందుకనో అమ్మమ్మ కొంచెం చిక్కింది. ఐనా మరింత తెల్లగా ఉంది. మరింత కాంతిగా మెరిసిపోతోంది. మనిషి మాత్రం నలుచున్న తడవలా నీరసంగా తడబడుతోంది. ఈ మాటు ఎప్పుడూ తెచ్చుకొనే నల్లరంగు ట్రంకు పెట్టితేలేదు. చేంతాడు బిగించిలేదు. విజయనగరం వెదురు బుట్టాలేదు; చేతిసంచీలేదు. అన్నిటికీ మారుగా ఒక మంచి తోలు సూటుకేసు, ఒక పేము పెట్టె ఉన్నాయి.

"ఇదేమిటమ్మమ్మోయ్ ! పెట్టెమార్చేశావే!"

"ఔనురా, కనిపెట్టావూ" అంటూ అమ్మ వైపు తిరిగింది. "ఆ లక్ష్మింపతికి నా పాత పెట్టె చూసి అభిజాయిత్యం తోచింది కాబోలు – ఇది నా కోసం తెచ్చి ఏడాదయింది. శలపోరుతున్నాడు. ఈమాటు పట్టుపట్టేశాడేవ్ ! అవునూ, వేడినీళ్ళు ఉన్నయ్యా ? పడెయ్యాలా ? త్వరగా చూడు. మనకి బోలెడు పనుందీవేళ ?" అంది అమ్మమ్మ. ఏమిటా పని అని అమ్మ అడగలేదు. ఎక్కడ్నుంచి వస్తున్నదీ అడగలేదు. విశేషాలేమిటనీ అడగలేదు. వచ్చిరాగానే బండీవాడినుంచి సామానులు పుచ్చుకొని లోపల బల్లమీద పెట్టింది. అలవాటుగ వంగి అమ్మమ్మ పాదాలకు నమస్కరించింది.

ఈమాటు మళ్ళీ అమ్మమ్మ దృష్టి నామీద ప్రసరించింది. "బాబూ ! నీకు పదహారోయేడు వస్తోంది తెలుసా ? బాగా చదవాలి; గొప్ప మార్కులు తెచ్చుకోవాలి. స్కూల్ ఫైనల్‌లో ఫస్టుగా ప్యాసవాలి ! గొప్ప చదువులు చదవాలి. గొప్పవాడివి కావాలి. నీవు పెద్దవాడివవడం నేను చూడను. నేను లేకపోయినా నా మాట జ్ఞాపకం ఉంచుకోవాలిసుమీ ! నువ్వేంచేసినా ఎలా ఉన్నా – నీమీద నీకు విశ్వాసం పెరిగే రీతిగా నడుచుకోవాలి... తెలిసిందా, ఊఁ..." అంది.

నిజానికి ఆవిడ మాటల అంతరార్థం నాకంత బాగ తెలియలేదు. ఏంచెప్పాలో తోచలేదు. సందేహంగానే తలాడించాను. మళ్ళీ అమ్మమ్మే అందుకుంది – "నీకు సరిగా తెలియలేదుకదూ ! వెర్రినాగమ్మా – ఆ మాట చెప్పడానికి సిగ్గేం ? వెంటనే అర్థం కాకపోయినా ఫరవాలేదు. ఆ మాట మాత్రం జ్ఞాపకం పెట్టుకుంటివా అనుభవంలో అదే తెలిసి వస్తుంది !" అంది. ఇంతలో అమ్మ మేమున్న హాలులోకి రావడం చూసింది; "ఏమమ్మా ! నీళ్ళు..."

"కాగే ఉన్నాయి పిన్నీ – స్నానానికి లే !"

"నువ్వుకూడా రా; సాయంచేదువుగాని; కొంచం నీరసంగా ఉంది."

ఈమాటు అమ్మమ్మ నడతా, మాట్లాడే రీతీ ఎంతో విచిత్రమైన మార్పు పొందింది. అమ్మమ్మ మాటలు ఎప్పుడూలేనంత తొందరగా వస్తున్నాయి ! ఇదివరకు తన పనులు ఎవరినీ ముట్టుకోనిచ్చేదికాదు. ఇదివరలో మాటలు తాపీగా దీర్ఘాలుగా సాగేవి. ఇప్పుడో ఆ సంగీతం అదృశ్యమైంది.

కాని ఒంటికి చందనతైలం పూసుకోవడం మానలేదు. తెల్లగా సూర్యకాంతిలా మెరిసే గ్లాస్కో పంచ కట్టుకోవడమూ మానలేదు. సజ్జలోంచి తన దేవుడ్ని బయటపెట్టి పూజ చేసుకోవడమూ మానలేదు. ఆ పనులన్నీ యథావిధిగా జరుగుతూనే ఉన్నాయి.

మరో డబ్బా తీసి అమ్మకిస్తూ –"అమ్మాయీ ఇందులో సగ్గుబియ్యం ఉన్నాయి. పాలుతోటే ఉడికించి – బాగా ఉడికినతర్వాత దింపి పంచదార వెయ్యి. నీళ్ళు పోయకు. నేను గారెలుకూడా మానేశాను, తెలుసా ?... ఎంతో ఒద్దుసుమీ ! చిన్నగిన్నెలేదూ దానితో పెట్టు ! అదే ఒక పూట తింటాను." అంది.

"అదేమిటె పిన్నీ – కాస్త పాయసం తిని ఎలా ఉంటావమ్మా !... వైద్యులింకేమీ తినకూడదన్నారా ?"

"ఒకళ్ళు తినవద్దనేదేమిటే తల్లీ ! నిండా మునిగినదానికి చలేమిటే?" ఆ కొసమాట అమ్మమ్మ అంటూండగా నేను లోపల్నించి హాలులోకి వచ్చాను. అమ్మమ్మ మామూలుగా దీర్ఘం తీసేసరికి నవ్వు వచ్చింది. నవ్వుతూ అమ్మమ్మని చూశాను. అమ్మమ్మ కూడా నవ్వింది. "ఏంరా బాబూ, స్కూలుకి వెడుతున్నావ ? పోనీ యీ నాలుగురోజులూ మానేయకూడదురా ?"

"అబ్బే – ఎలా ? పాఠాలు పోవుటే అమ్మమ్మా !"

"పోనీ ఇవేళకి మానెయ్యి ! మనకి బోలెడు పనివుంది. బయటికి వెళ్ళాలి !" అంది అమ్మమ్మ.

"సరిలే – అయితే వెళ్ళి పెందరాళే వచ్చేస్తాను !" అన్నాను.

అన్నట్లే పన్నెండు గంటలకే వచ్చేశాను. అమ్మమ్మ పీటమీద కూర్చుంది. అమ్మ భోజనం చేస్తూంటే కబుర్లు చెబుతోంది. నేను లోపలికి వచ్చాక విన్న మాటలు మాత్రం యివి: "మొన్న దసరా దశమినాడు మీ బాబయ్య తద్దినం కాదుటే ! లక్ష్మీపతే పెడతాడు. ఆబ్దీకం అన్నమాటే కాని - ఒక పెళ్ళిలా జరుపుతాడు ! ఆవేళ బ్రాహ్మల భోజనాలయ్యాయి. నేను వారి ప్రసాదం రెండు గారెలు తిన్నాను. అంతే, స్మారకం తప్పిపడిపోయాను. మెలకువ వచ్చాక తెలిసింది. శ్రీ మహారాజు స్వయంగావచ్చి ఉపదేశం చేసి వెళ్ళారు. నాకింకెంతో వ్యవధిలేదు. వారి ఆజ్ఞ అయిపోయింది. రేపు మార్గశిర పౌర్ణమికి నాకు ఎనభై ఏళ్ళు వస్తాయి! వారి ఆబ్దీకానికి తిన్న రెండు గారెలూ తప్ప మళ్ళా ముట్టలేదు. ఒళ్ళుగూడా బాగుండటంలేదు ఉన్న

మూడెకరాలూ అమ్మేశాను. పదిహేనువేలు వచ్చింది. తక్కువనే అనుకో! ఐనా చాలా పనులు చేయాలి! నా పిల్లలందరికీ ఏర్పాట్లు చేయాలి!'' అంటూ సుదీర్ఘంగా చెప్పింది అమ్మమ్మ. అమ్మ ఊ కొడుతోంది. హావభావాలు ప్రకటిస్తోంది. భోజనం ముగించింది. నాకూ అన్నం ఒడ్డించింది. అమ్మమ్మ మొగిం చూస్తూ భోజనం చేస్తుంటే — నా మనసులో ఏవో మూగవేదనలో భావాలో తారట్లాడాయి!

*   *   *

బండి తెస్తానని ఎంత చెప్పినా వినక అమ్మమ్మ నడిచే వెడదామంది! అమ్మకిగాని — నాకుగాని — అమ్మమ్మ మనసులో ఉన్న ఆ బోలెడు పనీ ఏమిటో తెలియదు. తిన్నగా బట్టలకొట్టు దగ్గరకు తీసుకు వెళ్ళింది. ఎంత వద్దన్నా వినకుండా నాకూ, అమ్మకీ బోలెడు బట్టలు తీయించింది. మళ్ళీ మళ్ళీ పెట్టుకుంటానో లేదో నువ్వేమీ మాట్లాడకు అంటూ నోరు నొక్కేసింది.

''బాబు పెద్ద చదువుల కెడుతున్నాడా — దొరలాగుండాలి'' అంటూ అమ్మమ్మ నన్ను చూసి మురిపెంతో నవ్వింది. అమ్మమ్మ మాట కాదనే దెవరు ?

అమ్మమ్మకే ఆలోచన కలిగినా ఎవ్వరూ ఆటంకపర్చలేరు. తోచినట్లు చేయవలసిందే. మంచి దర్జీని పిలిపించింది. సూటు ఎలా కుట్టాలో పురమాయించింది. కొలతలు తీసుకోమంది. బట్టలు పట్టుకొని దర్జీ వెళ్లిపోయాడు.

కొట్టు దిగుతూ అమ్మమ్మ అందికదా! ''ఏమో సుశీలమ్మతల్లీ! నువ్వేమీ మొహమాట పడకు. నీకేం కావాలో చెప్పు! రేపు మనవుంటానో కాదో... అయ్యో యింకానా ?... నిండా మునిగిన దానికి చలేమిటన్నట్టు!''

అమ్మ ఏమీ మాట్లాడలేదు

''సరేన్రా! తల్లికీ కొడుక్కీ సరిగ్గా సరిపోయింది. పదండి!'' అంటూ మమ్మల్నిద్దరినీ ఆంధ్రా బ్యాంకుకు తీసుకుపోయింది. ఏజెంటుతో ఏదో మాట్లాడింది. నాకు తెలిసింది మాత్రం చాలా కొంచమే. నా పెద్ద చదువులకోసమని పదిహేను వందలు బ్యాంకులో వేస్తోందని! అమ్మా, నేనూ కలిసి సంతకం చేస్తేతప్ప యివ్వరట! అంతే!

ఇదంతా చూసి మా అమ్మ చెంగు మొగానికి అడ్డం పెట్టుకొని అక్కడే వెక్కివెక్కి ఏడ్చేసింది. నేనేమీ అనలేదు. ఏమంటాను; అమ్మమ్మ చెప్పినట్లు కుర్రనాగమ్మను!

''ఏమిటే తల్లీ — ఈ అట్టహాసం ? నీకేమైనా మతిపోయిందా ? పోనీలే నామీద యిష్టంలేదేమో చెప్పు! మానేస్తాను. నా మనవడికి నేనామాత్రం పెట్టుకోతగనంటావా ?... అయ్యో రాత!...'' అంటూ కొంచం గట్టిగా దీర్ఘాలు తీసింది.

''ఏమిటో పిన్నీ! ఎందుకు చెప్పు యిదంతా!''

''అదిగో ఆ మాటే అనొద్దన్నాను. ఇంకేమన్నా అన్నావంటే — నా నోటినుంచి మంచి మాటలు రావు! తెలిసిందా ? ఇంత బ్రతుకూ బ్రతికినదాన్ని నా నోట చెడ్డమాటలనిపించాలని ఉందా, చెప్పు!''

''అదికాదు పిన్నీ — నీ ఋణం నేనెలా తీర్చుకుంటానమ్మా ?!''

''ఛా... తల్లికీ కూతురుకీ ఋణమేమిటే... పిచ్చితల్లీ! అయినా నాదేముందే! ఆ మహారాజు ఆజ్ఞప్రకారమే చేస్తున్నాను... పదండి.''

*   *   *

ఆవేళే కార్తీకపౌర్ణమి. నా పుట్టినరోజు. నాకు పదిహారేళ్ళు వచ్చాయో లేదో తెలియదుకాని — కావాలని ఆనాడే పుట్టినంత ఆనందంగా ఉంది. ఆవేళ ఉదయంనించీ నా మనసునిండా గొప్ప వెన్నెల కాస్తూనేవుంది. అమ్మమ్మ మా పాలిటి సాక్షాత్తూ దేవతలా కనిపించింది. ఆమె బట్టలు కుట్టించినందుకూ కాదు; నా పేర బ్యాంకులో డబ్బు వేసినందుకూ కాదు! పెందరాళే ఆవేళ అమ్మమ్మే నన్ను నిద్రలేపింది. స్వయంగా అక్షతలు నా తలమీద వేసి దీవించి నూనె పెట్టింది. నా తలంటు కార్యక్రమం ముగిసింది. దర్జీ తెచ్చిన కొత్తబట్టలు కట్టుకున్నాను. సూటు వేసుకుంటే కొత్త వేషం ఏదో వేసినట్లు నాకెంతో ముచ్చటగా ఉంది. ''చూశావే! నీ కొడుకు అచ్చంగా దొరలాగే ఉన్నాడు! నాకు తెలియదు టే! నువ్వేదో అంటావు గాని ? వాడి చాయకీ, అందానికీ ఎంత బాగా అమిరిందో చూడు!'' అంటూ అమ్మమ్మ ముచ్చట పడిపోయింది! నాకు కావలసిన పిండివంటలు చేయించి పెట్టించింది.

మరో నాలుగు రోజులైనా ఉండమని ఎంత బతిమాలినా వినదికాదు. ''నాకింకెంతో వ్యవధ లేదర్రా!'' అంటూ పెట్టెబేడా సర్దుకుంది మరునాడు మూడు గంటల బండికి భీమవరం బయల్దేరింది. వెళ్తూ అమ్మని దగ్గరకు పిలిచి రెండు వందలు చేతికిచ్చి — ''ఇవి నీ దగ్గరుంచు తల్లీ! నేను మళ్ళీ వచ్చినపుడు తీసుకుంటాను.'' అమ్మ సందేహిస్తూనే పుచ్చుకుంది. అమ్మ చేతులు వణికాయి. కళ్ళు నీళ్ళు క్రమ్మాయి!


అమ్మమ్మ అదేం పట్టించుకోలేదు. నన్ను దగ్గరకు పిలిచింది. బుగ్గలు పుణికింది. ''నేను చెప్పిన మాటలు జ్ఞాపకం పెట్టుకుంటావుకదూ?'' అంది. అంతే. మరేమీ చెప్పలేదు.


ఆవేళ అమ్మమ్మని రైలెక్కించి వస్తూ అమ్మా నేనూ వెక్కివెక్కి ఏడ్చాం. అది మొదలుగా నాకిప్పటికీ అమ్మమ్మని తల్చుకుంటేచాలు — కన్నులు తొలకరి మబ్బులైపోతాయి! అలా అమ్మమ్మ వెళ్లిందా — ప్రతిరోజూ అమ్మా నేనూ ఒక్కమారైనా ఆవిడ గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాం. నెలకో పదిహేను రోజులకో, అమ్మమ్మ — తానెక్కడున్నదీ, ఆరోగ్యం ఎలా ఉన్నదీ క్లుప్తంగానైనా ఉత్తరాలు రాసేది. ఈ మారెంచేతో రెండు నెలలయినా ఉత్తరమే రాలేదు! నేను చదువులో పడ్డాను. అమ్మమ్మని తల్చుకొని పుస్తకం పట్టుకుంటే — ఎలాంటి పాఠమైనా క్షణంలో వచ్చేది. దీపం పెట్టుకు కూర్చుంటే చుట్టూరా కాంతిలో అమ్మమ్మే ఎదురై నాకెంతో ధైర్యం చెబుతున్నట్లుండేది! అమ్మమ్మ కాంతి సూర్యుడికీ, చంద్రుడికీ, దీపాలకీ అతీతమైంది కాబోలు!''

*   *   *

శివరాత్రి దగ్గరపడుతోంది. అమ్మమ్మ తప్పకుండా వస్తుందని అమ్మా నేనూ గంపెడాశతో ఎదురుచూస్తున్నాం. అమ్మమ్మ పడుకునే పరుపు బాగా మాసి తూట్లు పడుతోంది. దానికి కొత్తగుడ్డ కుట్టించి — దూది ఏకించి పరుపు కుట్టించింది. అమ్మా నేనూ కలిసి మంచంకూడా బిగించాం!

శివరాత్రి వచ్చేసింది. కాని అమ్మమ్మ రాలేదు ఏమిటో మా యిద్దరికీ తోచలేదు. స్నానాలకికూడా వెళ్ళలేదు. మనసు ఎందుకో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అమ్మకి మరీ దిగులుగా ఉంది. వంట ప్రయత్నం కూడా చేయకుండా వీధి హాలులో అమ్మా





యః యః - ఎమ్మిగనూరు

నవ్వినా, ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి. ఆ కన్నీళ్ళను కూడా దోచుకునే దొరలెందుకు ?

★ ఏమిటండీ యీ పిచ్చిగోల? ఏదో సినిమా పాట పట్టుకుని ఇలా ఇదై పోతే ఎలా ? కన్నీళ్ళు దోచుకునే దొరలేమిటి? ఏడిపించుకుతినే వాళ్ళని అర్థం — అంతే !

రాకెట్‌లా దూసుకుపోతూన్న ధరలని అదుపులో పెట్టడం ?

★ పొదుపుగా తినడం; పొదుపుగా కొనడం; ఉన్న కాస్త ఓపికా — అధిక ధరలని గురించి తిట్టు కుందుకు ఖర్చు చేసెయ్యకపోవడం.

ఎట్టి ప్రభుత్వం ఉత్తమమైనది ?

★ ఏ రాయి అయినా ఒకటే పళ్ళూడగొట్టు కొందుకు ! అధికారంలోకి వచ్చాక — అంతా ఒకటే. చూశాం కదా ?

సి. హెచ్ ఎన్ - నిడదవోలు

మగవాడితో మాట్లాడితే అనుమానించేవారిని ఏమనాలి ?

★ అనుమానం కల్గేలా మాట్లాడ్డం దేనికి ? నిస్సంకోచంగా మాట్లాడండి; పుల్కూ పుల్కూ చూస్తూ ఎవరేనా ఏమేనా అనుకుంటారేమో నన్నట్టు ప్రవర్తిస్తూ—అందరి దృష్టినీ ఆకర్షిస్తా రెందుకు ? అనుమానిస్తున్నారని బాధపడడం ఎందుకు ? !

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

కె బి హెచ్ ఆర్. - దావణగిరె

మన సమాజంలో పురుషునికి కొన్ని బాధ్యతలు, స్త్రీలకు కొన్ని బాధ్యతలు ఉన్నాయికదా. అంటే స్త్రీ ఇంటిని చక్కదిద్దుకొనటం, పిల్లలను భర్తను శ్రద్ధగా చూడడం...

★ అలి ఎవరు నిర్ణయించారు ? దేవుడు ఆడదై వుంటే పురిటి నొప్పులూ, పిల్లల పెంపకం తప్పకుండా — మగవాడి బాధ్యతగానే రాసేవాడని నా నమ్మకం. బాధ్యతలు — బరువులు పంచుకోడాలూ కాలాన్నిబట్టి మారుతూవుంటాయి; ఈనాటి స్త్రీ ఇంగితం ఎరిగినది — కనుకనే ఇల్లూ వాకిలి పిల్లా పాపా-కాక చేదోడువాదోడుగా కూడా వుంటూంది... అలాంటప్పుడు అంతమేరకేనా ఆమె బాధ్యతలు ? కొంతైనా తగ్గించాలన్న ఆలోచన సహజీవులకి రావాలి కదా అన్నదే నేటి స్త్రీ బాధ.

వెంకట్ - ఉరవకొండ

మీ దృష్టిలో వాస్తవానికి ఊహకు మధ్య దూరాన్ని జతపరిచేవి ఏమిటంటారు ?

★ చేతలు.

కబీరు - వేపరాల

దూషణ భూషణ తిరస్కారాలని సమదృష్టితో స్వీకరించకల్గిన మీకు ప్రత్యేక నోబుల్ బహుమతి రావాలని కోరుకుంటున్నాను.

★ థ్యాంకూ ! ఇస్తామని ఎవరూ రావడం లేదయ్య కబీరూ. పైపెచ్చు — వినుక్కుంటే 'వనశేఖర' బదులుచెప్తే గిరశేఖర !! ఎలా చావడం ? రాసుకుంటూ కూనిరాగం తీసే స్వాతంత్ర్యం కూడా పోయిందనుకో యింట్లో — ఎక్కడ ఖరశేఖర బిరుదిచ్చేస్తార పిల్లలని ! పిలిచి పిల్లనిస్తామంటే వంకలెంచే రోజులు ! బిరుదిస్తామన్నా — పుచ్చుకునే ముందు భయపడాలి. అందుకే ఆలోచిస్తున్నానయ్యా.

ఎ. ఎన్. ఆర్ - హిరమండలం

ఈ రోజుల్లో పిల్లలు తల్లితండ్రుల మాటలకు ఏమాత్రం విలువ నివ్వకుండా ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారు. పెంపకం లోపమా ? కాలం మార్పా ?

★ రెండూను. కాలంతో పిల్లలు మారినట్టు పెద్దలు మారరు. తమ విలువలే — రాటుతేలినవన్న పట్టుదలేతప్ప — కాలం మారింది — మన విలువలకి కాలదోషం పట్టిందేమో అని, కుర్రవారి దృష్టితో ఒక్కసారి ఆలోచించి చూద్దామనీ — అనుకోరు. ఎక్కడైతే — ఒత్తిడి వుంటుందో అక్కడంతా — ఘర్షణ తప్పదు.

నేనూ దిగాలుపడి కూర్చున్నాం. అమ్మమ్మ గురించే మాట్లాడుకుంటున్నాం.

వీధిలోంచి కేక వినిపించి పరుగుపెట్టాను ! ఇంకేముంది ? టెల్రిగాం ! అమ్మమ్మ చనిపోయిం దనీ, వెంటనే బయలుదేరి రమ్మనీ — లక్ష్మీపతిగారు ! ఆ వాక్యం చదివి వినిపించేసరికే అమ్మ మ్రాన్పడి పోయింది !

"ఇలాంటి ఉప్పెనేదో వస్తుందని నాకు ఉదయంనించీ తడుతూనే ఉందిరా బాబూ ! లే — పెట్టెలోనీ బట్టలూ నా బట్టలూ సర్దు ! ఇంకేముంది ? పద బయల్దేరుదాం !"

అమ్మగాని నేనుగాని బావురుమని ఏడవలేదు. కన్నీళ్ళు మాత్రం ఎంత తుడుచుకున్నా ఆగడంలేదు ! టెల్రిగ్రాం చేరిన ఒక గంటకే రైలెక్కాం. ప్రయాణం చేస్తున్నంతసేపూ అమ్మ నాతో ఒక్క మాటయినా మాట్లాడలేదు. ఇద్దరమూ ముఖ ముఖాలైనా చూసుకోలేదు ! మేము లక్ష్మీపతి గారింటికి వెళ్ళేసరికి అమ్మమ్మ — హాయిగా నిద్ర పోతున్నట్లేవుంది. ఒంటినిండా రంగురంగుల పువ్వులు ధరించింది. గొప్ప సువాసనగా అగరు వొత్తులు వెలుగుతున్నాయి. ఒళ్ళంతా హారతి కర్పూరంపొడి వాసనలు చిమ్ముతోంది !

అప్పటికప్పుడే ఇద్దరు ముగ్గురు కూతుళ్ళు వచ్చారు. ఇద్దరు కొడుకులు కూడా వచ్చారు. ఆ వూళ్ళో జనం ఎంతమంది వచ్చారో ! వెడుతున్న వారు వెడుతూంటే — వస్తున్నవాగు వస్తూనే ఉన్నార. "సుశీలమ్మతల్లీ వచ్చేవా ? మనకింక

సంచారిణీ దీపశిఖ

అమ్మ లేదు !" అంటూ బావురుమన్నారు లక్ష్మీపతి గారు ! లక్ష్మీదేవమ్మ మాట చెప్పనే అక్కర్లేదు. అమ్మని కావిలించుకొని ఒక్కటే రొదగా యేడుస్తోంది ! అమ్మ అందరినీ తప్పించుకొని వెళ్ళి అమ్మమ్మమీద పడిపోయింది. నెత్తీనోరూ బాదుకుంటూ అప్పుడు బావురుమంది. నేనూ మరోప్రక్క అమ్మమ్మ చేతిని పట్టుకొని కూనిరాగాలు తీస్తున్నాను.

లక్ష్మీపతిగారింటి ఆవరణంలో జనం పోగులు పోగులుగా ఉన్నారు. ఎవరి నోట విన్నా జానికమ్మగారి కీర్తిగానమే వినిపిస్తోంది.

అమ్మమ్మ పడుకున్నదగ్గరకి అప్పుడే వచ్చారొక ముసలాయన. కర్ర ఊతంతో ఒంగిపోయి నడుస్తు న్నాడు. తొక్కలు వ్రేలాడుతున్నాయి. వచ్చి తల దగ్గర కూర్చున్నారు. "జానికమ్మతల్లీ వెళ్ళి పోయావా ?" అన్నాడు ఒణుకుతున్న గొంతుతో ! మహాతల్లి దీపంలా వెలిగింది... దీపంలాగే వెళ్ళి పోయింది. మనమే దురదృష్టవంతులం ! ఐనా ఎవరూ ఏడవకూడదమ్మా... ఆ మహనీయురాలు దేవత ! మన యేడుపులు చూడలేదమ్మా ! ఎందరి కష్టాలకాదుకొందో ! ఎన్నెన్ని గుప్తదానాలు చేసిందో "మహాతల్లి !" అంటున్నాడాయన. ఏడవవద్దంటూనే ఆయన వెక్కివెక్కి ఏడుస్తున్నాడు !

మధ్యాహ్నం రెండు గంటలకల్లా అమ్మమ్మ కూతుళ్ళు పదిమందీ వచ్చారు. కొడుకులు నలుగురూ జమాజట్టీల్లా సిద్ధంగానే ఉన్నార. ముగ్గురు కొడుకులూ మూడు భుజాలు కాయగా —

వర్ధనమ్మపిన్ని భర్త నారాయణమూర్తి నాల్గో కొమ్ము కాశారు. లక్ష్మీపతిగారు తలగోరు పట్టారు. వెనకగా కూతుళ్ళంతా నడవగా — అమ్మమ్మ పూలరథం కదిలింది. ఇంతలో వచ్చిన ముసలాయన— "శ్మశానానికి స్త్రీలు రావడం రివాజుకాదమ్మా ! మీరు వెనక్కి తగ్గండి ! ఆవిడకేం మహనీయురాలు! వెళ్ళిపోతోంది." అన్నారు. అయినా ఒక్కరూ వినిపించుకోలేదు. జానకమ్మ అక్కయ్య మాత్రం నన్ను పట్టేసుకుని వెళ్ళనిచ్చిందికాదు.

అమ్మమ్మకి అగ్నిసంస్కారం చేస్తుంటే — ఏదో తేజస్సు లేచి ఆకాశంలోకి వెళ్ళిపోయిందట ! స్పష్టంగా తనకి కనిపించిందని వర్ధనమ్మపిన్ని సత్యవతిపిన్నితో చెబుతూండగా నేను విన్నాను.

లక్ష్మీపతిగారు — కర్మ పదిరోజులూ వైభవంగా జరిపారు. పెద్ద పెళ్ళిలాగే జరిగింది. వెనకాముందూ చూడకుండా దశదానాలూ చేశారు. ప్రతిరోజూ ప్రతివారూ అమ్మమ్మ గురించే మాట్లాడుకొనేవారు. ఆ నోటా ఆ నోటా వినగా నాకు తెలిసిందేమిటంటే అమ్మమ్మ తన డబ్బంతా కొడుకులకీ కూతుళ్ళకీ తనకి తోచినవిధంగా ముట్ట చెప్పిందట !

ఇంతకీ అమ్మమ్మ వెళ్ళిపోయింది. ఆవిడ సంచరించే దీపంవంటిది ! ఆమె ఎవరిదగ్గరకు వెస్తే వాళ్ల మొగాలు కాంతిలో తళతళలాడేవి. అలా నడచి ముందుకు వెళ్లిపోతే మళ్లీ చీకటి వ్యాపించేది. ఇప్పుడామె మళ్లీ తిరిగిరాదు. ఆ దీపం ఏ ఆవలి లోకాలకు వెళ్లిపోయిందో ? ఎన్ని మొగాలపై చీకటిపడి పోయిందో ! !

రేపటి దినముల గూర్చిన తీయని తలపులు



పిల్లలు అతి మెత్తనివారు, రక్షించుకోలేనివారు, అమాయకులు...... .

వారికి ప్రేమ, సంరక్షణ, భద్రత అవసరం.

ఇంతేగాదు. వారి అవసరాలు పెరుగుతాయి. మంచి విద్యతో మొదటిశ్రేణి విద్యార్థులుగా, మంచి ఆరోగ్యంతో ఉత్తమశ్రేణి క్రీడాకారులుగా, ఉజ్వలమైన జీవితారంభంతో వారి భవిష్యత్తు ఆనందదాయకంగా వుండాలి, దేదీప్యమానమైన భవిష్యత్తుతో.

వారి యీ కలలు నిజంకావాలంటే మీరు ముందుగానే చక్కగా పథకాలు వేయాలి. కార్పొరేషన్ బ్యాంక్ వారితో సంప్రదించి మీరు చక్కని పథకాలు వేయండి.

కార్పొరేషన్ బ్యాంక్ వారివద్ద అనేక పొదుపు ప్రణాళికలు సిద్ధంగా వున్నాయి. మా క్యుములెటివ్ డిపాజిట్ ప్రణాళిక మీలాంటి వారికొరకే తయారైంది. ప్రతినెల కార్పొరేషన్ బ్యాంక్ నందు రు. 50/- చెల్లించేట్లు యేర్పాటుచేయండి మీ డబ్బు చేతులుమారుతూ మీకు తగినంత మొత్తం వచ్చేట్లు చేస్తుంది.

కాలము	నెలకు రు. 50 వంతున చెల్లించిన మొత్తం	ఫలితకాలమందు చెల్లింపబడగల మొత్తం
12 నెలలు	రు. .600	రు. 625-00
24 నెలలు	రు. 1200	రు 1311-50
36 నెలలు	రు. 1800	రు. 2104-00
48 నెలలు	రు. 2400	రు. 2955-50
60 నెలలు	రు. 3000	రు. 3895-50
84 నెలలు	రు. 4200	రు. 6078-50
120 నెలలు	రు. 6000	రు. 10278-50

నెలసరి వాయిదాలలో రు. 5/- మరియు అందుకు గుణకములు అంగీకరింపబడును.

ఇప్పుడే వున్నదంతా ఖర్చుపెట్టుటకు బదులు యిలాచేయడం యేంతో మంచి పద్ధతి.

కార్పొరేషన్ బ్యాంక్‌నకు తప్పక రండి.

కార్పొరేషన్ బ్యాంక్

76 యేండ్లుగా విధి నిర్వహణ కంకితమైయున్న బ్యాంకింగ్ సంస్థ.

maa (S) CB 187 TEL

(గత సంచిక తరువాయి)



ఇంకా ఉంది]

కరుణ

ఎమ్. హేమలత



"అనూ ...! నా కళ్ళజోడూ, కత్తెర ఇలా పట్టుకురా."

రామారావు వేసిన కేకకి చేస్తున్న పనిని అక్కడే వదిలేసి గబగబా వచ్చింది అన్నపూర్ణ. కుర్చీలో కూచున్న రామారావుకి కళ్ళజోడు అందిస్తూ, "ఉత్తరం చదవటానికి కత్తెరెందుకో...! ?" అంది అన్నపూర్ణ

"కనిపించటంలా ... ? సాదా వుత్తరం కాదే యిదీ...అల్లుడు స్టేట్స్ నుండి రాసిన వుత్తరం. ఈ ఫారిన్ వుత్తరాలని ఎన్నిమార్లు చింపినా – ఎటునుండి మొదలెట్టి చింపాలో అర్థమై చావదు..." వుత్తరాన్ని కత్తెరతో కట్ చేస్తూ అన్నాడు, రామారావు.

'కబుర్లేవిటో చెప్పరాదూ, మీలో మీరే చదువుకోకపోతే ...!" అన్నపూర్ణ గోడ కానుకొని చతికిలబడుతూ అంది.

"సొంతం చదవనివ్వవే చెప్తాను. ఆఁ అల్లుడూ – కరుణ ప్రియను తీసికొని ఈ నెలాఖరుకి వస్తారట. పుట్టిన పాపాయికి 'ఉష' అని పేరు పెట్టారట."

వింటున్న అన్నపూర్ణ హృదయం బాధతో అలమటించింది. తను కన్నకూతురు, తన నోముల పంట – ఉష – అల్పాయుష్షుతో తనువు చాలించింది. ఉష వద్దనుండి వుత్తరం అంటే ఎంత వుబలాటపడేది తను. ఉష వస్తున్నానని వుత్తరం వస్తే ఎంతలా ఎదురుచూసేవారు.

అవన్నీ ముగిసిన అధ్యాయాలు. కానీ ఈనాడో ? ఉషని పోగొట్టుకున్న వినోద్ – అదే తన అల్లుడు పాపాయి పోషణ కోసరం అంటూ నిముషాలమీద కరుణని పెండ్లి చేసుకొని అమెరికాకి వెళ్ళిపోయాడు. ఈనాడు తన భార్యతో కూతురితో – కాదుకాదు – కూతుర్లతో వస్తున్నాడు. కాని, తనకేం మిగిలింది ... ? తీరని అశాంతి... అంతులేని నిరాశతప్ప. ఒక్కగానొక్క కూతుర్ని పోగొట్టుకున్న తామిద్దరూ మోడుల్లా మిగిలిపోయారు. అన్నపూర్ణ ఆలోచనల్లో కిజారబడిం. రామారావు, "అనూ! ఏంటా పరధ్యాన్నం ? నేను చెబుతున్నదేమైనా వింటున్నావా ? ఇంకా నాలుగేరోజులు! అల్లుడు, పిల్లలు వాళ్ళ వూరెళ్ళి మళ్ళీనెల మొదటివారంలో యిక్కడికి వస్తారట. 'మిగిలిన రోజులు అక్కడే గడుపుతాం' అంటూ వ్రాసాడు, వినోద్..."

భర్త మాటలని అందిపుచ్చుకున్న అన్నపూర్ణ "ఏమండీ ...? నాదొక చిన్న కోర్కె. అప్పుడంటే ఉష మరణించిన క్రొత్తలవి. ప్రియని వదిలి వుండలేనంటూ తీసికెళ్ళిపోయాడు. మరిప్పుడు వారికింకొక పాపాయి కూడా పుట్టింది. మన మనమరాలు ప్రియని యిక్కడేవుంచి వెళ్ళమని అడుగుదామండీ – అల్లుడు కూడా ఒప్పుకుంటాడనే అనిపిస్తున్నది. చూడండి – ఇల్లంతా బోసిపోతూ ఎలావుందో ...!" కంఠం నిండుకరావటంతో మాటలాపేసింది, అన్నపూర్ణ.

"పిచ్చిదానా! అనవసరంగ ఆశలు పెంచుకోకు. ఎవరి బిడ్డలమీద ప్రేమ వాళ్ళకుంటుంది. వినోద్ తన బిడ్డను మనదగ్గర వుంచుతాడటే... ?"

"సవతి తల్లే కదండీ! అందులో వాళ్ళకొక పాపకూడా పుట్టిందిగా! ఈ పాటికి ఎలాగయిన ప్రియ మీద ప్రేమ తగ్గేవుంటుంది, ఆ అమ్మాయికి అదీకాక, కరుణ అక్కడ జాబ్ చేస్తున్నదట కదా! ఇద్దరి పిల్లల్ని సాకటం వాళ్ళకి సులభమంటారా ? ప్రియను మనదగ్గర వుంచుకోటానికి మహారాజులా ఒప్పుకుంటారు. కావాలంటే చూడండి."

భార్య ముఖంలోకి ఒక్కమారుచూచి రామారావు "సరే నీ యిష్టం, నీ కంత నమ్మకముంటే నే నెందుకు కాదనాలి. సరే. అలాగే అడుగు. కానీ నన్నుమాత్రం ఈ

విషయంలో జోక్యం కల్పించుకోమని అడక్కు'' అని అన్నాడు.

''అలాగేలెండి. నేనే కరుణని అడుగుతాను'' అన్నపూర్ణ మనస్సులో అప్పుడే అంతులేని ఆశావీచికలు... ఆనందం దివిటీలా వెలిగిపోతున్న అన్నపూర్ణ ముఖాన్ని చూచి రామారావు బాధగా నిట్టూర్చాడు.

*   *   *

''మమ్మీ ... మమ్మీ, ఇక్కడచూడు ... ఇంట్లోనే హెలికాఫ్టర్స్ ఎలా తిరుగుతున్నాయో ?!'' సంబరంగ చప్పట్లు చరుస్తూ కరుణని చుట్టేసింది ప్రియ.

''హెలికాప్టర్స్ ఏమిటమ్మా...!'' విస్తుపోతూ అంది, కరుణ.

''ఔను మమ్మీ— అదిగో చూడు అక్కడ...'' సీలింగ్ ఫాన్ కేసి చూపిస్తూ అంది ప్రియ.

పకపక నవ్వింది కరుణ! కడుపు పట్టుకొని మరీ నవ్వింది!!

మమ్మీ ఎందుకు నవ్వుతోందో అర్థంకాని ప్రియ— బుంగమూతి పెట్టుక నిల్చుంది.

కరుణ

''నా చిన్నారీ...! నీ బుర్ర ఎంత చురుకుగా పనిచేస్తోందే...'' ప్రియని పైకెత్తి ముద్దుల వర్షం కురిపిస్తూ అంది కరుణ.

''ఏమండీ...! విన్నారా!! మీ ముద్దుల కూతురు సీలింగ్ ఫాన్‌ని చూసి హెలికాఫ్టర్ అంటూంది...'' అంటూ, రామారావు వినోద్‌ల దగ్గరికి తీసికెళ్లింది ప్రియని.

ఒక్కక్షణం అర్థంకాలేదు వినోద్‌కి. వెంటనే ''ఓ ... అదా!'' అంటూ తనూ నవ్వేసి, ''ఏంలేదు మామగారూ! మా కక్కడ సీలింగ్‌ఫాన్స్ — అవీ — వుండవుగా. అందుకని...వాటిని హెలికాఫ్టర్స్ అనుకుంది ప్రియ'' అని అన్నాడు.

రామారావు కూడా వాళ్ళ నవ్వులో భాగం కల్పాడు.

''రా తల్లీ! ఇలా'' అంటూ మనుమరాల్ని పిలిచాడు రామారావు.

''ఉహుఁ నేరాను'' అంటూ కరుణ మెడని మరింత గట్టిగా వాటేసుకుంది ప్రియ.

''కొత్త కదండీ నాన్నగారూ! కొద్దిగా అలవాటయితే తనే వస్తుంది; పద బుజ్జి మనం అమ్మమ్మ దగ్గరి కెళ్దాం. అమ్మమ్మ ఒక్కతే వంటింట్లో కూచుని మనిద్దర్ని తిట్టుకుంటూ వుంటుంది.'' ప్రియ నెత్తుకొని లోపలికెళ్తున్న కరుణని మతిలేనివాడిలాగ చూడసాగాడు రామారావు.

''ఇన్నాళ్ళ కెన్నాళ్ళకు 'నాన్నగారూ' అన్న పిలుపుకి నోచుకున్నాను. పరాయి పిల్లయినా ఎంత ఆత్మీయంగ పిల్చింది...'' చెమ్మగిల్లుతున్న కళ్లని పేపర్లో దాచేసాడు రామారావు.

*   *   *

''అబ్బబ్బా ప్రియా! నీ అల్లరి మరీ మితిమీరిపోతున్నదే! ఇప్పటికిప్పుడు ఐస్‌క్రీమ్ తెమ్మంటే ఎలా తేను...? ఇదేమైనా మనిల్లా... అలా ఫ్రిజ్‌లో పెట్టి యిలా బయటికి తీయటానికి...? అందులో ఇక్కడ దగ్గర్లో అయిస్ పార్లర్ అయినా లేదు. నా బంగారు తల్లివి కదూ! ఇప్పటికి బోర్నవిటా

కరుణ

తాగెయ్యి పాయంత్రం డాడీ నువ్వూ నేను వెళ్ళి అయిస్ క్రీమ్ తిందాం... ఏం...?'' బుజ్జగిస్తూనే పాల గ్లాసు ప్రియ నోటిదగ్గర పెట్టింది కరుణ.

''నాకేం వొద్దు పో...'' అంటూ ప్రియ గ్లాసు ఒక్క తోపు తోసింది. గ్లాసు ఎగిరి అవతల పడ్డది. బోర్నవిటా అంతా నేల పాలయింది. విసురుగా వెళిన గ్లాసు—అదృష్టం బాగుండి- అక్కడే పారాడుతున్న పాపాయిమీద కాక పక్కన పడ్డది.

''అయ్యయ్యో! ఎంతప్రమాదం తప్పింది'' అంటూ, అన్నపూర్ణ గబుక్కునవచ్చి ఉషను ఎత్తుకొంది

కోపంగా ప్రియనే చూస్తున్న కరుణ—లోనికెళ్ళి వెంటనే ఒక పాతబట్ట తెచ్చింది. దాన్ని ప్రియ చేతికిస్తూ- ''ఊఁ... ఈ నేలంతా శుభ్రంగా తుడువు...'' అంది.

మమ్మీకి చాలా కోపం వచ్చిందని గ్రహించిన ప్రియ మారు మాటాడక క్రింద కూచొని పాలు తుడవటం మొదలు పెట్టింది.

ప్రియనలా చూచిన అన్నపూర్ణ హృదయం తరుక్కుపోయింది. అదే కన్నతల్లి అయితే బిడ్డనంత కఠినంగా శిక్షిస్తుందా? నిండా మూడేళ్ళయినా నిండని పసికూనకేం తెల్సు? పనిమనిషిలా పనిచేయిస్తుందా?

''నేను శుభ్రం చేస్తాను- ఇలా ఇవ్వు ప్రియా!'' అంటూ ముందు కొచ్చింది అన్నపూర్ణ.

''అమ్మా! నువ్వూరోకో. ఒక్కమారాపిల్ల చేత శుభ్రం చేయిస్తే ఇంకొక్కమారలా పడేయదు!''కరుణ అన్నపూర్ణను అడ్డగించింది. విస్మయంగా చూస్తూ వుండిపోయింది అన్నపూర్ణ

బట్ట తీసికెళ్ళి అవతల పడేసి వచ్చిన ప్రియ కరుణ దగ్గరికి రాబోయింది.

''సారీచెప్పు మమ్మీకి'' అంది, యింకా కోపంగానే కరుణ.

''సారీ మమ్మీ!'' అంది దీనంగా ప్రియ.

''అలా... అది... ఇప్పుడు మా ప్రియ గుడ్ గాల్'' అంటూ ప్రియని దగ్గరికి తీసుకుంది కరుణ.

అన్నపూర్ణ యిదే మంచి అదను అనుకుందేమో! నెమ్మదిగా మొదలెట్టింది- ''కరుణా ఈ పెంకి ఘటాన్ని ఎలా భరిస్తున్నావ్ నువ్వు?''

"ఏలా అంటే ఏంచెప్పనమ్మా! ఒక్కొక్క మారు ఏంత బంగారు కొండలా వుంటుందో మరొక్కమారు మొండి ఘటమై కూర్చుంటుంది" ప్రియ తల నిమురుతూ అంది కరుణ.

"ఈ పిల్ల ఒక్కతే అయితే ఫర్వాలేదు. చంటిపిల్ల కూడా కదా! అందులో నువ్వు జాబ్ చేస్తున్నావు కూడాను! ఈ పిల్లలతో ఎలా వేగుతున్నావో ఏమో" అన్నపూర్ణ సానుభూతిగా అంది.

"ఏం చెయ్యమంటావు చెప్పమ్మా! ఈ పిల్లలిద్దరితోనే అయితే ఫర్వాలేదు. మీ అల్లుడుగారు కూడా చంటిపిల్లలతో సమానం. ఆయనకి చేతికన్నీ అందివ్వాలి. సమయానికి తిండి కూడా గుర్తు చేయాలి. ప్రియా! నీ గొడవలో పడి చెల్లికి ఫేరక్స్ పెట్టడమే మర్చిపోయాను. పద నీక్కూడా పెడతాను. ఫేరక్స్‌లో అరటిపండు వేయనా నీకు?"

"హాయ్ హాయ్ మమ్మీ! చెల్లికి కూడా అరటిపండు పెడతావా?" గంతులేస్తూ కరుణ వెంబడి పరుగెత్తుతున్న ప్రియనిచూస్తూ తను అడగదల్చుకున్న మాట అడగలేకపోయినందుకు చింతిస్తూ కూచుండి పోయింది అన్నపూర్ణ.

* * *

"అనూ! 'నేను అడుగుతాను, అడిగి ఒప్పిస్తాను' అని అన్నావుగా! ఏదీ యింకా అమ్మాయిని అడిగినట్టు లేదే! వాళ ప్రయాణం ఎల్లుండే. నీకు తెలుసుకదా!" ఉషని ఉయ్యాలలో వేసి వూపుతున్న భార్యచెంతకి నడిచాడు రామారావు.

"ఏదీ! అడగటానికి తగ్గ అవకాశమే రాలేదే! ఎంతసేపూ ఈ ప్రియ మమ్మీమమ్మీ అంటూ కరుణ వెంబడే తిరుగుతూంది" విసుక్కుంది, అన్నపూర్ణ.

"ఏ మాటకామాటే చెప్పాలి అనూ! ఆ అమ్మాయిని చూస్తే సవతి తల్లి అని ఎవరైనా అనుకుంటారా?" రామారావు ప్రశ్నకి వెంటనే సమాధానం చెప్పలేకపోయింది అన్నపూర్ణ.

"ఆ మాట నేను పూర్తిగా కాదనను. కానండి, ఇప్పుడయితే ఉష ఆర్నెల పసిగుడ్డు కాబట్టి దీనిమీదంత ప్రేమ పెరగలేదు. అదే రేపు ఉష కాస్త పెద్దదై కబుర్లు మొదలెట్టి ఆటపాటలతో తల్లిని మురిపిస్తే – ఇంకెక్కడి ప్రేమ? అప్పుడే పరాయిదయిపోతుంది మన ప్రియ!"

"నాకుమాత్రం నీ మాటల మీద గురి కుదరటంలేదు. ఈరోజుచూడు – షికారుకని బయలుదేరారు కదా భార్యాభర్తలు. ఉషనయినా ఇంటిదగ్గర వదిలి పెట్టడానికి ఒప్పుకుంది కాని కరుణ, ప్రియని మాత్రం ఇంట్లో విడిచిపెట్టలేదు."

"ఆఁ సంబడం ... చంటిపిల్లతో బయటికెళ్టటం – 'చీదర' అని వదిలిపెట్టింది ఉషని" ఉయ్యాలని మరొకమారు గట్టిగ వూపింది అన్నపూర్ణ.

* * *

"మమ్మీ! నా బట్టలు కూడా సూటుకేసులో సర్దుతావుకదూ!" సీరియస్‌గా అంది ప్రియ, సూటుకేసు ముందు కూచుని బట్టలు సర్దుకుంటున్న కరుణతో.

"ఏం! ఎందుకొచ్చింది నీకా సందేహం?" ఆశ్చర్యంగా అడిగింది కరుణ.

"ఇదిగో! ఈ అమ్మమ్మే ... నీ బట్టలెందుకు సర్దడం, అంటూంది చూడు మమ్మీ" జవాబుకా అన్నట్టు కరుణ ముఖంకేసి చూచింది ప్రియ.

అన్నపూర్ణ కరుణ దగ్గిరికి వచ్చి కూచుంది. తననిచూచి లేవబోయిన కరుణను వారించింది

"కూర్చో కరుణా – లేవకు, ప్రొద్దుట నుండి నీతో ఓ విషయం చెప్పాలని – కాదు కాదు – అడగాలని అనుకుంటున్నాను. రేపే కదూ మీ ప్రయాణం?" అంది అన్నపూర్ణ.

"ఔనమ్మా! రేపే – మద్రాసు వెళ్లి అక్కణ్ణించి బొంబే ఫ్లైట్ కేచ్ చేస్తాము" అంది కరుణ.


"చూడమ్మా! నా కూతుర్లాంటిదానివి. నే నడిగేదాంట్లో తప్పేమైనా వుంటే మన్నించు."

"అదేంటమ్మా, అలా మాట్లాడుతున్నావ్? చిన్ననాడే తల్లిని కోల్పోయి సవతి తల్లి చేతిలో పడరాని పాట్లుపడి కన్నతల్లి ప్రేమానురాగాలకు కరువయిన నేను – మళ్లీ ఇన్నాళ్లకు నీలో నా మాతృమూర్తిని చూసుకుంటున్నానమ్మా! బిడ్డదగ్గర తల్లికి సంకోచాలుండకూడదంటారు. అసలు నేనే నిన్నూ –నాన్నగారిని ఓ సహాయం చేసిపెట్టమని అడగాలనుకుంటున్నాను."

ఈమారు విస్తుపోవటం అన్నపూర్ణ వంతయింది. వెన్వెంటనే ఆమెకు పరిస్థితి అర్థమయింది. వెదుకపోయిన తీగ కాలికి చుట్టుకోబోతూంది. తానడగబోయేది కరుణ అడగనున్నదా?! సంబరపడి పోయింది, అన్నపూర్ణ.

"అడుగమ్మా! చిన్నదానివి, నువ్వే ముందడుగు ..." అంది అన్నపూర్ణ.

"మరేంలేదమ్మా! మీరు చూస్తున్నారు కదా! ఈ ఇద్దరు పిల్లలతోనూ వేగలేక చస్తున్నాను మరీ యీ పెద్దదానితో. తెలిసీ తెలియని వయసు ఈ ప్రియది. అదంటూరా – పాలుత్రాగే పసిపాప. ఇద్దరం



వారఫలం

11-12 1981 శుక్రవారం మొదలు 17-12-1981 గురువారం వరకు

మేషం : వారమంతా శుభంగా మీకు యోగ్యదాయకమే. సర్వానుకూలత చేకూరగల వారం. కనిష్ఠులను గూర్చియో, సంతానాన్ని గూర్చియో, ఆలోచనలేవో రేకెత్తనున్నవి. మీకు సంబంధించిన వ్యాపారంలో మార్పులు చేయవలసి రావటమేగాక, విస్తరణకు అవకాశమున్నది. స్త్రీలకు : వృత్తి, ఉద్యోగ సమస్యల పరిష్కారం కాగలవు.

వృషభం : దూర బంధువులనుండి మంచి వార్తలేవో వినగలరు. ఆదాయాభివృద్ధికి, వ్యాపార ప్రగతికి అనుకూలవారం. ఇనుప వ్యాపారం, కార్ఖాన వ్యాపారం ఒక వేళ భారీ వ్యాపారమయితే అదీ బాగా సాగిపోతుంది. స్త్రీలకు : జీవితంలో నూతనాధ్యాయం కానున్నవారం.

మిధునం: దూర ప్రాంతాలనుండి అనుకూల వార్తలు వినగలుగుతారు. ఆరోగ్యలోపం గలదు. అర్ధాష్టమశని కారకుడు. శని గ్రహప్రీతి, శ్రోత్రాదుల అవసరం. వ్యాపారం పెద్దగా అనుకూలంగాక పోయినా మీకు నష్టం మాత్రం లేదు. పోటీవారి పోటీ హెచ్చే సమయం. స్త్రీలకు : శుభ కార్యానుకూలత, లబ్ధిగల వారం.

కర్కాటకం: సాహిత్య రంగంలో కొందరకు, న్యాయవాద వృత్తిలో కొందరకు, కంట్రాక్టు వ్యవహారాలలో కొందరకు ప్రగతి కనిపించగలవారం. కోర్టు వ్యవహారాలుంటే పెద్దగా అనుకూలత చెప్పవీలులేదు. గాయక వర్గానికి, హరిదాసులకు, 'రేడియో' గాయకులకు నూతనావకాశాలుండ గలవు. స్త్రీలకు అన్ని విధాల అభివృద్ధి చెప్పదగిన వారం.

సింహం: అనుకోకుండా ఖర్చు పైన పడుతుంది. అనవసర విషయాలలో జోక్యం కలుగజేసికొని, యిబ్బందులకు గురి కావటం తటస్థిస్తుంది. మాటల్లో, చేతల్లో నూతన వ్యక్తులతో స్నేహం చేయుటంలో జాగ్రత్త అవసరం. స్త్రీలకు : వస్తువులు పోగొట్టుకోవటం బేర సారాలలో అనానుకూలత చెప్పదగిన వారం.

కన్య: నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడగలవు. నూతన ఉద్యోగాలకు, వ్యాపారానికో, క్రయ విక్రయాలకో; రాజకీయ వ్యవహారాలలో ప్రగతి సాధించాలనీ, క్రీడావనివరంగా మేలు పొందదలచిన వారికి అనుకూల వారం. స్త్రీలకు: నిశ్చయించుకొన్న ప్రయాణాలు జరగటం, నూతన పరిచయాలేర్పడంటం. వయస్సులో ఉన్నవారి శుభ కార్యానుకూలతకు అవకాశం గలవారం.

తుల: ఏదో మేలు జరుగనున్నదని ఆశించిన వ్యవహారాలలో ఆదాయంలో, రావలసిన ధనం చేతికందటంలో ఆశాభంగమున్నది. చిక్కిన అవకాశాలు జారిపోకుండా చూచుకోండి. క్రయ విక్రయాలలో లాభించుటకు బదులు నష్టంరావచ్చు. స్త్రీలకు: మనోవ్యధ, అనానుకూలతగల వారం.

వృశ్చికం: మీరు పట్టు బట్టి సాధించలేని కార్యాలుండవు. సాధారణంగా జరిగే వ్యవహారాలు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగిపోతాయి. ఒకానొక వ్యవహారంలో మిత్ర సహాయం వలన లాభం పొందనున్నారు. వస్తువులు ఏవైనా మతిమరపు వలన పోగొట్టుకొంటారేమో? జాగ్రత్త. స్త్రీలకు: శుభ కార్యం నిమిత్తం ప్రయాణాలు, కొందర్కు విదేశ పర్యటనకు అనుకూల వారం.

ధనస్సు : మీ వ్యాపారం సర్వానుకూలంగా నేరవేరగలవారం. ఆశించిన బంధు మిత్ర సహాయం, వ్యవహార విజయం, భూ సమస్యా పరిష్కారం సంభవం. స్త్రీలకు: నూతన సమస్యలు రేకెత్తటం, ఆరోగ్యం లోపించటం సంభవం. పోటీవారితో కీచులాటలుండ గలవు.

మకరం: ఏ వ్యవహార పరిష్కారానికి దిగినా, ఏ రంగంలో ప్రగతి సాధనకు దిగినా, ఏకార్యక్రమంచేపట్టినా, ఏ శుభకార్యం తలపెట్టినా, అనుకూలత గలదని గ్రహించండి. చాలా కాలంగా దూరంగా పోయిన మిత్రులు దాపునకు రాగలరని గ్రహించండి. స్త్రీలకు: సంసార సుఖం, ఆనందం, అనుకూలత, ఆదాయం, అనుకూల వార్తా శ్రవణం గల వారం.

కుంభం: భరీ వ్యాపారం, చిత్ర రంగానికి సంబంధించిన వైనా, పత్రికా ప్రకటనకు అనుకూలమయి గలదైనా, రచనా విధానానికి సంబంధించినదైనా బ్యాంకు, ఉద్యోగమైనా, మీకు సర్వానుకూల దాయకం కాగలదని గ్రహించాలి. స్త్రీలకు: నూతన వ్యవహారానుకూలత, ఉద్యోగ ప్రాప్తి కొందరకు చెప్పదగిన అంశం.

మీనం: శుభ దాయక వారం. అంతాగాక పోయినా చివరి రెండు రోజులైనా సర్వానుకూల దాయకములు కాగలవు. ఆరోగ్యలోపంలేదు. విజృంభించి, నిర్దిష్ట కార్యక్రమానికి, కార్యసాధనకు దిగవలసిన వారం. స్త్రీలకు : లబ్ధి, సుఖ శాంతులు, సంతానం వలన ఆనందోత్సాహాలుండ గలవు.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వుద్యోగస్తులవటంవల్ల ఏనిమిదింటికి యిల్లు వదిలినమేం ఏ సాయంత్రానికో గాని తిరిగి రాం..."

ఇక ఆగలేకపోయింది అన్నపూర్ణ.

"అదేనమ్మా కరుణా! నే నంటున్నది — అదే. ప్రియని, ఉషని ఇద్దర్నీ మీ వద్ద వుంచుకొని చూచుకోవటం మీకు చాలా కష్టం."

గబుక్కున అందుకుంది కరుణ — 'నా అవస్థ బాగా అర్థం చేసుకున్నావమ్మా!

కరుణ

అందుకే అంటారు కూతురి కష్టాలు తల్లికి కాక ఇంకెవరికి తెలుస్తాయని. నాన్నగారూ మవ్వూ ఒప్పుకుంటే ప్రియని..."

"ఆఁ! ... ప్రియని" అన్నపూర్ణ కంఠంలో ఆత్రం గమనించింది కరుణ.

"ప్రియని మాతోపాటు అమెరికా తీసికెళ్ళిపోతాం. అమ్మ అవసరం అనుక్షణం కావల్సింది దానికి యీ వయసులోనే! ఇక ఉష విషయమంటారా? అదింకా పాలుతాగే పసికూన..."

ఇంకేదో చెప్పబోతున్న కరుణ కేసి చూస్తూ "కరుణా!" అంది అన్నపూర్ణ 'ఇది నిజమేనా' అన్నట్లు.

"మమ్మీ! మనమక్కడ, చెల్లి యిక్కడ" అంది ప్రియ తల్లికేసి చూస్తూ.

అమ్మమ్మ చేతుల్లో ఆడుకుంటున్న ఉష కన్నతల్లి కేసి చూస్తూ నవ్వింది — ఏదో అర్థమయినట్లు.

ఆంధ్రప్రదేశ్ లో ఇతోధికంగా విద్యా సౌకర్యాలు



శ్రీమతి ఇందిరాగాంధి (ప్రధాన మంత్రి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 25 సంవత్సరాల కాలంలో అత్యధిక సంఖ్యాక ప్రజలకు విస్తృత స్థాయిలో విద్యా సౌకర్యాలు కల్పించడంలో మన రాష్ట్రం అగ్రగామిగా వుంది.



శ్రీ టి. అంజయ్య (ముఖ్యమంత్రి)

★ ఉన్నత విద్య :

1956-1957 సంవత్సరంలో మన రాష్ట్రంలో 57 డిగ్రీ కళాశాలలతో కేవలం మూడు విశ్వవిద్యాలయాలు మాత్రమే వుండగా, 1981–82 లో 277 డిగ్రీ కళాశాలలతో 6 విశ్వవిద్యాలయాలు 2 వృత్తిపరమైన విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. 1969-70 సం.లో కేవలం 8జూనియర్ కళాశాలలు మాత్రమే ఉండగా, ఈనాడు 577 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. కళాశాలలో ప్రవేశాల సంఖ్య అమోఘంగా పెరిగి 3.50 లక్షలకు చేరుకుంది. ఉపాధ్యాయుల అమోఘమైన సేవలకు గుర్తింపుగా విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకులకు రాష్ట్ర బహుమతులను ప్రవేశపెట్టిన ప్రప్రథమ రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్.

★ వయోజన విద్య :

రాష్ట్రంలో యిప్పుడు 23 వయోజన విద్యా ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ప్రతి ప్రాజెక్టు క్రింద 300 వయోజన కేంద్రాలు ప్రతి కేంద్రంలో 30 మంది అభ్యర్థులు ఉన్నారు.

★ పాఠశాల విద్య :

ప్రాథమిక విద్యారంగంలో గమనార్హమైన అభివృద్ధి సాధించారు 1956లో 24.54 లక్షల మంది విద్యార్థులతో 29 876 పాఠశాలలు వుండగా, ఈనాడు 51 13 లక్షల మంది విద్యార్థులతో 39.955 పాఠశాలలు పనిచేస్తున్నాయి. అదే విధంగా ఉన్నత పాఠశాలలు సంఖ్య 733 నుంచి 1979-80 లో 3599 కి పెరిగాయి.

★ సాంకేతిక విద్య :

1956-57 లో కేవలం మూడు పాలిటెక్నిక్ సంస్థలు మాత్రమే ఉండగా, ఇప్పుడు 6మహిళా పాలిటెక్నిక్‌లతోపాటు 35 పాలిటెక్నిక్‌లు పని చేస్తున్నాయి. దానికి తోడు, 15 ఇంజినీరింగ్ కళాశాలలు పని చేయడం గాని, అనుమతించబడడంగానీ జరుగుతున్నది.

అన్ని వర్గాల ప్రజలకు విద్యా సౌకర్యాలు కల్పించాలనే రాజ్యాంగపరమైన బాధ్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యీ విధంగా నిర్వర్తించగలిగింది.

డైరెక్టరు, సమాచార, పౌర సంబంధశాఖ హైదరాబాదు.

DIPR NO. 21534/Advt/CI-3/81 Advt No. 51

ఉత్తమ నిర్ణయం :

అన్ని విధాల పైకి ఎదిగి వచ్చిన హరిజనులు, గిరిజనులు తమ తెగవారి అభివృద్ధి కోసం పాటు పడటం అలా వుండగా, వారి వైపేనా కన్నెత్తి చూడ నైనా చూడరని అపప్రధ వుంది. అలాంటివారు తమ తెగవారి హితం కోసం, అభివృద్ధి కోసం చూడక పై తెగవారి ప్రాపకం కోసం అర్రులు చాచుతున్నారనే విమర్శ కూడ ఒక హరిజనమిత్రుడు నా వద్ద చేశాడు. దానికి ఉదాహరణగా కొందరు కవులను, కొందరు నాయకులను పేర్కొన్నాడు. ఇలాటి విమర్శలకికనస్వస్తి. రిజర్వేషన్ల వల్ల ఉన్నత దశకు వచ్చిన హరిజన గిరిజన ప్రముఖులు తక్కువ స్థితిలో వున్నవారిని పైకి తేవడంకోసం ఒక రాజకీయేతర సంస్థను స్థాపించదలచడం చాల ఉత్తమ నిర్ణయం. అక్టోబర్ చివరి వారంలో వ్యయామార్తి శ్రీ కె. పున్నయ్య నాయకత్వంలో జరిగిన సమావేశంలో పైన పేర్కొన్న సంస్థను నెలకొల్పడానికి ఒక తాత్కాలిక సంఘం ఏర్పాటైంది. దీనికి అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు ఐ. ఎ. ఎస్. కార్యదర్శి ఎన్. జి. ఒ. మాజీ నాయకుడు శ్రీ ఎం. రాజలింగం. ఈ సంస్థ పేరు "షెడ్యూల్డు కులాల తెగల అభ్యున్నతి సంస్థ" హరిజన గిరిజనులలో అత్యధిక సంఖ్యాకులు కటిక దారిద్ర్యంలో వున్నారని, కొందరు పెత్తందార్లు మాత్రం ఈ కులాల పేరుతో ప్రయోజనం పొందుతున్నారని ఇలాటి వారి ఆట కట్టించి అన్ని తెగల సమగ్ర ప్రయోజనానికి పాటుపడడమే తమ సంస్థ లక్ష్యమని తాత్కాలిక సంఘ నాయకులన్నారు. స్వార్థ పరులైన

హైదరాబాదు నోట్‌బుక్

రాజకీయవాదులకు ఈ సంస్థలో స్థానం వుండదట. ఈ సంస్థ తన లక్ష్యం సాధిస్తే, సంఘంలోను, కులాల మధ్య గల ఉద్రిక్తత చాల వరకు తగ్గుతుందనే ఆశించ వచ్చు.

భారతీయ జనతా పార్టీ ఆందోళన :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ అక్టోబర 21 న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, నవంబర్ మూడవ వారంలో అధిక ధరలకు నిరసనగా తమ పార్టీ రాష్ట్రమంతటా ఆందోళన జరుపుతుందన్నారు. ప్రజలకు ముఖ్యముగా గ్రామ సీమల ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేయడంలో ప్రభుత్వం విఫలమయిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువుల కార్పొరేషన్ ప్రజలకు హెచ్చు బరువే తప్ప ప్రయోజన కరం కాదని ఆయన అన్నారు. తమ పార్టీకి చెందిన మునిసిపల్ కవున్సిలర్లకు కార్పొరేషన్ సభ్యులకు స్థానిక సమస్యల విషయంలో శిక్షణ ఇవ్వడానికి నవంబర్ మూడవ వారంలో తమ పార్టీ శిక్షణ శిబిరం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

స్వాతంత్ర్య యోధుల పెన్షన్ :

నిబంధనలలో మార్పు,

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ స్వాతంత్ర్య యోధుల శాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి అక్టోబర్ 24 న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర సమయంలో విచారణ జరిగి శిక్ష అనుభవించక పోయిన వారం రోజులకు తక్కువకాకుండా పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని విచారణ జరుగకుండా జైయిలులో వున్న వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించడంవల్ల దాదాపు వేయిమందికి పెన్షన్ లభిస్తుందనిఅన్నారు. మరణించిన స్వాతంత్ర్య యోధుల అవివాహిత దుహితలకు పెన్షన్ వుంటుందని, మూడు నెలలు జైయిలు శిక్ష అనుభవించిన యోధులకు భూములు ఇళ్లస్థలాలు ఇవ్వదలచావని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గడచిన సంవత్సరం ఆగస్టు నెల నుంచి స్వాతంత్ర్య యోధులకిచ్చే పెన్షన్‌ను 200 రూపాయల నుంచి మూడు వందలకు పెంచిందని, కాని, రాష్ట్ర ప్రభుత్వం పెంచదని ఆయన స్పష్ట పరచారు. స్వాతంత్ర్య యోధులకు తామ్ర పత్రాలు ఇవ్వాలని కూడ రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు.

వెలవెల పోయిన దీపావళి :


జనం హృదయాలలోను, వెలుపలను కాంతులు విరజిమ్మ వలసిన దీపావళి ధరలు పెరిగిపోతుండడం వల్ల కాబోలు ఈ సారి వెలవెల పోయింది. టపాకాయ ధరలు నిరుడుకన్నా ఎక్కువయ్యింది. దుకాణాల సంఖ్య కూడ బాగా పెరిగింది. కాని,

సమృద్ధమైన పంటలకు



అనువైన ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించండి







వరిపంటకు విజయ్ 24-24-0 తగిన ఎరువు

సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు

		ఎకరానికి కిలోలలో
పైరు	దుక్కిలో విజయ్ 24-24-0	పైరుమీద విజయ్ యూరియా
అధిక దిగుబడి వరి	100	50
దేశవాళి వరి	50	25


విజయ్ 24-24-0 ను దుక్కిలో ఆఖరు దమ్ములోవేయండి పైరు మీద విజయ్ యూరియాను సమాన మోతాదుల్లో రెండు దఫాలుగా వేయండి త్వరగా కోతకువచ్చే రకాలైతే విత్తనాలు చల్లిన 40 రోజులకు మొదటిసారి, 50 రోజులకు రెండవసారి వేయండి. మధ్యరకం లేదా దీర్ఘకాలిక రకాలైతే విత్తనాలు చల్లిన తర్వాత 45 రోజులకు ఒకసారి, 75 రోజులకు రెండవసారి ఉపయోగించండి

ఎరువులు ఇంకా సమర్థవంతంగా వినియోగపడటానికి ప్రతి 5 కిలోల యూరియాతో ఒక కిలో వేపపిండి కలిపివేయండి

యూరియా వేసేముందు పొలంలోని నీరు తీసివేసి 48 గంటల తర్వాత మరల నీరుకట్టండి

ఇంకా వివరాలకు ఈ క్రింది కనబరిచిన చిరునామాకు వ్రాసి పైవంటకుసంబందించిన పుస్తకాన్ని తెప్పించుకొనండి

పైర్లసరియైన పోషణకు విజయ్



ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్
44, శాంతినగర్
హైద్రాబాద్-500 028

HTM MFL 2499

హైదరాబాద్ నోట్‌బుక్

అమ్మకాలు మాత్రం నిరుడు వ్యాపారంలో సగం మించవని అన్నారు. నవరాత్రి నుంచే టపాకాయలు మోతతో దద్దరిల్లి పోయే జంటనగరాలు ఈసారి పండుగకు ముందు రెండు రోజులలోను ప్రశాంతంగా ఉన్నాయి. దసరా పండుగ ఈ నెలమొదటిలోనే రావడం, దీపావళి చివరన రావడం వ్యాపారానికి నష్టం కలిగించిందని పలువురు టపాకాయల వర్తకులు అన్నారు. ఒక నాన్ గజెటెడ్ ఆఫీరును "పండుగ ఎలా జరిగింది" అనడిగాను. అసలే ఉగ్రుడు, నా ప్రశ్నకు కాలరుద్రుడై

"పిడికెడు మెతుకులు
పుడిసెడు నీళ్లూ
జాలి గొంతుకా, పరిచయవాక్యం
కరవై పోయిన భరత భూమిలో
కాకులు వ్రాలని కటికి నేలలో,
పండుగలంటూ పలవిస్తావా?
వేడుకలంటూ విలపిస్తావా?"

అని జనమంచి కామేశ్వరరావు గేయంతో సమాధాన మిచ్చాడు. నిజం! ఏం పండుగలు, కడుపు ఎండిపోతూంటే?

ఆల్విన్ వాచీలు :

జపాన్‌లోని సీకో వాచ్ ఉత్పత్తి దారుల సహకారంతో ఆల్విన్ సంస్థ తయారుచేసిన వాచీలను ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య నవంబర్ 12 వ తేదీన విడుదల చేశారు. ఆల్విన్ సంస్థను, దాని డైరెక్టర్ శ్రీ అజిత్‌సింగ్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. చిన్న వాహనాల తయారీకి ఆల్విన్ సంస్థకు కేంద్రం అనుమతించిందని, అవి త్వరలో తయారు కాగలవని ముఖ్యమంత్రి అన్నారు. భారీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ బాగారెడ్డి, కార్మిక మంత్రి శ్రీ వెంకటస్వామి ప్రసంగించారు. సంస్థ తయారు చేసిన వాచీని మంత్రి శ్రీ బాగారెడ్డి ముఖ్యమంత్రికి బహూకరించారు. ముఖ్యమంత్రికి సంస్థ బహూకరించిన వాచీలను మంత్రులు శ్రీయుతులు వెంకటస్వామికి, బాగారెడ్డికి, కార్మిక నాయకుడు శ్రీ నరేంద్రకు అందజేశారు. ప్రారంభంలో డైరెక్టర్ శ్రీ అజిత్ సింగ్ స్వాగతం చెబుతూ ఆల్విన్ సంస్థ సాధించిన కృషిని వివరించారు.

ఉపశ్రుతి :


మార్దంగికుల జీతం స్కేళ్ళ నయం మన జీతం స్కేళ్లకంటే మనం మృదంగం వాయించడం నేర్చుకుందాం. ఫరాకత్‌గా ఉంటుంది. అన్నారు— సాంస్కృతిక శాఖలో ఉద్యోగి శ్రీ కుతుబుద్దీన్ వయస్సు పై బడింతర్వాత ఏం నేర్చుకుంటాం, అన్నారు మరొక ఉద్యోగి శ్రీ హనుమంతరావు. మద్దెల కన్నా ముందు తాళం వేయడం నేర్చుకోండి అన్నాను నేను. మా బోటి పెద్దల సత్సంగంతో తాళం వేయడం సహజంగానే వచ్చింది సార్— అన్నారు మరొక ఉద్యోగి.

— తిరుమల రామచంద్ర.

"ఆరోగ్యమే మహా భాగ్యము"

మీకు అలసటగా వుంటోందా? వార్ధక్య లక్షణాలు పొడసూపుతున్నవా? అనాకారితనమా? మత్తు పానీయాలవల్ల చెడుగుణమా? దీనికి జవాబు జీవన్‌టోన్. ఈ పై బాధల నివారణకు ప్రత్యేకంగా రూపొందించబడిన 20 శతాబ్దపు మహిమాన్వితమైన టానిక్.

Mfg Lic No AUS 59/7'



జీవన్‌టోన్‌లో జంతువుల కొవ్వు చేరినందువలననే యిటువంటి గుణం యిస్తుందని ప్రజలు భావిస్తుంటారు ఇది పూర్తిగా తప్పు. ఇందులో చేర్చబడిన ప్రత్యేక దినుసులు, మూలికల ప్రభావమే జీవన్‌టోన్ శక్తికి కారణము. ఈ టానిక్‌ను ఏ సమయమునందైననూ, ఏ వాతావరణములోనైననూ, అన్ని వయసులవారు, లింగభేదము లేకుండా తీసుకొనవచ్చును. పథ్యము అవసరంలేదు

> మీకు అవసరమనిపించిన బరువు, శరీర దార్ఢ్యము లభించిన
> వెంటనే జీవన్‌టోన్ వాడటం విరమించడం మరువవద్దు.

శరీర నిర్మాణానికి బలమునకు, సహన దార్ఢ్యమునకు **జీవన్‌టోన్** తీసుకొనండి.

వెల: 454 గ్రా. రూ. 25/-

ప్రముఖ మందులషాపు లన్నింటిలో లభించును ♦♦ వి. పి. పి. కోసం అడ్వాన్సులో వ్రాయండి

మెస్సర్స్. జీవన్‌టోన్ ప్రొడక్ట్స్.


పి. బి. నెం. 880 ఫోన్. 568240

17/2. కేంబ్రిడ్జి రోడ్ : : ఉల్సూరు : : బెంగుళూరు-560008

కార్టూన్లు పంపేవారికి మనవి

కార్టూన్లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి ఈకార్టూన్లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.



మామిడి - మానవుడు

మామిడికాయకూ, మనిషికీ పోలిక ఉన్నదట!

పిందెగా ఉన్నప్పుడు మామిడికాయ చాలా వగరుగా ఉంటుంది. వగరుపిందె తింటే రుచీ, పచీ ఉండదు. నాలుక బెరడుకట్టినట్లయిపోతుంది. ఇతరమైన రుచులు కూడా తెలియకుండా పోతాయి. ఆ పిందె కాలక్రమాన పెరిగి పెద్దదైనప్పుడు దాని రుచి పులుపు. ఆకాయ సహించరాని పుల్లగా ఉంటుంది. ఉప్పు, కారంగా వున్న మిరప కాయలు, చేదైన ఆవాలూ దంచి, పొడిచేసి, తరిగిన మామిడిముక్కల మీదకి యుద్ధానికి పంపితేనేగాని పులుపు తగ్గదు. ఇక ఆ కాయ పరిపక్వ దశ పొంది పండుగామారిన తర్వాత చక్కని వాసనతో, అందమైన రంగుతో తియ్యని పండుగా మారిపోతుంది. ఇది అందరికీ తెలిసినదే!

కాలాన్నిబట్టి మామిడికాయలో మార్పులు వచ్చినట్లే గుణత్రయాన్నిబట్టి మానవులలో మార్పు కలుగుతుంది. ఆ గుణాలు తమస్సు, రజస్సు, సత్వం అనేవి. మానవుని తామస ప్రకృతి వగరు రుచి గల మామిడి పిందె వంటిది. అది అజ్ఞానమయమైనది. ఇది మాంద్యమునకు, సోమరితనమునకు, మూర్ఖతకును నిలయము. అందువల్ల చాలా వెగటైనది. ఇది శైశవావస్థను సూచించును. ఈ తామసప్రకృతిని దా[illegible] పిదప కానవచ్చునది రాజసప్రకృతి పు[illegible] ఉండు మామిడికాయతో పోల్చబడినది. అవస్థ అహంకారానికీ, అధికార గర్వా వాంఛలకూ, ఉద్రేకానికి నిలయం [illegible] ఇతరులవల్ల కష్టాలు పడడానికీ, తన[illegible] ఇతరులకు కష్టాలు కలగడానికి ఇందులో ఎంతో వీలు ఉంటుంది. ఇది మనస్సుకు బాధను కలిగించే ప్రకృతి దీనిని అతిక్రమించిన తర్వాత వచ్చేదే సాత్త్విక ప్రకృతి. ఇది శమదమాదులకు నిలయమై ప్రశాంతిని కలుగజేసేది. వయస్సుమళ్లిన తరువాత సామాన్యంగా ఇది ఏర్పడుతుంది. కాబట్టి పరిపక్వమైన — మధురమైన మామిడిపండుతో ఇది పోల్చబడింది. ఆస్వాద యోగ్యమైన ఆ ఫలంవలెనే తనకు ఆనందాన్ని కలిగించి, అందరికీ అభినందనీయమై వుంటుంది. ఈ సాత్త్వికప్రకృతియే ముక్తిమార్గాన మానవుని నడిపిస్తూ ఉంటుంది.

మానవుడు రజస్తమో గుణాల యెడల దృష్టిని పోనీయక మొదటి నుంచీ సాత్త్విక దృష్టితో ప్రవర్తిస్తే ముక్తికి సన్నిహితుడు కాగలడు.

[శ్రీ భగవాన్ సత్యసాయి బాబా "చిన్నకథ"ను అనుసరించి వ్రాయబడినది]★

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna